మాత్రమే ప్రజా ఆరోగ్యమునకు చూచినట్లయితే 2.3 percent కన్పిస్తున్నది. అంటే మొత్తంమీద ప్రజారోగ్యానికి చాలా తక్కువ డబ్బు కేటాయించినట్లు కన్పడుతుంది ముఖ్యంగా ఇది రోగ నిరోధానికి సంబంధించినటువంటిది. ఎప్పుడైతే నిరోధము లేకపోతుందో, నివారణ వైద్యానికి ఎక్కువ ఖర్చుపెట్టవలసియుంటుంది. అంటె, preventive side గనుక ఎక్కువ ఖర్చుపెట్టినట్లయితే, చాలావరకు Medical side న డబ్బు ఎక్కువ ఖర్చు పెట్టకుండా ఉండేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి అతి ముఖ్యమైన preventive గా ఉండేటటువంటి ప్రజారోగ్యానికి పెడుతున్న డబ్బు చూచినట్లయితే చాలా ఆశ్చర్యంగా కన్పిస్తుంది. ఇక్కడ establishment ఖర్చు చూచినట్లయితే, తరువాత మందులకు ఏర్పాటు చేసినటువంటి ఖర్చు కూడా చూచినట్లయితే ఎవరైనాసరే ముక్కుమీదవేలు వేసుకోకుండ ఉండరు. ఈ allotment చూచినట్లయితే అసలు ధూపానికే డబ్బు కన్పడడంలేదు, ఇక నైవేద్యానికి ఎక్కడనుంచి వస్తున్నది అనేవిధంగా ఉన్నది తల ఒక్కరికి నెల ఒకటింటికి 3 నయాపైసలు ప్రజారోగ్యం కొరకు ఖర్చుపెడుతున్నారు ఈ మూడు నయాపైసలతోటి ప్రజారోగ్యము ఎట్లాంబాగుపడుతుందో మన సంపత్తు అంతాజనసంపత్తు మనము భారతమాత పుత్రులం. మనభారతదేశ జనాభాను చూచి అంతా గర్వపడుతున్నారు. కాని ప్రజల యొక్క స్థితి గతులు చూసినట్లయితే చాలావిచారకరముగా ఉంటుంది. వాళ్లందరిని ఏ మార్గములో తీసుకువెళ్లాలి, ఆ సమస్యను ఎట్లా పరిష్కారంచేయాలి అన్నట్లయితే, నెలఒక్కంటికి 3 n. P. లతో ఏమిచేయగలుగుతాము ? Establishment ఖర్చు 124 లక్షలు అయితే, ప్రజారోగ్యానికి 140 లక్షలు ఖర్చుపెడుతున్నారు అంటె ఈ budget allotment ఎంత అపసవ్యంగా ఉన్నదోనని మనకు అర్థం అవుతుంది అందుచేత ఈ ప్రజారోగ్యం విషయంలో తగిన శ్రద్ధ కన్పించడంలేదు, తగిన allotment లేదు తరువాత అంటువ్యాధులు కొన్ని ఉన్నాయి ముఖ్యంగా క్షయ గురించి చాలామంది చెప్పారు ఇది ఎంత తీవ్రమైనటువంటిదో అందరికి తెలిసినదే. అయినప్పటికినీ, ప్రభుత్వలెక్కలు చూస్తే, ఒక లక్షమంది క్షయ రోగులు ఉన్నారని తెలుస్తున్నది ఈ లెక్కలు చూస్తే చాలా బాధాకరంగా ఉన్నది. లక్షమంది attacked కాదు, చనిపోయినవారని చెప్పవలసియున్నది. మన ప్రభుత్వముయొక్క లెక్కలుకాకుండా, independent authorities తయారుచేసిన లెక్కలు చూచినట్లయితే, లక్షమందికి తక్కువలేకుండా చనిపోతున్నారని తెలుస్తున్నది Hospitals కు వెళ్లినప్పుడు admissions విషయంలో ఇబ్బందులు చెప్పుతున్నారు అంతేకాకుండా రోగులు వాళ్ల ఇంటివద్ద ఉన్నప్పుడు, వైద్య ఏర్పాట్లు ఆంధ్రప్రాంతములో విస్తారంగా లేవు తెలంగాణాలో ఉన్నవి కూడా తక్కువ అందుచేత ఈ రోగిష్టులకు ఎక్కడైనా hospitals లో అవకాశం లేకుండాపోతే, ఇళ్లదగ్గర వైద్యసౌకర్యం కలుగజేయవలసియుంటుంది. లేకపోతే isolation sheds ఏర్పాటు చేయించి, వాటిని నడపవలసియుంటుంది ఆవిధంగా చేయకపోతే, సమాజాన్ని మనం నాశనంచేసిన వాళ్లము అవుతాము. ఎందుచేతనంటే, రోగులను hospitals లో admi

చేసుకోకపోతే, వాళ్లు ఇళ్లకు పోతారు అక్కడ ఇతరులకు కూడా ఆ వ్యాధి అంటుకోడానికి అవకాశం ఉన్నది అటువంటప్పుడు దానికి డబ్బుపెట్టి కూడా వృథాఅయిపోతుందన్నమాట అందువల్ల isolation sheds ఏర్పాటుచేసి, అక్కడ వారికి కావలసిన తిండి, ఆహారము provide చేస్తే, ఈ T. B. ని అరికట్టడంలో మనం కొంతవరకు successful కావచ్చు రెండవది leprosy. అది చాలా serious problem అని ప్రభుత్వము తమ రిపోర్టులో చెప్పినారు. కాని ఆ కేసులు ఎన్ని ఉన్నాయో, ఎంతమందికి అది తగులుతున్నదో ఆ figures చాలా తక్కువగా చూపిస్తున్నారు. ఈ problem మాత్రం చాలా serious గా ఉన్నదని అంటున్నారు కాని వారి సంఖ్యచూస్తే మాత్రము ప్రభుత్వలెక్కలలో చాలా తక్కువగా కనిపిస్తున్నది. దానికి తగినశ్రద్ధ ఉన్నట్లు కనిపించదు. ముఖ్యంగా ఇది అనేక జిల్లాలలో problem గా ఉన్నదని చెప్పారు. దానికి ఇక్కడ ఒక pilot project ఒకటి survey చేసినామని చెప్పడమే గాని దానిని గట్టిగా పట్టుకొని చేయడంలేదు ముఖ్యంగా వాటికికూడా isolation sheds కావాలి వాళ్లు ఊరంతా తిరగకుండా ఒకచోట ఉండడానికి, ఆ వ్యాధిని నిరోధించడానికి గట్టిప్రయత్నం చేయాలి తరువాత venerial diseases కూడా చాలా ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వము లెక్కలే చెప్పుతున్నాయి ముఖ్యంగా ఈ విషయంలో ఎక్కువగా చెప్పదలచుకోలేదు అయితే ఈ విషయంలో ఒక సూచన చేస్తున్నాను ఈ సుఖరోగాలు గలవారు Government hospital లో register చేసుకోవలసిందని చెప్పి, తరువాత వాళ్లు ఆ వ్యాధిని నయంచేసుకొన్నారో లేదో చూచి ఆ విధంగా ఆ విషయంలో కడుశ్రద్ధ వహించినట్లయితే ఇది కొంత తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఈ రోగాలకు అనేక కారణాలు contribute చేస్తాయి ఇవి సామాన్య రోగాలుకావు Syphilis అనేది మహా ప్రమాదమైనటువంటిది, క్షయరోగము తరువాత, ఎక్కువ ప్రమాదమైనటువంటిది ఇది అని చెప్పుతున్నారు అందుచేత ఈ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధతీసుకొని, వాళ్లందరిని register చేయించి, వారు నయముచేసుకొన్నారో లేదో ప్రత్యేకంగా చూచి, ఆ మందులకయ్యే ఖర్చుకూడా ప్రభుత్వము భరించినట్లయితే, దీనిని కొంతవరకు అరికట్టగలుగుతామని తమద్వారా నేను ప్రభుత్వానికి, ఆరోగ్య శాఖామాత్యులకు మనవిచేస్తున్నాను. ఎక్కడకు పోయినా ఆస్పత్రులలో మందులు లేవని, డాక్టర్సు, నర్సెస్ సంఖ్య తక్కువగా ఉన్నదని కంప్లైంట్సు వస్తున్నవి. నిజమే కావచ్చును. ఉన్న జనాభా, ఈ డబ్బు, దృష్ట్యా కొన్ని సర్దుబాటు చేసుకోవచ్చును. మెడికల్ డైరెక్టరేట్, పబ్లిక్ హెల్త్ డైరెక్టరేటు-రెండు విడిగాఉన్నవి, multiplication of work ఎక్కువ అవుతోంది. ఆ రెండు డైరెక్టరేట్సు తాలూకు అసిస్టెంటు డైరెక్టర్సు, డిప్యూటీ డైరెక్టర్సు, సిబ్బంది-పెద్ద పటాలంలో ఉంది ఆ రెంటిని కలిపివేస్తే కొందరు డాక్టర్సు మిగులుతారు, వారిని హాస్పిటల్సుకు పంపితే ఎక్కువ మంది రోగులకు సహాయంచేసిన వారు అవుతారు అనేక రాష్ట్రాలలో (మద్రాసు, మైసూరు, మలబార్ లలో) ఆ రెండు డైరెక్టరేట్సును కలిపివేశారు.

(*Mr Speaker in the Chair*)

ఆయుర్వేదానికి వేరే ఉండవలసినదే. పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్, మెడికల్ డైరెక్టరేట్-రెండూ కలిపివేయాలి దానివల్ల డబ్బు రాయితీ అవుతుంది, నైపుణ్యం పెరుగుతుంది కొందరు డాక్టర్సుకూడ రోగులకు అందుబాటులో ఉంటారు

డాక్టర్సుకు ఎక్కువ పనిభారం తగ్గించటానికి మరొక సూచన ఉన్నది. Administration side న పనుల భారం డాక్టర్సుకు తగ్గించాలి. Lay manager కు appoint చేస్తే డాక్టర్సుకు పనుల భారం తగ్గి వైద్యం చేయుటకు ఉపయోగపడతారు

ఆరోగ్యశాఖలో పనిచేసే డాక్టర్సు, సిబ్బంది జీవన పరిస్థితులనుకూడ దృష్టిలో పెట్టుకోవాలి ట్రాన్స్‌ఫర్స్ అసందర్భంగా జరుగుతున్నవి. ట్రాన్స్‌ఫర్స్ చేయవలసినదే, అయితే ప్రతి ట్రాన్స్‌ఫర్‌కు "అడ్మినిస్ట్రేటివ్ రీజన్" అని అస్పష్టమైన భాష, elastic భాష ఉపయోగిస్తున్నారు ఇటీవలి అంకెలు నావద్ద లేవుగాని 1957 లో ఆరు నెలల్లో మూడు నాలుగు వందలమధ్య ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి, దానివల్ల efficiency పోతోంది ట్రాన్స్‌ఫర్సు ఎప్పుడుపడితే అప్పుడు చేస్తారు పిల్లల చూపులకు ఇబ్బందిలేకుండ చేయాలి అవసరమనే అర్థాన్ని రకరకాలుగా ఉపయోగించకూడదు

సిబ్బంది జీతాలవిషయం అనేకసార్లు ప్రభుత్వం ఆలోచిస్తానన్నది. రెండు మూడు సంవత్సరాల క్రితం ఆలోచిస్తామని చెప్పినా, ఇంతవరకు ఏమీ జరగలేదు. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కొన్ని విషయాలు మన ప్రభుత్వంముందు పెట్టింది. కొన్ని సంభాషణలు జరిగాయి. Departmental Pay Committee వేస్తామన్నారు, అది ఈనాడు ఏ స్టేజీలో ఉన్నదో అర్థం కావటంలేదు. దానిని బయటకుతీసి దాని ఫలితం అందజేస్తే బాగుంటుంది. తీవ్ర వ్యాధులు ఉన్నచోట పనిచేస్తున్న నర్సెస్, ఇతరులు కొందరికి risk allowance, ration allowance ఇస్తున్నారు. అదే category లో ఉండే నర్సెస్ కాకపోయినా అటువంటి వ్యాధిగ్రస్తుల మధ్య పనిచేసే వారు ఇంకా కొంతమందికి risk allowance ఇవ్వాలి. నాలుగయిదు సంవత్సరాలనుంచి పనిచేస్తున్నా సర్వీసు regularise కాలేదు, increment లేదు.

Casual leave, weekly holidays గురించి ప్రభుత్వం G. O. ఇచ్చింది; తెలంగాణా ప్రాంతంలో అమలు జరుగుతోంది. ఆంధ్ర ప్రాంతంలో లేదు. ఈ విషయాన్నికూడ ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. 1958 సంవత్సరములో సిబ్బంది యొక్క స్కేల్సు రివైజ్ చేశారు కొంత adjustment చేయవలసివచ్చింది. ఆ నాటి బకాయిలు ఇంతవరకు ఇవ్వలేదు. సుమారు 1 వెయ్యి మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికి కొంత మందికి adjust అయివుండవచ్చును. 1958 లెక్కలు ఇంతవరకు adjust చేయకపోతే వారి పరిస్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించాలి. డాక్టర్సుకు, సిబ్బందికి, non-medical personnel కు వసతులు అందు

ఖాటులో ఉండుటలేదు వసతులు కల్పించకపోతే చాల ఇబ్బంది పరిస్థితులు ఏర్పడతాయి. Efficiency పోతుంది. సైముకు రావటానికి అవకాశం ఉండదు. మద్రాసులో ఒక పద్ధతి ఉన్నది. ప్రైమరీ సెంటర్సులో పనిచేసే వారికి వసతి నిర్మాణం చేసిన తరువాతనే సెంటర్సు ప్రారంభిస్తామని కండిషన్ పెట్టుకొని చేస్తున్నారు. అలా చేస్తే గ్రామాలు ఆకర్షించి డాక్టర్సు రావటానికి వీలుం టుంది. మిగతా రాష్ట్రాలలో గ్రామాలకు డాక్టర్సును ఆకర్షించుటకు వారికి ప్రత్యేక అలవెన్సెస్ ఇస్తున్నారు కొన్ని అత్యవసర విషయాలలో డబ్బు ఖర్చు పెట్టక తప్పదు. మనంకూడ అటువంటి సదుపాయాలు కలుగజేస్తే ఆకర్షింప బడి డాక్టర్సు గ్రామాలకు వెళ్తారు మెడికల్ విద్యార్థులకు గ్రామాలలో పని చేస్తామనే కండిషన్‌మీద అదనంగా స్కాలర్ షిప్స్ ఇచ్చి ప్రోత్సహిస్తే బాగుం టుంది. పట్టణాలలో ప్రైవేట్‌గా ప్రాక్టీస్‌చేసే డాక్టర్సు 30, 40, మంది ఉండ వచ్చు కాని ఏ నలుగురయిదుగురికో ప్రాక్టీస్ బాగా ఉంటుంది. మిగతా వారికి సామాన్యమైన ఆదాయం ఉంటుంది కనుక ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తే వారు గ్రామాలకు వెళ్తారు ప్రైవేటు డాక్టర్సుకు తగిన ప్రోత్సాహం ఇచ్చి అనుభవం ఉన్నచోట ఎక్కువ వయస్సు ఉన్న (ముసలి) డాక్టర్సునుకూడ తీసు కోవాలి క్లిష్ట పరిస్థితులలో, గడ్డు పరిస్థితులలో ఉన్నాము గనుక ఈ సూచన చేస్తున్నాను

జిల్లా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్స్ పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నది. పశ్చిమ గోదావరి జిల్లా హాస్పిటల్ పెద్దది అయినప్పటికీ అక్కడ చిన్న చిన్న విషయాల గురించి కూడ ఎంతో నిర్లక్ష్యము, అశ్రద్ధ చూపుతున్నారు వర్షా కాలములో వార్డ్సులో వర్షం కురుస్తుంది. ఇంతవరకు బాగుచేయించలేదు. లాండ్రి పెట్టుటకు బిల్డింగ్ కట్టారు. Plant లేదు, ఏమీలేదు అది అలాగే ఉన్నది. హాస్పిటల్‌కు మూడు వైపులా కాంపౌండ్ వాల్ ఉన్నది, నాలుగోవైపున లేదు కుక్కలు, జంతువులు వస్తున్నవి, ఎంతో హంగామా చేస్తాయి ఏ fencing వేసినా వేయవచ్చును, ఏమి చేయలేదు టి.బి కి ఒక ప్రత్యేకమైన సెక్షన్ పెట్టారు. అక్కడ చేయబడిన సదుపా యాలు ఎట్లా ఉన్నప్పటికీ—ఆ పరిసర ప్రాంతమంతా చెట్లు పెరిగి, దుబ్బులు పెరిగి మహారణ్యంగా కనుపిస్తున్నది అక్కడ రోగులు ఎండకు వానకు ఇబ్బంది పడుతున్నారు. కనీసం ఏ వెదురుతడికలతో షెడ్స్ వేసినా వారికి ఉపయోగ పడుతుంది. గుంటూరు హాస్పటల్‌లో యీమధ్య రెండు ఆపరేషన్ థియేటర్స్ కొత్తగా కట్టారు కాని అవి ఇంతవరకు పనిచేయటంలేదు. దానికి ఎక్విప్‌మెంట్ లేదు, డాక్టర్స్ లేరు వాటికి లేబరేటరీస్ లేవు ఆపరేషన్ థియేటర్స్‌ను మనం ఉపయోగించుకోలేకుండా ఉన్నాము. ప్రతిచోట ఎక్స్‌రే ఫిలిమ్స్ దొరుకుతాయి గాని, అక్కడ మాత్రం దొరకటంలేదు అక్కడ ఒక బ్రతికిఉన్న పిల్లను తీసుకు పోయి మార్చురీలో పడేశారు. ఆ విషయం స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, ప్రధానవైద్యాధికారి ఎంక్వయిరీచేసి "తీసుకువెళ్లినమాట నిజమేగాని, మార్చురీలో మాత్రం పడేయలేదు, తర్వాత తీసుకువచ్చారు." అని ప్రకటించారు. వారుచేసిన తప్పు దిద్దుకోవటంగాని, తప్పుచేసినవారిపై చర్య తీసుకోవటంగాని జరగలేదు. కాబట్టి యీ విషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ

తీసుకోవాలి. మద్రాసు మెడికల్ స్టోర్స్‌కు మందులకుగాను మనం అధికంగా డబ్బు చెల్లించవలసివస్తున్నది ప్రతి వస్తువు మనం మద్రాస్‌నుండి దిగుమతి చేసుకోవలసివస్తున్నది హైదరాబాద్‌లో ఉన్న మెడికల్ డిపోను పెద్దది చేసి దానిద్వారా మందులు తెప్పించుకొంటే బాగుంటుంది మన స్టోర్స్‌ను ఇంప్రూవ్ చేసుకోవట్లానికి లేబొరేటరీకూడ పెట్టుకోవాలి మనకు ఆర్థికస్థోమత లేకపోతే భారత ప్రభుత్వము చేతనైనా ఇక్కడ మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేయించి, లేబొరేటరీ పెట్టించండి దానికయ్యే ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జీలు మనం భరించుకో వచ్చును. ఆ విధంగాచేస్తే మనకు అవసరమైన మందులు అందుబాటులో ఉంటాయి. రెండువేల గ్రామాలలో మందుపెట్టెలు పెడతాము అనిచెప్పి—అందుకు 50 వేలు కేటాయించారు అందుకు 50 వేల రూపాయలు ఏమి చాలతాయో ఆలోచించండి ఒక్కొక్క మందులపెట్టెకు 80, 90 రు లు ఖర్చు పెట్టినా, మొత్తం రెండువేల గ్రామాలకు—రెండువేల మందుపెట్టెలకు 180 వేల రూపాయలు కావలసి ఉంటుంది అలువంటప్పుడు ఇందుకొరకు 50 వేల రూపాయలు ఏవిధంగా సరిపోతాయో నాకు అర్థంకాదు. మందుపెట్టెలు మందులు లేకుండా ఇస్తారా ? ప్రభుత్వం ప్రజారోగ్యంకొరకు ఇంకా హెచ్చు డబ్బు ఖర్చు పెడతారని ఆశిస్తూ నేను చెప్పిన సూచనలు గమనించి ఆచరణలో పెట్టవలసిందిగా కోరుతున్నాను

*వైద్యశాఖ మంత్రి (శ్రీ వై శివరామప్రసాద్) —అధ్యక్షా, ఈ హెల్త్ అండ్ మెడికల్ డిమాండ్‌పై జరిగిన చర్చలో 18 మంది గౌరవసభ్యులు పాల్గొన్నారు వారిలో కొందరు ప్రభుత్వ విధానాన్ని విమర్శించినా, చాలా అమూల్యమైన సూచనలు ఇచ్చారు ఆ సూచనలిచ్చినందుకు వారికి నా హృదయ పూర్వక అభివందనములు అర్పిస్తున్నాను డా బి. వి ఎల్. నారాయణగారు, తెన్నేటి విశ్వనాథంగారు మరికొందరు గౌరవసభ్యులు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను విస్మరించి పట్టణ ప్రజలకు మాత్రమే హెచ్చు వైద్య సదుపాయాలు సౌకర్యాలు కలుగజేస్తున్నారని చెప్పారు ఈ సంవత్సరం 4 కోట్ల 33 లక్షల రూపాయలు హాస్పటల్స్ మరియు డిస్పెన్సరీస్ నిమిత్తం ఖర్చుపెడుతున్నారు. ఇందులో ఒక కోటి 40 లక్షల రూపాయలు టీచింగ్ హాస్పటల్స్‌కున్ను, 2 కోట్ల 84 లక్షల రూపాయలు మిగతా హాస్పటల్స్‌కున్ను ఖర్చుచేయబడుతున్నది. ఇందులో ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ప్రయిమరీ హెల్త్ సెంటర్స్‌కు 1 కోటి 20 లక్షల రూపాయలు ఖర్చుచేయబడుతున్నది. ఇదిగాక జిల్లా హాస్పటల్స్, టి. బి. లెప్రొసీ—పీటి కంట్రోలుకు కేటాయింపబడిన ఒక కోటి రూపాయలలోను అధిక భాగము గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చే రోగుల నిమిత్తమే వినియోగింపబడుతుంది కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ డిమాండ్ క్రింద గ్రామీణ ప్రజారోగ్యం నిమిత్తం 44 లక్షల రూపాయలు పైగా కేటాయించబడినవి. టీచింగ్ హాస్పటల్స్‌లో ఖర్చుపెట్టే మొత్తము హెచ్చుగా కనుపించినా, అది తప్పనిసరి అవుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పబడే హాస్పటల్స్ డిస్పెన్సరీలో పనిచేయటానికి కావలసిన డాక్టర్స్, నర్సులు, కాంపౌండర్స్—ఇంకా తెరొపటిక్ మెడికల్ పర్సొనల్‌కు శిక్షణ ఇవ్వటానికి

అనువుగా యీ హాస్పటల్స్ అభివృద్ధికి హెచ్చు మొత్తము వెచ్చింపవలసి వస్తున్నది కొన్ని స్పెషలైజ్డ్ ట్రీట్‌మెంట్స్ పట్టణాలలోని పెద్ద హాస్పటల్స్‌లో మాత్రమే ఏర్పాటు చేయటానికి వీలుగా ఉన్నవిగాని, ప్రతిచోటా ఏర్పాటు చేయటానికి వీలు కలుగదు. భోర్ కమిటీ సిఫార్సులను అనుసరించి ఇంతవరకు 200 ప్రయిమరీ హెల్త్‌సెంటర్స్ గ్రామీణ ప్రాంతాలలో స్థాపించబడినవి 52 ఎల్ ఎం పి డిస్పెన్సరీస్‌ను ప్రభుత్వం తీసుకొంది తాలుకా హాస్పటల్‌లోని మంచాల సంఖ్యను 30 కు జిల్లా హాస్పటల్స్‌లోని మంచాల సంఖ్యను 250 కు పెంచటానికి తృతీయ ప్రణాళికలో ఉద్దేశించబడింది ఈ విషయాలను బట్టి గ్రామీణ ప్రజలకు వైద్య సౌకర్యము కలుగజేయుటలో ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని అనుసరించటం లేదని గౌరవ సభ్యులు గుర్తించగలరు కొన్ని తాలుకా హాస్పటల్స్, ప్రయిమరి హెల్త్ సెంటర్స్‌లో ఇంకా చాలా హాస్పటల్స్‌లో డాక్టర్స్ లేరని, లేడీడాక్టర్స్ తాలుకాకు ఒకరుకూడా లేరని చెప్పబడింది. అది నిజమేనని నేను మనవి చేస్తున్నాను. దానికి కారణమేమిటంటే మనకు తగినంతమంది డాక్టర్స్ లేరు ఈ డాక్టర్స్ కొరత తీర్చటానికై రెండు నూతన వైద్య కళాశాలలను ఏర్పాటు చేసుకొన్నాము ఈ నూతన మెడికల్ కాలేజెస్ స్థాపన విషయంలో తీవ్రకృషిసల్పి విజయం సాధించిన మన ముఖ్యమంత్రిగారు ఎంతయో అభినంద నీయులు. ఈ తృతీయ ప్రణాళిక ఆఖరుకు-అంటే 64వ సంవత్సరానికి-ప్రస్తుతం మన వైద్య కళాశాలల్లో చదువుకొంటున్న విద్యార్థులు చదువుపూర్తిచేసుకొని బయటకు వచ్చేటప్పటికి—మనకు డాక్టర్స్ కొరత తీరుతుందని ఆశిస్తున్నాను ప్రతి హాస్పటల్‌కు ఒక లేడీ డాక్టర్‌ను వేయాలనే ఉద్దేశ్యం చేతనే మెడికల్ కాలేజెస్‌లో 30 పర్సెంట్ సీట్స్ లేడీస్ కొరకు కేటాయించబడినవి మెడికల్ కాలేజీ విద్యార్థులు పరీక్షలు పాస్ కాగానే, చాలామంది ప్రయివేట్ ప్రాక్టీసు చేస్తున్నారని పల్లెటూళ్లకు వెళ్లటంలేదని, గవర్నమెంట్ సర్వీసులోకి రావటం లేదని, కనుక, వారు కంపల్సరీగా గవర్నమెంటు సర్వీసులోకి వచ్చి పల్లెటూళ్లకు వెళ్లేటట్లు చేయాలని శ్రీ బంగారు నాగభూషణంగారు, శ్రీ గుజ్జం చినవెంకన్న గారు చెప్పారు. అయితే యీ కంపల్షన్ ఎంతవరకు విధించటానికి వీలుంటుందో పరిశీలించవలసి ఉన్నది. ఈ విషయం కేంద్ర ప్రభుత్వము యొక్క ఆలోచనలో కూడ ఉన్నది. ఈ విషయంలో వారు ఏమి చేయబోతారో మనం వేచి చూడటం మంచిదని మనవి చేస్తున్నాను డాక్టర్ చలపతిరావుగారు ప్రతి 6 వేల జనాభాకు ఒక డాక్టర్ ఉండాలని నిన్న చెప్పారు అట్లా 6 వేల చొప్పున ఒక డాక్టరు ఉన్నట్లయితే దానికే 9 కోట్ల రూపాయలు అవుతుంది అది యిప్పటి మన ఆర్థిక పరిస్థితిని బట్టి సాధ్యం అవు తుందో కాదోనని నేను అనుకుంటున్నాను జిల్లా ఆస్పత్రులలోని రోగుల రద్దీని తగ్గించడానికి తాలూకా hospital లోని పడకలను పెంచాలనే ఉద్దేశ్యం ఉన్నది తృతీయప్రణాళికా కాలంలో అదినెరవేరుతుందని నేను అనుకుంటున్నాను. జిల్లా ఆస్పత్రినుంచి E N T, Eye, T B general specialist ను వారానికి ఒకసారి తాలూకా hospital కు పంపే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ప్రభుత్వ

ఆదాయాన్ని పెంచడానికి డాక్టర్లకు private practice వేరే లేకుండా hospital లో జరపడానికి pay clinics ఏర్పాటు చేయాలని డా బి వి. ఎల్ నారాయణ గారు సూచించారు. కొన్ని రాష్ట్రాలలో నాగపూర్, అటువంటి చోట్ల ఈ pay clinics పద్ధతి మొదలు పెట్టారని విఫలం అయిందని తెలుస్తున్నది దీనిని జాగ్రత్తగా పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను T. B and leprosy control విషయమై ప్రభుత్వం తగినంత శ్రద్ధవహించాలని శ్రీమతి కుముదినీదేవి గారు, కొంతమంది గౌరవసభ్యులు సూచించారు ప్రస్తుతం ప్రభుత్వ యాజమాన్యం క్రింద T B hospital లో 1583 మంచాలు ఉన్నాయి. ఇదిగాక ప్రతి జిల్లా ఆస్పత్రిలో 10,20 పడకలు ఉన్నాయి నాలుగు community deveopment Blocks లో expermental T B isolation మంచాలను ఏర్పాటు చేయడం అయింది ఈ పద్ధతి జయప్రదం అయితే మిగిలినచోటకూడ యిది ప్రవేశపెడతుందని మనవి చేస్తున్నాను. T B control Scheme క్రింద 34 లక్షలు ఈ ఏడు ఖర్చు చేస్తున్నాము T B hospitals లో వసతి చాలదన్న విషయం యదార్థము. గౌరవ సభ్యుల సూచనను అనుసరించి ఈ పరిస్థితి మెరుగుపరచ డానికి ప్రయత్నం చేస్తాము. రోగుల ఆహారాన్ని పెంచే విషయంకూడ ఆలో చిస్తున్నాము ప్రస్తుతం రాష్ట్రంలో 21 కుష్టు నివారణ కేంద్రా లున్నాయి. ఒక కేంద్రంలో 10 మంచాలు ఉన్నాయి కేసరపల్లిలోను, తిరుపతిలోను ప్రత్యేక leprosy hospitals ఉన్నాయి ఇవిగాక జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స చేయుటకు ఏర్పాటు చేయబడినవి. రాజమండ్రి, హైదరాబాద్ లలో leprosy survey units ఏర్పాటు చేయబడినవి ఆర్థిక శాఖామాత్యులు ధారా ళంగా డబ్బును మంజూరు చేసిన వెంటనే కుష్టురోగులను వేరుపరచి ప్రత్యేక కేంద్రాలలో ఉంచే విషయం నిర్ణయం చేయబడును Hospitals లోకి కుక్కలు, కోతులు వస్తున్నాయి అంటున్నారు వాటికి అవసరమైన సిబ్బందిని hospital లో ఏర్పాటు చేయడం అయింది కొన్ని చోట్ల expanded metal వేసి అవి రాకుండా అరికట్టడం జరిగింది మురుగు పదార్థాలు వేయడానికి cabins కూడ ఏర్పడినాయి. ఇంక వాటివల్ల ప్రమాదం ఏమీరాదని అనుకుంటున్నాను X-ray films చాల కొరతగా ఉన్నవని చెపుతున్నారు ఇదిమటుకు కొంత వరకు నిజమే X-ray films అన్నీ పరాయి దేశాలలో manufacture చేయడం వల్ల, వాటిని యిక్కడికి import చేయడానికి restrictionsఉండడంవల్ల కొంత కొరత ఉన్నమాట నిజమే. ఆ కొరత తీసివేయడానికి కేంద్ర ప్రభుత్వంకూడ శ్రద్ధ తీసుకో వలసి యున్నది. దీనిని State trading corporation ప్రస్తుతం పరిశీలిస్తున్నది. మన Union Health Minister గారు యివ్వాళ యిక్కడికి వచ్చి ఉంటారు వారితోకూడా ఈ సంగతి చర్చిస్తాను వరంగల్ M. G. M. Hospital లో మంచాల సంఖ్యను పెంచాలని నాగభూషణంగారు సూచించారు గత సంవత్సరం ఈ మంచాల సంఖ్యను 305 వరకు పెంచడం అయింది. అక్కడ meternity beds 60 ఉన్నాయి T. B. Beds 72 ఉన్నాయి. ఈ T. B Beds కు యింకొ 60 beds ఏర్పాటుచేసి Regional Independent T. B. Hospital ను ఏర్పాటు చేయుటకు

ప్రభుత్వం పూనుకున్నది విజయవాడ పట్టణంలో మలేరియావ్యాధి నిర్మూలనం కావడంలేదు దానికి drainage సౌకర్యాలులేవు మురికి గుంటలు ఉన్నాయి. అవన్నీ బాగుచేయించాలని డా టి వి ఎస్ చలపతిరావుగారు నిన్న చెప్పారు. దానిని మునిసిపల్ శాఖామాత్యులు పరిశీలిస్తారని నేను ఆశిస్తున్నాను. Health కు సంబంధించినంతవరకు మలేరియా నిర్మూలనకు కావలసిన పథకాలన్నీ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను మశూచి వ్యాధులనరికట్టుటకు అవసరమైన ఏర్పాట్లు చేయ బడతాయి మాతా శిశు సంక్షేమ కార్యక్రమ నిర్వహణలో యింకా ఎక్కువ సౌకర్యాలు కలిగించడానికి ఏర్పాట్లు చేయబడినాయి తెన్నేటి విశ్వనాధంగారు శ్రీశైలం ప్రాంతంలో 300 ఎకరాలు హార్టీకల్చరియంకోసం ఏర్పాటు చేయాలని చెప్పారు అదికూడ పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

ఆయుర్వేద కళాశాల వ్యవహారాలు ఉన్నాయి ఇంతవరకు integrated system తో run అయ్యేది అంటే మొట్టమొదట ఆయుర్వేదంతో start అయి రానురాను 100 కి 80 వంతులు అలోపతిక్ system, 20 % ఆయుర్వేదిక్ క్రిందకు దిగింది. ఇది మంచిదికాదు శుద్ధ ఆయుర్వేదం ఉండాలని central health council వారుకూడ నిర్ధారణ చేశారు మద్రాసులోకూడ G C. M I. L. M తీసివేసి—శుద్ధ ఆయుర్వేదమే ఏర్పాటు జరుగుతున్నది. ఇక్కడకూడ అట్లాగే ఏర్పాటు జరిగి ఆయుర్వేద కాలేజి తెరువబడింది వరంగల్‌లో ఆయుర్వేద కళాశాల, subsidised కళాశాల ఒకటి ఉన్నది అక్కడకూడ యిటువంటి శిక్షణ యివ్వబడుతున్నది. కాని యిక్కడ syllabus ఏర్పాటు చేయలేదని యిట్లాంటివి చెబుతున్నారు వరంగల్‌లో ఏర్పాటుచేసిన syllabus యిక్కడ syllabus ఒక్కటే. అక్కడ సవ్యంగానే కళాశాల జరుగుతున్నది ఇక్కడ మొన్న strike చేసిన బాలురు నాదగ్గరకువచ్చి మేము శుద్ధ ఆయుర్వేదంలో ప్రవేశించాము G. C. M Teachers ను వేశారు అది ఉండకూడదు మాకు శుద్ధ ఆయుర్వేదం టీచర్లనే వేయాల్సిందనిచెప్పారు. ఆ పట్టీనిబట్టిచూస్తే G. C M. టీచర్లు నలుగురే ఉన్నారు తక్కినవారంతా శుద్ధ ఆయుర్వేదం టీచర్లే ఉన్నారు. మాకు శుద్ధ ఆయుర్వేదం కావాలి University Affiliation కావాలి అన్నారు. University Affiliation కోసం యిదివరకే ప్రయత్నిస్తున్నాము తిరిగి University వారిని కోరుతున్నాము. నిన్నకూడ నేను ఈ విషయం Vice-chancellor గారితో చర్చించాను. యూనివర్శిటీ autonomous body కనుక మనం ఒత్తిడి చేయడానికి వీలులేదు కాని affiliate చేస్తారని ఆశ ఉన్నది Affiliate చేయకపోయినప్పటికినీ యిప్పుడు ఉన్న విద్యార్థులకు, వారి interest లో ఏమి చెడు రాకుండా, సరిగానే ఉండేటట్లు దానినిగురించి చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను విద్యారంగంలో ఏ మార్పులు చేయవలయుననే విషయం యోచించుటకు మేల్కొటే కమిటీ సిఫార్సుల కొరకు వేచివున్నాం ఇంకారాలేదు. బహుశా యీ నెలాఖరులోగా వస్తాయని ఆశిస్తున్నాం అవిరాగానే, ఉస్మానియా యూనివర్సిటీకి అఫిలియేట్

చేసే ప్రయత్నం విఫలమయినా, చదువుకున్న వారికి ఎటువంటి ప్రమాదం రాకుండా చేస్తారని మనవిచేస్తున్నాను.

చాలామంది సభ్యులు కొత్త తీర్మానాలు ప్రతిపాదించారు కాల పరిమితిని బట్టి వివరంగా అన్నింటికి సమాధానం యివ్వడానికి అవకాశం లేకపోయినప్పటికీ సభ్యులు చేసిన సూచనలన్నీ పరిశీలన చేస్తామని మనవిచేస్తున్నాను.

మల్లారెడ్డిగారు మాట్లాడారు, అక్కడక్కడ హెల్త్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామని మనవి చేస్తున్నాను ఆయా సమితులలో మేళలు జరుగుతున్నాయి వాటిలో ఆరోగ్యాన్నిగూర్చి ప్రజలకు ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఇకముందు వాటిని మరింత ఎక్కువ ప్రచారంలోకి తేవడానికి ప్రయత్నిస్తామని మనవిజేస్తున్నాను.

Food adulteration ను నిరోధించే చట్టం సక్రమంగా అమలు జరగడం లేదని చెప్పారు. దీనిని అమలు జరపడం కష్టసాధ్య మవుతున్నది ఇందుకు అందరి తోడ్పాటు కావాలి కాఫీ హోటల్స్‌లో పట్టుకుంటే, స్టోర్సునుండే అలా వస్తున్నది అంటున్నారు. స్టోర్సులో పట్టుకుంటే, పల్లెటూళ్లలో స్త్రీలు పాలలో అరటిపండ్లు మైదాపిండి కలిపి వెన్నగాచేసి తీసుకువస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఏమయినా దీనిని తగ్గించడానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను.

లేడీ డాక్టర్సు, మిడ్‌వైవ్స్‌ను మొబైల్ యూనిట్స్‌గా ఏర్పాటు చేయాలన్నారు, జనన మరణం వీటిని నోట్ చేసి తహసిల్దారుకు, తహసిల్దారు జిల్లా రిజిస్ట్రారుకు పంపిస్తు వుంటారు అక్కడ రికార్డు అవుతుంటాయి. Family planning education కూడా మొబైల్ యూనిట్స్ ద్వారా అందచేయాలన్నారు. District Hospital లో ఆపరేషన్ సౌకర్యాలు హెచ్చు చేయమన్నారు. ఆవిధంగా చేయడానికి వీలుంటుందని మనవి చేస్తున్నారు.

సుబ్బారావుగారు, మద్రాసు మెడికల్‌స్టోర్సునుండి మందులు రావడం కష్టమవుతుంది అన్నారు. అది నిజమే మనవారు యిండెంట్ పంపించడం, వారు పంపించకపోవడం, తగాదాలు పడడం జరుగుతునే వుంది. ఇది ఒక్క మద్రాసు వారిదికాదు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది. కేంద్రం హైదరాబాదులో హైదరాబాద్ మెడికల్ సోర్సు అని స్థాపించారు. అయితే యిది కొత్తగా స్థాపించడంవలన యింకా మన అవసరాలకు సరిపోయేటంతగా supply చేయలేకపోతున్నది. ఇంక మద్రాసు మెడికల్ స్టోర్సుతో సంబంధంలేకుండా మన రాష్ట్ర అవసరాలను తీర్చేటంత supply యిక్కడవుంటే తీసుకోనగలమని మనవిచేస్తున్నాను.

గోపిడి గంగారెడ్డిగారు మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకుకూడా అతిచవక అయిన మందులను వారు సూచించారు. "లంఖణం పరమౌషధం", ఉపవాసాల్ని ప్రోత్సహించండి అన్నారు ప్రజలు ఎంతవరకు దానిని పాటిస్తారనేది అనుమానంగా వుంది ప్రకృతిచికిత్సాలయం గూర్చి చెప్పారు. ప్రభుత్వం తగు శ్రద్ధతీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

ఇంకా చాలమంది సభ్యులు మందులు కొరతగా వున్నాయని చెప్పారు, అదినిజమే ధరలు పెరుగుతున్నాయి బయటకు తీసుకెళ్లి అమ్ముకోకుండా తగుచర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఆయుర్వేదాన్ని అభివృద్ధి చేయమని కోరారు అందుకు పూనుకుంటామని మనవి చేస్తున్నాను. ఆయుర్వేదం, హోమియోపతి, యునాని మొదలగు వాటికి సపరేట్ గా డైరెక్టర్సును నియమించ మన్నారు దానివలన చాలా డబ్బు ఖర్చు అయిపోతుందని, మనవిచేస్తున్నాను. హాస్పిటల్సులో లంచగొండితనం పెరిగిపోతున్నదని చెప్పారు. తగుచర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను ఒక డాక్టర్ తనకిచ్చిన మొబైల్ యూనిట్ ని మికారుకు ఉపయోగించారని చెప్పారు. విచారణజరిపి రుజువైతే తగుచర్యతీసు కుంటామని మనవిచేస్తున్నాను. ఆ కాలపరిమితి దాటిపోయిన తరువాత, వాక్సిన్ ను ఉపయోగించినట్లుగా చెప్పారు దానిని గూర్చికూడా విచారణజరిపి నిజమయితే తగుచర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను అనుభవంలేని డాక్టర్సును ప్రైమరీ హెల్తుసెంటర్స్ లో నియమించడం జరుగుతున్నదని విరల్ రావుగారు చెప్పారు. అయిదేళ్లువొక్కరే తప్పకుండా వుండేట్లు చూడమన్నారు. ఈ సూచననుసరించి ఎక్స్పిరియన్స్డ్ డాక్టరులనే వేయడానికి ప్రయత్నం చేస్తాము. సర్వేశ్వరరావుగారు హెల్తు-మెడికల్ కు యిచ్చిన బడ్జటు ఎలాట్ మెంటు ఒక్క ధూపానికికూడ రాదు, ఎక్కువ చేయాలి అన్నారు ఎక్కువ చేయగల్గితే సంతోషం. నేను హెల్తు మినిస్టరుగా వున్నాను కనుక స్వభావ సిద్ధంగా నా కోరికకూడ అదే ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి చక్కబడడంతోనే కొంత ఎక్కువ అవుతుందని నేనుకూడ ఆశపడుతున్నాను అస్పత్రులలో అశ్రద్ధగా చూస్తున్నారన్నారు తగుచర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను ఈ సందర్భంలో సభ్యులకు ఒక విషయం మనవిచేసి విరమిస్తాను మన మంత్రి వర్గంలో సగంమంది పల్లెటూరివాసులు. నేనుకూడ పల్లె ప్రాంతానికి చెందిన వాడను నా నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో వైద్యం అంటే ఏమిటో, డాక్టరంటే ఎలావుంటాడో అనుకొనేవారుకూడ వున్నారని చెబితే అది అతిశయోక్తి కాదు వైద్యం విషయంలో పల్లెప్రాంతాలవారి పాట్లు నాకు తెలియకపోలేదు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగవుతున్న కొద్దీ గ్రామీణ ప్రాంతాలకు ఇతోధికముగ వైద్య సౌకర్యములు కలుగజేయుటకు ఎప్పుడూ నేను ఒక అడుగుముందే వుంటాను. ఏ రోగికిగాని ఆస్పత్రిలో ప్రవేశం దొరక లేదనేమాట వినబడకూడదని నా లక్ష్యం ఇందుకు శాయశక్తులా కృషి చేస్తానని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు ఎప్పటికప్పుడు చేసే సూచనలను పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను. గ్రామీణ వైద్య సౌకర్యాలలో ఏమైనా లోట్లు జరిగితే అది మనకున్న ఆర్థికలోపం వలనేగాని ప్రయత్నలోపంవలన వుండదని మనవి చేస్తున్నాను గౌ సభ్యులు తాము ప్రతిపాదించిన కోత తీర్మానాలను ఉపసంహరించుకొని నం. 18, 19 డిమాండ్లను ఏకగ్రీవంగా మంజూరు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను

శ్రీ జె. మల్లారెడ్డి — నా ఉపన్యాసంలో ముఖ్యంగా రెండు విషయాల గురించి చెప్పాను. ఫుడ్ ఎడల్ట్రేషన్ వున్నది 1954 లో పార్లమెంటు ఒక ఆక్టు చేసినప్పటికీకూడ మన రాష్ట్రంలో కల్తీ ఆహారం రాకుండా చూడడం జరగడం లేదని మనవి చేస్తున్నాను మద్యనిషేధాన్ని అమల్లో పెట్టలేక పోతున్నట్లే యీ విషయంలోకూడ కేసులు పట్టడం చాల కష్టం కావచ్చు. కాని కరీంనగర్ జిల్లాలో తేనె తయారు చేస్తున్నారు అది పుష్పాలతో తయారు చేసిన తేనెకాదు చక్కెరపానకంలా వుంటుంది ఏదో వంశుతారు, వ్యాపారం చేస్తుంటేకూడ అడల్ట్రేషను క్రింద తీసుకొని ఆపుచేయకపోతే ఎట్లాగ?

ఫామిలీ ప్లానింగు క్రింద మెటర్నిటి, ఛైల్డ్ వెల్ఫేర్ సెంటర్సు వున్నాయి గర్భవతులైనవారు బస్సులలో, రైళ్లలో దూరంలోవున్న యీ సెంటర్సుకు రావడానికి కష్టంగా వుంటున్నది కాబట్టి మోబైల్ యూనిట్స్ ఏర్పాటుచేసి లేడీ డాక్టరులను వేసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్ — తేనె సంగతి గౌ సభ్యులు యీవేళే నా నోటీసుకు తెచ్చారు, సంతోషం తగు విచారణ జరిపిస్తాను, అయితే ఆ తేనే బజార్లో అమ్మే తేనో లేక వారి స్వంతానికి ఉపయోగించుకొనేదో తేలవలసి యున్నది. బజారులో అమ్ముతుంటే చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను ఫుడ్ అడల్ట్రేషన్ సంగతి, ఫామిలీ ప్లానింగు సెంటర్సు సంగతికూడ యిందాక చెప్పాను ఫామిలీ ప్లానింగు సెంటర్సు ప్రతిచోట పెట్టడం కష్టం ఓరల్ మెడిసిన్స్ కొన్ని వస్తున్నాయి వాటిని ప్రైమరీ హెల్తు సెంటర్సు, చిన్న చిన్న ఆస్పత్రిలు కూడ యివ్వవచ్చు గర్భవతులు ఫామిలీ ప్లానింగు సెంటర్సుకు రావడానికి కష్టంగా వుంటోంది అన్నారు ఈ సెంటర్సు గర్భవతులు కాకుండా ప్రివెంట్ చేయడానికేగాని, గర్భవతులు అక్కడకు రానవసరం వుండదనుకుంటాను.

Sri. N. Sanjiva Reddy — May with your permission, I clarify the doint that he wants to know Mr Speaker.

మొబైల్ యూనిట్స్ పెట్టమన్నారు. ఇప్పుడు శాంక్షను అయిన హాస్పిటల్స్కే లేడీ డాక్టరులు సరిపడ లేరు స్టాటిస్టిక్స్ కావాలని ప్రశ్న వేస్తే వారు లెక్కలు చెప్పగలుగుతారు. మొబైల్ యూనిట్స్ పెట్టి పంపగల్గిన లేడీ డాక్టరులున్నారని మల్లారెడ్డి గారు కూడ అనుకోరనుకుంటాను. తాలూకా హెడ్క్వార్టర్సులోనే లేడీ డాక్టరులు లేకపోతే మొబైల్ యూనిట్స్కు పంపడం ఇప్పుడు సాధ్యంకాదు చాలినంత స్టాఫ్ దొరికేవరకు చేయలేము.

ఫుడ్ అడల్ట్రేషన్ అనేది వరస్ట్ క్రైమ్. మనదేశంలో జరుగుతున్నది. ఏది మంచిదో, ఏది కల్తీదో చెప్పడానికి లేకుండా వున్నది. తేనె, నేయి ఇటువంటివే కాదు. మందులలోకూడ సగానికిసగం బోగస్ మందులున్నాయని చాలమంది చెబుతున్నారు. దానిని కంట్రోలు చేయాలి ఇది మెడికల్ డిపార్టుమెంటు కాదు, పోలీస్ డిపార్టుమెంటువారు చూచుకోవాలి. It is a crime against humanity, పోలీసువారు తగు చర్యలు తీసుకుంటారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—గుంటూరులో లెప్రొసీ సెంటరును ఎందుకు ఓపెన్ చేయలేదని అడిగాను

స్టూడెంట్సుకు జి. సి. ఐ యం ఇస్తామని—అది డిగ్రియో ఏమిటో చెప్పకపోతే వారి పొజిషను క్లియరుగా లేదు ఇంత కాలేజీ పెట్టి చదివించి గ్యారంటీ యివ్వకపోతే ఎట్లా ? వేగ్‌గా వదిలిపెట్టారు, అక్కడ యీ ఇస్యూ తేలకుండా వుంది దీనినిగురించి చెప్పాలని మనవి చేస్తున్నాను

శ్రీ వై శివరామప్రసాద్ —యూనివర్శిటీ యిస్తే డిగ్రీ అవుతుంది, ప్రభుత్వం యిస్తే డిప్లమా అవుతుంది యూనివర్శిటీవారు యిస్తారేమోనని కనుక్కుంటున్నాము. నేను వైస్ ఛాన్సలరుగారితో నిన్నకూడ మాట్లాడాను. వారు యివ్వడానికి వీలులేదంటే డిప్లమా యిచ్చి, స్టూడెంట్సు యొక్క ఇంటరెస్ట్సుకు ఏమీ హాని కలగకుండా చేస్తామని మనవి చేస్తున్నాను

శ్రీ మహ్మద్ తహశీల్ - నేను ఎం ఎల్ ఏ ల హాస్టలులోని డాక్టరు గురించి చెప్పాను వారి దగ్గర మేము వైద్యం చేయించుకుంటున్నాము, డాక్టరుగురించి చెప్పి తిరిగి అదే డాక్టరు దగ్గర వైద్యం చేయించుకోవాలంటే భయంగా వుంటుంది కనుక దానిని గురించి కాస్త ఎంక్వైరీ చేయించాలి. బజారునుంచి తెచ్చుకోమని నాకు ఒక మందు వ్రాసి యిచ్చారు నేను బజారుకు వెళ్ళి కనుక్కుంటే ఇంజక్షనువుంది, టాబ్లెట్స్ వున్నాయి, సిరప్ వుంది—వీటిలో ఏది కావాలి అన్నారు నేను మళ్ళావచ్చి ఏది కావాలని అడిగితే వీరికి విసుగు. దీనినిగురించి విచారించాలని కోరుతున్నాను.

శ్రీ వై శివరామప్రసాద్ —విచారిస్తాము ఎం. ఎల్. ఏలు ఏమందు కొన్నప్పటికి ఆ డబ్బు వాపసు యివ్వబడుతుంది...............

శ్రీ కె. ఎల్ నరసింహారావు —ఇంజక్షన్, టాబ్లెట్స్, సిరప్—మూడు కొన్నాకూడ డబ్బు యిస్తారా ?

Sri K Mara Reddy;—The Homeopathi Hospital at Zambag is being closed down because of the non-allotment of funds. Will the hon'. Minister for Health take note of this and give some funds to the said Hospital ? In the said hospital, there are no adequate facilities; there is no staff May I ask the Minister to see that funds are provided in time to the Hospital so that it will function properly ?

ఫండ్సు రాలేదు దాదాపు క్లోజ్ అయిపోతున్నది.

శ్రీ వై శివరామప్రసాద్ —జాంబాగ్‌లో హోమియోపతి ఆస్పత్రి ఉన్నది అక్కడ పది మంచాలున్నాయని మొన్నకూడ చెప్పాను.

శ్రీ కె. మారారెడ్డి —పది మంచాలులేవు, ఐదే వున్నాయి.

శ్రీ వై. శివరామప్రసాద్.—5 కాకపోతే యింకొక 5 కొనివేయిస్తాను.

—నవ్వులు

* శ్రీ జి. లచ్చన్న (సోంపేట) —శాసనసభ్యులు మందు కనుక్కొంటే, బిల్లు పెట్టి, దరఖాస్తు పెట్టుకొంటే డబ్బు యివ్వాలనే ప్రొసీజర్ వుంది బిల్లు లన్నీ పట్టుకొని డాక్టరు దగ్గరకు వెళ్ళితే, వారు ఒక చీటీ యిస్తారు,— అట్లా కాకుండా వారే మందు తెప్పించి యిచ్చే పద్ధతి బాగుంటుందేమో ఆలోచిస్తారా

Sri N Sanjiva Reddy —Even the Ministers follow the procedure which the Assembly Members are following

మినిస్టర్స్ కూడ యీ ప్రొసీజరే ఫాలో అవుతున్నారు డాక్టర్స్ ప్రిస్క్రైబ్ చేస్తే మందులు కొనుక్కొంటాము మందులు కొన్న బిల్లులు యిస్తే డాక్టరు సర్టిఫై చేయాలి ముఖ్యమంత్రిగా నేను సర్టిఫై చేస్తే సరిపోదు. It will be very difficult to give those powers The same procedure we are following If I want to get back the money, the doctor who prescribed the medicine must certify. This procedure is supposed to be a very healthy procedure

అప్పుడే ప్రభుత్వం రీ-ఇంబర్స్ చేస్తుంది గాని ముందుగా కానీ యివ్వదు.

శ్రీ బి వి. ఎల్. నారాయణ — గ్రామాలలో ఎక్కువగా ఖర్చుచేస్తామని లెక్క చెప్పారు సిటీలలోను, జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రిలలోను వైద్యం చేయించుకోడానికి రోగులు ఎక్కువగా రావడానికి కారణం—అక్కడ ఎక్కువ మందులు వుండడమే. గ్రామాలలో మందులు లేనందువల్ల అక్కడ డాక్టరులు సరిగా చూడరనే అభిప్రాయం కలుగుతోంది, అందువల్ల గ్రామాలలోని హాస్పిట ల్సులో ఎక్కువ మందులు వుండేటట్లు చేస్తే సిటి ఆస్పత్రిలోకి వచ్చే రష్ తగ్గుతుంది, బిల్డింగుల విషయంలో ఏమైన,మందుల విషయంలో ఎక్కువచేస్తే మంచిది.

శ్రీ వై. శివరామప్రసాద్ — హాస్పిటల్స్ వున్న చోట మందులు సప్లయి చేయడానికి తప్పకుండా ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం) —4-5 సంవత్సరాలనుంచి డాక్టర్ల కొరత వుంటున్నట్లు మనమంతా అంగీకరిస్తున్నాము, 6 మాసాల క్రిందట పండిట్ జవహార్లాల్ నెహ్రూ గారు కూడా ఒక స్టేటుమెంటు యిచ్చారు కోర్సు పూర్తి అయిన తరువాత లేడీస్ గాని, మేల్స్ గాని కంపల్సరీగా రెండు సంవత్సరాలైన ప్రభుత్వంలో పనిచేస్తేగాని డిగ్రీ కన్ఫరం చేయం అనేది పెట్టకపోతే మనం ఎన్ని కాలేజీలు పెట్టినా యీ పొజిషను యిట్లాగే వుంటుంది. కాబట్టి దీనినిగురించి వెంటనే తగు చర్య తీసుకుంటారా ?

శ్రీ వై. శివరామప్రసాద్ — అది చేయడానికి సంతోషమే, కాని అందులో అనేక సాధక బాధకాలుంటాయి. Legal implications ఏమైనా ఉంటా యేమో కూడా పరిశీలించాలి, All India Medical council వారు atke up చేసి పరిశీలిస్తున్నారు. వారి సూచనలు చేరిన తరువాత దానిని గుర్చించి ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

DEMAND No XVIII-MEDICAL - Rs 5,78,62,000

Mr Speaker —The question is

To reduce the alloment of Rs. 5,78,62,000 for Medical
by Rs. 100

To discuss Ayurvedic Educational facilities and condition of Ayurvedic Hospitals

(ii) Also to discuss Homeopathic Educational facilities.

The Cut motion was negatived

Mr Speaker·—The question is:

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical
by Rs. 100

భద్రాచలం గవర్నమెంటు హాస్పటల్‌లో 'ఎక్స్‌రే' ప్లాంటు ఏర్పాటు చేయనందుకు

To reduce the allotment of Rs 5,78,62.000 for Medical
by . Rs. 100

ఖమ్మం జిల్లా భద్రాచలం తాలూకా కూనవరం గ్రామ ఏజెన్సీ జిల్లా బోర్డు డిస్పెన్సరిని, ప్రభుత్వం తీసుకొని హాస్పటల్‌గా మార్చి మంచములు ఏర్పాటు చేయక దూర ప్రాంతముల నుండి వస్తున్న రోగులకు వైద్య సదుపాయం సరిగా చేయక పోతున్నందుకు

To reduce the alloment of Rs. 5,78,62,000 for Medical
by Rs. 100

ఖమ్మం జిల్లా భద్రాచలం తాలూకా గౌరిదేవిపేట గ్రామంలో ప్రభుత్వం ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేయనందుకు.

The cut motions were negatived

Mr Speaker:--The question is

To reduce the alloment of Rs 5,78,62,000 for Medical
by .. Rs. 100

To discuss the failure of the Government in providing adequate medical relief for the people of the State and failure to prevent corruption and negligence in the administration of the hospitals

To reduce the alloment of Rs 5,'8 62,000 for Medical
by . Rs. 100

To discuss the failure of the Government in providing adequate number of beds in the T B Sanitoriums and the failure to provied the required isolation wards in them.

The cut motions were negatived,

Mr. Speaker.-The question is.

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by . Rs 100

ప్రభుత్వం ఆసుపత్రుల సలహా సంఘములు ఏమాత్రము పని చేయక నామ మాత్రముగానే ఉండిపోయినట్లు చేయుచున్న ప్రభుత్వ విధానమును విమర్శించుటకు.

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by . Rs. 100

ప్రభుత్వ ఆసుపత్రులలో పసిబిడ్డలను కుక్కలు కోతులు ఎత్తుకొని పోతుంటె పసిబిడ్డలకు తగు రక్షణ కల్పించుటకు తగిన సిబ్బందిని నియమించుటలో విఫలము అవుతున్నందుకు.

To reduce the allotment of Rs. 5,78,62,000 for Medical by .. Rs 100

ఆస్పత్రులకు కావలసిన మందులను, స్థానిక వర్తకులవద్ద నూటికి 25 శాతం మార్కెట్టు రేట్లకంటె పెచ్చుపెట్టి మంగులు కొనుచున్న ప్రభుత్వ విధానమును విమర్శించుటకు

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by . Rs. 100

ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రత్యేకమైన మెడికల్ స్టోరును ఏర్పాటు చెసుకొనక మందులు మద్రాసు నుంచి తెప్పించుకొను చున్నారు.

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by Rs 100

ప్రభుత్వ ఆసుపత్రులకు రొట్టె సప్లయి చేయుటకుగాను కొందరు కంట్రాక్టర్లు ఒక కిలోగ్రాము రొట్టెను 75 నయాపైసలకు యిచ్చుటకు సిద్ధపడి నప్పటికి ప్రభుత్వంవారు కిలోగ్రాము రొట్టెను రు 1.26 న పై లకు సప్లయి చేస్తున్న కంట్రాక్టర్లకే లైసెన్సు యిచ్చిన పద్ధతుల్ని నిరసించుటకు.

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by .. Rs. 100

ఆయుర్వేద వైద్యములో ఉత్తీర్ణులైన విద్యార్థులను రిజిష్టరు చెసుకొని వారికి సర్టిఫికేట్లు మంజూరు చేయుటలో జరుగుతున్న జాప్యాన్ని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 5,78,62,000 for Medical by .. Rs. 100

ప్రభుత్వ ఆసుపత్రులలో లంచాలిస్తె తప్ప రోగులను చేర్చుకొని ప్రభుత్వ ఉద్యోగస్థుల లంచగొండి తనమును అరికట్ట లేని ప్రభుత్వ అసమర్థతను విమర్శించుటకు,

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by . Rs 100

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా సంఘము గ్రామములో ఒక ప్రభుత్వ ఆస్పత్రిని ఏర్పాటు చేయుమని కోరుటకు

The cut motions were negatived

To reduce the allotment of Rs. 5,78,62,000 for Medical . Rs. 100

నెల్లూరు జిల్లా, పొదిలి, దర్శి, ఆసుపత్రులను అభివృద్ధి పరచమని, అచ్చట పడకలు యేర్పాటు చేయమని కోరుటకు.

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by .. Rs 100

To urge on Government to start leprosy Hospital at Nellore as it has already been delayed.

The cut motion was negatived

Mr Speaker --The question is·

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by . Rs 100

To reduce the expenditure on Allopathy Medical line to improve the Ayurveda system of medicine

The cut motion was negatived

Mr Speaker –The question is

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by . Rs 100

To discuss (i) facilities for Nurses.
(ii) facilities for Cancer treatment in all districts.
(iii) Bed strength in District Hotpitals.

The cut motion was negatived.

Mr. Speaker.–The question is:

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by Rs. 100

To criticise the Government for not providing the T. B. Wards in Taluk hospitals.

The cut motion was negatived.

Mr. Speaker –The question is.

To reduce the allotmen of Rs 5,78,62,000 for Medical by .. Rs. 100

మార్కాపురంలో పూర్వమెప్పుడో శాంక్షను అయిన ఎనిమిది పరుపుల ఆస్పత్రి మాత్రమే యిప్పటికి వున్నది. మార్కాపురం డివిజనులు హెడ్ క్వార్టర్సుగల పట్టణం, దాదాపుగా 30 మైళ్ళలో పెద్ద ఆస్పత్రిలేదు ప్రభుత్వం వెంటనే దీనిని పెద్ద ఆస్పత్రిగా మార్చి, పరుపుల నెంబరు ఎక్కువ చేయుటకై ప్రభుత్వ దృష్టికి తెచ్చుట.

The cut motion was negatived

Mr. Spcaker –The question is

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by .. Rs 100

నెల్లూరు జిల్లా కనిగిరి హాస్పటలుకు ఎక్కువ బెడ్సు అలాట్ చేయ నందుకు, రోగులకు సరిపోవు ఆహారము మందులు ప్రభుత్వము సప్లయి చేయనందుకు విమర్శిస్తూ.

To reduce the allotment of Rs 5,78,62,000 for Medical by .. Rs 100

నెల్లూరు జిల్లా కనిగిరి తాలూకాలోగల గ్రామాదులలో నున్న రూరల్ డిస్పెన్సరీలకు నెలలు సంవత్సరాల పర్యాంతము డాక్టర్లు లేకనున్నా డాక్టర్లు వున్ననూ సరిగా ట్రీటు మెంటు చేయకపోవుట, మంచులు సక్రమముగా సప్లయి చెయకపోవుటను గురించి.

The cut motions were negatived.

DEMAND No. XIX-PUBLIC HEALTH - Rs. 2,67,83,000

Mr Speaker –The question is

To reduce the allotment of Rs. 2,67,83,000 for Public Health by Rs. 100

To discuss (i) protected water supply facilities
„ (ii) National filarial Central Scheme.

The cut motion was negatived.

Mr Speaker –The question is·

To reduce the allotmont of Rs, 2,67,83,000 for Public Health by . Rs, 100

నెల్లూరు జిల్లా కనిగిరి తాలూకా హరిజన వాడలను, యితర పేద ప్రజలు నివసించు స్థలములలో మంచినీటి బావులు లేక ప్రజలు చాలా బాధలు పడుచున్నారు. దీనిని విమర్శించుటను గురించి.

The cut motion was negatived.

Mr Speaker·—The question is

To reduce the allotment of Rs, 2,67,83,000 for Public Health by . Rs, 100

For failure to construct a sewage farm at Anakapalli near Kothiveedhi, Anakapalli Municipality, Visakhapatnam district where the drain has no outlet and the danger to Public health became immense.

The cut motion was negatived.

Mr Speaker.—The question is:

To reduce the allotment of Rs, 2,67,83,000 for Public Health by Rs. 100

క్షయ రోగులకు చాలీచాలని ఆహారం యిస్తూవున్నందుకు, కుష్టి రోగులకై తగినన్ని కేంద్రాలు కట్టకుండా వీధుల్లో విచ్చలవిడిగా వదలుతూ వున్నందుకు, పశ్చిమ గోదావరి జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రికి నాల్గవ వైపున కాంపౌండుగోడలేక అన్ని జంతువులూ వస్తూయున్నందుకు.

The cut motion was negatived,

Mr Speaker —Now, I am putting the motions in respect of Demand Nos XVIII and XIX to the Vote of the House

Mr Speaker —The question is

"That the Government be granted a sum not exceeding Rs. 5,78,62,000, under Demand No XVIII-Medical".

The motion was adopted and the Grant made.

Mr Speaker —The question is

"That the Government be granted a sum not exceeding Rs 2,67,83,000 under Demand No. XIX-Public Health".

The motion was adopted and the Grant made.

DEMAND No II EXCISE DEPARTMENT—Rs. 1,07,09,000

Mr. Speaker —Now, I call upon the Hon. Minister for Excise and Prohibition, to move his Demand.

**The Minister for Excise and Prohibition (Shri M R. Appa Rao)*:—Mr Speaker, Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs 1,07,09,00 under Demand No. II-Excise Department."

Mr. Speaker —Motion moved.

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు :—సభాపతి మహాశయా! 1962-63వ సంవత్సరానికి ఆబ్కారీ మద్యనిషేధ శాఖకోసం ఒకకోటి ఏడులక్షల తొమ్మిదివేల

రూపాయలకు రెండవ నెంబరు డిమాండుకు సభవారి ఆమోదం నిమిత్తం ప్రతిపాదిస్తున్నాను. కేటాయింపు వివరాలు దిగువ ఇవ్వబడ్డాయి

	వివరమైన పద్దు	డిమాండు మొత్తం రూపాయలలో
	(1)	(2)
(ఎ)	పర్యవేక్షణ	4,86 000
(బి)	జిల్లా కార్యనిర్వాహక సిబ్బంది	77,51,200
(సి)	సారా బట్టీలు	24,08,700
(డి)	రాష్ట్ర ఆబ్కారీ శాఖకు సరఫరా చేసిన నల్లమందు ఖరీదు	52,500
(ఇ)	గంజాయి, తదితర ఔషధాల కొనుగోలు	...
(ఎఫ్)	పరిహారాలు	5,400
(జి)	ఇంగ్లండులో ఖర్చులు	200
(హెచ్)	పనులు	5,000
	మొత్తం	1,07,09,000
	చార్జి చేసినది	.
	ఓటు చేసినది	1,07,09,000

(ఎ) పర్యవేక్షణ — ప్రధాన కార్యస్థానపు సిబ్బంది వేతన భత్యాలకు సంబంధించిన ఖర్చులు ఈ మైనరు పద్దుక్రింద వ్రాయబడతాయి.

(బి) జిల్లా కార్యనిర్వాహక సిబ్బంది — జిల్లాలలో ఆబ్కారీ శాఖకు చెందిన తనిఖీ సిబ్బందికి, నిషేధ, నిరోధక సిబ్బందికి అయ్యే వ్యయం ఈ మైనరు పద్దుక్రింద వ్రాయబడుతుంది

(సి) సారా బట్టీలు —నారాయణగూడ సారాబట్టీలకు, కామారెడ్డిలోని ఆల్కహాలు ఫ్యాక్టరీకి, తెలంగాణా ప్రాంతంలో ఎక్సైజు కమీషనరు క్రింద ఉన్న కొద్దిపాటి సిబ్బందికి సంబంధించిన ఖర్చులు ఈ పద్దుక్రింద వ్రాయబడతాయి. ఆంధ్రప్రాంతంలో ప్రయివేటు లేబరేటరీలలో తయారయ్యే స్పిరిటుతో కూడిన మందులను తనఖీ చేయటంకోసం నియమించబడ్డ సిబ్బంది వ్యయంకూడ ఈ మైనరు పద్దుక్రింద వ్రాయబడుతుంది

(డి) ఆబ్కారీశాఖకు సరఫరాచేసిన నల్లమందు ఖరీదు —భారత ప్రభుత్వం వారి ఘాజీపూర్ నల్లమందు ఫ్యాక్టరీనుంచి కొన్న నల్లమందు ఖరీదు, అధికార్లకు, సిబ్బందికి జీతాలక్రింద అయ్యే ఖర్చులు ఈ పద్దుక్రింద వ్రాయబడతాయి.

(ఇ) గంజాయి, తదితర ఔషధాల కొనుగోలు —ప్రధానంగా గంజాయి కొనుగోలుకు, రవాణాకు సంబంధించిన ఖర్చులు ఈ పద్దుక్రింద వ్రాయబడతాయి

(ఎఫ్) పరిహారాలు —ఇతర ప్రాంతాలలో వాడకంకోసం ఎగుమతి చేసిన స్పిరిటుతో కూడిన మందులు, కీరు, భారత దేశంలో తయారైన విదేశీ స్పిరిట్లపై రాష్ట్రంలో వసూలుచేసిన సుంకాలకు సమానంగా ఇతర ప్రభుత్వాలకు చెల్లించిన పరిహార మొత్తాలు ఈ పద్దుక్రిందకి వస్తాయి.

(జి) ఇంగ్లండులో ఖర్చులు —మద్యపాన వ్యతిరేక ప్రచారం చేస్తున్న ఇంటర్నేషనల్ బ్యూరోకు ఇచ్చే విరాళాలు ఇందులో వ్రాయబడతాయి.

(హెచ్) పనులు .—శాఖవారు నిర్వహించే చిన్నతరహా పనుల ఖర్చులన్నీ ఈ పద్దుక్రింద వ్రాయబడుతాయి

మద్యపాన నిషేధం — మద్య నిషేధంయొక్క ఆశయాలు నాలుగు రకాలు, అవి ఆరోగ్య, ఆర్థిక, సాంఘిక, నైతిక సంబంధమైనవి. సాంఘికంగా చూస్తే త్రాగుడు కుటుంబ సంక్షేమానికి హానికలుగజేస్తోంది. నైతికంగాను, ఆర్థికంగాను మానవుని పతనానికి దారితీస్తుంది. ముఖ్యంగా పేదవాళ్ల విషయంలో కుటుంబ సంక్షేమాన్ని గురించి ఆలోచేస్తే వారి ఆర్జనలో అత్యధిక భాగాన్ని త్రాగుడుకే ఖర్చుచేయడం జరుగుతోంది. మత్తు పానీయాల మూలంగా ఆరోగ్యం ఎంతగా పాడవుతుందో అందరికీ తెలిసిందే

భారత దేశంలో మత్తు పానీయాలు, మందుల వాడకం వేదకాలంనుంచీ ఉన్నప్పటికీ హిందూ సమాజం దాన్ని ప్రతికూలిస్తూ వచ్చింది. మన దేశంలో బౌద్ధమతం వ్యాపించటంతో మత్తుపదార్థాల వాడకంపై గొప్ప ప్రభావం ఏర్పడింది బౌద్ధులకు ఈనాటికీ మత్తుపదార్థాలు నిషేధమే ఇస్లాం మతం కూడ త్రాగుడు నిషేధించిందని ప్రతి ఒక్కరూ ఎరిగినదే. దీన్నిబట్టి సర్వమతాలూ వినాశకరమైన ఈ అలవాటును వ్యతిరేకించటం మనకు తెలుస్తుంది. హిందూ, ముస్లిం రాజుల కాలంలో సాధారణంగా ప్రజల్లో మత్తుపదార్థాలు సేవించే దురలవాటులేదు ఈ విషయాన్ని వివిధ కాలాలలో భారతదేశం సందర్శించిన ఫాహియాన్, వాస్కోడిగామా, బెర్నియారు, ట్రావెర్నియారు మొదలైన విదేశీయాత్రికులుకూడ స్పష్టపరిచారు. బ్రిటిష్ పరిపాలన రాక ముందు, మొఘలుల పరిపాలన కాలంలో భూమిశిస్తు విధానం ఉన్నట్లుగా, ఆబ్కారీ పన్ను విధానం అమల్లో ఉండేదికాదు. సారాతయారుచేసి అమ్మటానికి ప్రజలకు స్వేచ్ఛ ఉండేది. ఇంగ్లండునుంచి మన దేశానికి సారాయిాల దిగుమతి కూడ ప్రారంభమైంది. గాంధీజీ నాయకత్వాన ప్రారంభమైన స్వాతంత్ర్య పోరాటంలో మద్యనిషేధం ఎంత ప్రముఖ పాత్ర వహించిందో మనందరకూ తెలుసు 1920 లో గాంధీ మహాత్ముని నాయకత్వాన "భారత జాతీయ కాంగ్రెసు మద్యపానాన్ని పూర్తిగా నిషేధించటానికి ప్రతిన పూనింది." భారత దేశంలో గాంధిజీ నాయకత్వం క్రింద 1920 నుంచి మద్యపాన నిషేధం

కాంగ్రెస్ పాలసీగా వస్తోంది. 1937 అక్టోబరులో మద్రాసు రాష్ట్రంలో ప్రొహిబిషన్ ప్రవేశ పెట్టినారు. అప్పటినుంచి 1946 వరకు పూర్తిగా అప్పటి మద్రాసు రాష్ట్రంలో ప్రొహిబిషన్ ప్రవేశ పెట్టడం జరిగింది. అప్పటి మద్రాసు రాష్ట్రంలో ఉంటు వచ్చిన రాయలసీమ, కోస్తా ప్రాంతాలలోని జిల్లాలలోను ఇప్పటికీ ప్రొహిబిషన్ అమలు జరుగుతూ వస్తోంది. తెలంగాణా ప్రాంతంలోకూడా ప్రవేశపెట్టడానికి ఆలోచనలో ఉన్నది అయితే ఇక్కడ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రొహిబిషన్ ప్రవేశపెట్టినట్లయితే దాదాపు 795 లక్షలు నష్టంవస్తుంది అంతేకాకుండా 30 లక్షలు అదనంగా ఖర్చు అవుతుంది. గీతపనివారు చాలామంది నిరుద్యోగాలు అవుతారు వారికి పునారావాసం ఏర్పాటు చేయవలసి ఉంటుంది దీనిని గురించి ఇంకా ఇదమిద్ధంగా తేల్చకుండా ఉన్నాము. ప్రధాన మంత్రిగారు 1955 లో బొంబాయిలో ప్రవేశపెట్టినప్పుడు ఇచ్చిన message చదువుతాను.

"మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టటంలో బొంబాయి ముందంజవేసింది. మద్యనిషేధం విషయమై తరచు వాదప్రతివాదాలు జరుగుతున్నాయి ఇందులో రెండు అంశాలున్నాయి ఆదాయం నష్టం కలగటం మొదటిది మద్యనిషేధోల్లంఘనను, దొంగసారా కాపును అరికట్టటం కష్టతరం కావటం రెండవది"

"ఆర్థిక విషయాలపట్ల ఎల్లప్పుడు ఉపేక్ష వహించలేము కాని ఇలాంటి ముఖ్య విషయాల్లో ఆర్థిక విషయాలు ప్రముఖ పాత్ర వహించ వీల్లేదు ఇక రెండో అభ్యంతరానికి వద్దాం ఇది సైద్ధాంతికమైంది కాదు. ఆచరణలో ఎదురయ్యే చిక్కు ఇది. దీనికిగాను, మద్యనిషేధ శాసనం ఎలాపనిచేస్తుంది. ఉల్లంఘన ఎలా జరుగుతున్నది జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది మనం ఆశించిన లక్ష్యాన్ని సాధించటానికిగాని మన కార్యవిధానాన్ని మార్చుకోవటం అవసరం కావచ్చు" ఈ విధముగా మన ప్రధాన మంత్రిగారు మద్యపాన నిషేధాన్ని అమలు పరచాలని చెప్పియున్నారు అంతేకాకుండా మద్యపాన నేరానికి దొంగసారాకాచిన నేరానికి కఠినశిక్ష విధించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది బొంబాయిలో దొంగ సారా కాచిన నేరానికి నిర్బంధ శిక్ష విధించాలని ఒక ఆక్టు ఉన్నది. అదికూడా కొంతవరకు అమలులో పెట్టడానికి వీలుందేమోననే ఆలోచన జరుగుచున్నది మద్యపాన నిషేధం అమలులో ఉన్న జిల్లాలలో అది సరిగా అమలు జరగడంలేదని కొన్ని ఆరోపణలు వచ్చినవి. కాబట్టి దీనిని జయప్రదంగా చేయడానికి కొంతమంది అధికారులను, అనధికారులను కలిపి ఒక రాష్ట్ర సలహా సంఘాన్ని ఏర్పాటుచేయాలనే ఆలోచనకూడా ఉన్నది. అంతేకాకుండా కృష్ణా జిల్లాలో అధికారులను అనధికారులను కలిపి ఒక పైలటు స్కీమును experimental గా ప్రవేశపెట్టాలని ఆలోచనలో ఉన్నది. సెంట్రల్ మద్యపాననిషేధ సంఘంవారు మనరాష్ట్రంలో మద్యనిషేధం గురించి ప్రచారం చేయడానికి కేంద్రాలు కావాలనిచెప్పారు మూడు కేంద్రాలు ఏర్పాటుచేయడానికి ఆలోచనలో ఉన్నది. కల్లు కంట్రాక్టర్ల దుకాణాల సంఖ్య వివరాలు యిచ్చినాము. 1960-61 లో మొత్తం రాబడి రూ 4,08,51,792 లు,

1961-62 లో రు 4,26,14,046 లు సారా దుకాణాల వివరాలు యివ్వబడినవి. గీత పనివారలకు కల్లు దుకాణాలను యివ్వడం ప్రభుత్వం నిర్ణయించిన పాలసీ అయినప్పటికి సహకార సంఘాలు సరిగా పనిచేయుటంలేదని రిపోర్టులు వచ్చినవి. ఆఫీసరును వేస్తే కొన్నిచోట్లనుంచి ఆ విధముగా రిపోర్టులు వచ్చినవి. అయినప్పటికీ కొంతమంది శాసనసభ్యులు యిచ్చిన representations వలన 300 సొసైటీలను అదనముగా యిచ్చి ఉన్నాము. ఈ సొసైటీలు కొద్ది రోజులలో రిజిష్టరు అవుతాయని సక్రమంగా లాభం పొందుతారని ఆశిస్తున్నాను. గీత పనివారలకు కాంట్రాక్టులను encourage చేయడానికి ప్రభుత్వానికి నష్టం రాకుండా ఏర్పాటు చేయడానికి యిదివరకు రెండు సంవత్సరాల సగటు అద్దెను 6¼ % అధికంచేసి యివ్వబడినవి. పట్టాదారులకు హక్కేమాలికానా చెల్లించేవిషయం కూడా మార్పు చేద్దామనే ఆలోచన ఉన్నది. ట్రెజరీ రూల్సులోని 353 వ రూలును ఆబ్కారీ శాఖకు అనుకూలంగా సవరించి హక్కేమాలికానా నెలాఖరులోగా ఆయా పట్టాదార్లకు చెల్లించాలని, పట్టాదారు రాకపోతే మనియార్డరు కమీషను మినహాయించుకొని మనియార్డరు చేయాలని ఏర్పాటు జరిగింది. తెలంగాణాలో స్ట్రయికింగ్ ఫోర్సును పటిష్టం చేయడం ఆలోచనలో ఉన్నది. అది 1959 నవంబరు ఒకటవ తేది నుంచి రివిన్యూ బోర్డు వారి పర్యవేక్షణలో ఉన్నది. దొంగసారా కాచడం హైదరాబాదు నగరంలో ధూల్ పేటలో ఎక్కువగా జరుగుతున్నదని స్ట్రయికింగ్ ఫోర్సు పెట్టడంవల్ల ధూల్ పేటలోని నేరస్థులు నగర పరిసర ప్రాంతాలకు వెళ్ళిపోయారని తెలుస్తున్నది. ఇంకా కొన్ని చోట్ల అనగా కొత్తగూడెం, ఎల్లందు, బెల్లంపల్లి, కాగజునగరు, మంచిర్యాల, నిజామాబాదు, వరంగల్లు, మహబూబు నగరాలలో దొంగ సారా కాచడం జరుగుతున్నదని రిపోర్టులు వస్తున్నాయి. దొంగసారా కాచడాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నాము. తెలంగాణా ప్రాంతంలో ఆబ్కారీ బకాయిలు దాదాపుగా రు 3 66,90,000 లు ఉన్నాయి. దానిని రాబట్టుకోడానికి స్పెషలుగా సిబ్బందిని వేసి తొందరగా రాబట్టడానికి ఏర్పాటు చేసి ఉన్నాం. బకాయిల చెల్లింపును ముఖ్యంగా పెద్ద మొత్తాలు బాకీ ఉన్నవారి విషయంలో సులభతరం చేయడంకోసం కాంపౌండింగు రుసుము అక్రమంగా చెట్లు గీసినందుకు, ఇతర నియమాలను ఉల్లంఘించినందుకు గాను విధించిన జరిమానాలు మున్నగువాటి క్రింద 1956 అక్టోబరు 1 వ తేదీ నాటికి చెల్లించవలసి ఉన్న ఆబ్కారీ బకాయిలన్నిటిని కొట్టి వేయాలని ప్రభుత్వం 1958 ఫిబ్రవరిలో ఆదేశించింది. అయితే కాంట్రాక్టరు, లైసెన్సు రుసుము, అద్దెలు, చెట్ల పన్ను లేదా హక్కేమాలికానా క్రింద చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భాలలో మినహాయింపు యివ్వబడలేదు. అట్టి సందర్భాలలో 1956 అక్టోబరు 1 వ తేదీ నాటికి ఏర్పడియున్న బకాయిలన్నిటిని ఐదు సంవత్సర వాయిదాలలో చెల్లించవచ్చునని, అయితే, కోరినప్పుడు కొత్త సెక్యూరిటీ ఇవ్వవలసి ఉంటుందని ప్రభుత్వం ఉత్తరువు నిచ్చింది. ఈ మినహాయింపుల దృష్ట్యా మిగిలిపోయిన బకాయిలన్నిటిని మళ్లీ లెక్క కట్టవలసిందని తెలంగాణాలోని

జిల్లా కలెక్టరులను ఆదేశించడం జరిగింది. ఆ తరువాత అనేక విజ్ఞప్తులు వచ్చినందు వల్ల 1959 అక్టోబరు 1 వ తేదీ నాటికి జరిమానాలతోసహా 5,000 రూపాయలకు తక్కువ బాకీ ఉన్న వారికి 1960 జూలై లో మరొక అవకాశం ఇవ్వబడింది. బకాయలు మూడు సమాన వార్షిక వాయిదాలలో చెల్లించ డానికి ప్రభుత్వం అనుమతించింది మొదటి వాయిదాను 1960 నవంబరు 30 వ తేదీన, మూడవ వా యి దా ను 1962 నవంబరు 30 వ తేదీన చెల్లించవలసి ఉంటుంది మొదటి రెండు వాయిదాలను సకాలంలో చెల్లించి నట్లయితే, ఆఖరివాయిదాను 1962 నవంబరు 30 వ తేదీన లేక అంతకు ముందు వసూలుచేసేటప్పుడు మొత్తం జరిమానాను రద్దుచేసి, వాయిదా పైకంలోనుంచి ఆ మొత్తాన్ని తగ్గించాలనికూడా నిశ్చయించబడింది. ఈ సదుపాయం వర్తించగల బకాయిదార్లలో అనేకమంది దీన్ని వినియోగించుకో నందువల్ల మొదటివాయిదా చెల్లింపులేదని 1961 ఫిబ్రవరి మాసాంతందాకా ప్రభుత్వం పొడిగించింది ఈ బకాయిలను వసూలు చేయడంకోసం 1962 సెప్టెంబరువరకు తొమ్మిది జిల్లాలలోను ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఆంధ్రప్రాంతంలో నీరా గీసినందుకు ఒక్కొక్క చెట్టుకు రు 3.25 న.పై. చొప్పున లైసెన్సు రుసుము వసూలు చేయబడుతుంది. కేవలం బెల్లం తయారు చేయడంకోసం నీరాగీసే సహకార సంఘాలు లైసెన్సు చెల్లింపు రుసుము నుండి మినహాయించబడ్డాయి ఆంధ్రప్రాంతంలో 428 నీరా సంఘాలు, 555 తాటి బెల్లపు సంఘాలు ఉన్నాయి వాటి మొత్తం సభ్యులసంఖ్య 79,289. తెలంగాణాప్రాంతంలో ప్రభుత్వసారా బట్టీలు రెండు ఉన్నాయి. నారాయణ గూడాలోనూ, కామారెడ్డిలోను ఉన్నాయి ఇవి దేశవాళీ సారాను, ఫారిన్ లిక్కర్సును తయారుచేస్తాయి. వీటి పరిపాలనా నియంత్రణలు పూర్వం డిస్టిలరీ డైరెక్టింగ్ బోర్డు చేతుల్లో ఉండేవి. 1958 మార్చిలో అవి రివిన్యూ బోర్డు (ఆబ్కారీ) కి బదిలీ చేయబడ్డాయి. ఈ బట్టీల మూలంగా లభించిన నికరలాభం 1959-60 లో 19 లక్షలు. 1960-61 లో రు. 27 లక్షలు. మద్య పాన నిషేధాన్ని అమెరికా మొదలను యితరదేశాలలో experiment చేయగా జయప్రదం కాలేదని చాలమంది చెబుతారు అమెరికాకు మన దేశానికి చాల తేడాఉంది అక్కడ మద్యపానం అనేది ఒక తప్పుకాకుండా సాంఘికంగా అందరి కుటుంబాలలోను అలవాటు ఉంటుంది. మనదేశంలో అట్లాకాదు. మద్యపానం చెడ్డ అలవాటనే మన అభిప్రాయం. జయప్రదం కాలేదుకనుక మద్యపాన నిషేధాన్ని తీసివేయాలనడం న్యాయంకాదు మహాత్మాగాంధీజీ ఇలా అన్నారు "మద్య నిషేధాన్ని పూర్తిగా అమలుజరపడంలో ప్రపంచంలో అగ్రస్థానం పొందేది మన భారతదేశమే." ఇక్కడనే జయప్రదం కావడానికి అవకాశం ఉన్నది, కనుక మద్యపాన నిషేధాన్ని అమలుపరచడం ప్రభుత్వ విధానమై ఉన్నది. తరువాత గౌరవ సభ్యులందరు మాటలాడినమీదట వారు చెప్పిన విషయాల గురించి చెబుతాను,

DEMAND No II—EXCISE DEPARTMENT. Rs 1,07,09,000

Sri G Latchanna —I beg to move

To reduce the allotment of Rs. 1,07,09,000 for Excise Department by Re 1

(To disapprove the present policy of Excise and Prohibition)

Mr Speaker —Cut motion moved

Sri Tenneti Viswanadham .—I beg to move·

To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Re 1

(To disapprove of the Government policy)

Mr. Speaker —Cut motion moved

Sri Kudupudi Suryanarayana —I beg to move:

To reduce the allotment of Rs. 1,07,09,000 for Excise Department by Re. 1

(To censure the Government's Prohibition Policy).

Mr. Speaker —Cut motion moved.

Sri S. R. Datla —I beg to move:

To reduce the allotment of Rs. 1,07,09,000 for Excise Department by Rs. 100

1. ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం ఆచరణలో విఫలత జెందినప్పటికి చివరికి నష్టదాయకంగా పరిణమించినప్పటికి మద్యనిషేధ చట్టాన్ని ఎత్తి వేయక పోవుటం గురించి చర్చించుటకు గాను.

2. తెలంగాణ ప్రాంతంలో మద్యనిషేధ చట్టం విస్తరింపజేసి, లక్షలాది గీత కార్మికుల నిరుద్యోగులను చేయటమే గాకుండా ప్రజలపై అధికపన్నులభారం మోపప్రయత్నిస్తున్న ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకు గాను.

Mr. Speaker —Cut motion moved.

Sri S R. Datla —I beg to move:

To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Rs. 100

1. ఆంధ్ర ప్రాంతంలో కావాలన్న చోట నీరా సహకార సంఘాలు నెలకొల్పకపోవటం గురించి చర్చించుటకు గాను

2. తెలంగాణా ప్రాంతంలో గీత పారిశ్రామిక సహకార సంఘాలు గ్రామ గ్రామాన నెలకొల్పుటకు ఏర్పాట్లు చేయని ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకు గాను.

Mr. Speaker —Cut motion moved:

Sri B Dharma Bhiksham :—I beg to move

To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Rs. 100

1. ఆంధ్ర ప్రాంతంలో నీరా సహకార సొసైటీలు, తెలంగాణా ప్రాంతంలో గీతపారిశ్రామిక సహకార సంఘాలుగా గ్రామ గ్రామాన నెలకొల్పుటలో జాప్యం చేస్తున్నందుకు చర్చించుటకుగాను

2. తెలంగాణా ప్రాంతంలో వున్న పెద్ద గ్రూపుల నుండి గ్రామాల విడదీసి గ్రామస్థాయిలో గీత పారిశ్రామిక సహకార సంఘాలు పెట్టుటకు సిద్ధపడని ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకు గాను

To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Rs. 100

1 తెలంగాణా ప్రాంతంలో ఎక్సైజు ఎరియర్స్ పేర మీద గీత కార్మిక కుటుంబాల ఆస్తుల వేలం వేస్తూవున్న ప్రభుత్వ విధానమును చర్చించుటకు గాను.

2 తెలంగాణా ప్రాంతంలో సహకార గీత పారిశ్రామిక సంఘాల నెలకొల్పుటలో చూపుతూవున్న జాప్యం గురించి చర్చించుటకు గాను.

3 గీత పారిశ్రామిక సహకార సంఘాల నిర్మాణం ఇష్టంలేని భూస్వాములు చెట్ల రిజర్వేషను అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నప్పటికి రిజర్వేషను హక్కును రద్దుపరచక పోవటం గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Rs. 100

ఎ. ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం సంపూర్ణంగ అపజయమొందినప్పటికి నిషేధాన్ని ఎత్తివేయక పోవటం గురించి చర్చించుటకు గాను.

బి అపజయమొందిన మద్యనిషేధాన్ని తెలంగాణ ప్రాంతంలో విస్తరింపజేయాలన్న ప్రభుత్వ తప్పుడు ప్రయత్నాన్ని చర్చించుటకు గాను.

సి. మద్యనిషేధ చట్ట ప్రయోగం ద్వారా 15 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆంధ్ర ప్రాంతంలో కోల్పోయి అదనపు పన్నుల వేయ ప్రయత్నిస్తున్న ప్రభుత్వ విధానమును చర్చించుటకు గాను.

Mr. Speaker —Cut motions moved.

Sri P Parvath Reddy —I beg to move.

To reduce the allotment of Rs 1,07,09,000 for Excise Department by Rs 100

1. తెలంగాణాలో మద్యపానం అబ్కారి-హర్రాజు పద్ధతి రద్దుగావించి గీత కార్మికులకు సహకార సంఘాలకు అన్ని గ్రామాదులు యిచ్చే యేర్పాట్లు గావించినందులకు చర్చించుటకు గాను.

2 ఆంధ్ర ప్రాంతములో నిషేధం రద్దుగావించి గీత కార్మికులకు పని కల్పించనందులకు చర్చించుటకు గాను

Mr. Speaker —Cut motions moved.

* శ్రీ బి ధర్మభిక్షం (నల్గొండ) —అధ్యక్షా, మంత్రిగారు చర్చను ప్రారంభిస్తూ భారతదేశము మత్తుపదార్థాలకు వ్యతిరేకమయిన సంప్రదాయాలను కలిగివున్నదని, కాబట్టి దానిని రద్దుచేయడము ఉచితంగాదని మనవిచేశారు. ఈ విషయములో ఎవ్వరికి వ్యతిరేకతలేదు మంత్రిగారు మరొక విషయము చెప్పారు. హిందువులు, ముస్లిములు, బౌద్ధులు త్రాగడానికి ఇష్టపడరు వారి మతాచారాలలో నిషేదించారు అని చెప్పారు క్రిష్టియానిటీకూడ మత్తు పదార్థాలను అంగీకరించదు క్రిష్టియానిటీని స్వీకరించిన వారి సంఖ్య ప్రపంచములో ఎక్కువగా వుంది. ప్రపంచములో ఎవ్వరూ కూడ మత్తు పదార్థాలను ఉపయోగించాలని కోరడములేదు కాని దీనిని ఎప్పుడు అమలులో పెట్టాలి అన్నపుడు గాంధీగారి నాయకత్వాన National congress తీర్మానాలు చేసినది మద్యనిషేధాన్ని అమలులో పెట్టాలని తీర్మానాలు చేసినది అని 1920 నాటి సంగతి మంత్రిగారు చెప్పారు. అదే సందర్భాన గాంధిగారి వాక్యాలలోనే మన మంత్రిగారి బడ్జెటు డిమాండులో ఇలా వుంది "If the unhappy Minister wipes out the revenue, he must starve education since the existing plan has no new sources of replacing the revenue" ఇది అసలు వున్న పరిస్థితి. ఇది పెద్ద important factor కాదని ఎవ్వరూ అనలేరు. తుడిచిపెట్టుకొని పోదాము అనిఅనుకొంటే సాధ్యమయేటట్లుగా కనుపించడంలేదు మన ఆర్థిక పరిస్థితులు మన ఇష్టమువచ్చి నట్లుగా మార్చుకొనేదానికి వీలుగాలేవు. 1954 లో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన బడ్జెటు చూస్తే 41 01 కోట్లరూపాయల ఆదాయము వచ్చినది. 1957-58 లో 45 కోట్ల వరకు ఆదాయము వున్నది. వీటన్నింటిని చూస్తే రెండవ ప్రణాళికలో 200 కోట్లు ఖర్చు పెట్టడానికి ఉపయోగించుకొన్నాము అన్నమాట. Finance Commission report ప్రకారము మన రాష్ట్రము 49 కోట్ల 25 లక్షలు ఖర్చు పెట్టుకోవలసిన అవసరమున్నది. ఈ అంకెమరచి పోయేదానికి వీలులేదు Sale tax వల్ల మన రాష్ట్రానికి 68 కోట్ల రూపాయల ఆదాయము వస్తున్నది. మూడవ పద్దుగావున్న excise నుంచి 41 కోట్లు వస్తున్నది. కాబట్టి దీనిని అంతసునాయాసముగా తీసివేసేదానికి లేదు. Industries Irrigation, Agriculture, Electricity ఈ నాలుగు, అయిదింటికంటె ఈ excise వల్ల ఆదాయము ఎక్కువగా వస్తున్నది. అటువంటి దాని విషయములో ఆలోచనలో వున్నది అని మంత్రిగారు అన్నారు. ఇదివరకే ఆలోచన చేసి తేల్చుకొనవలసిన విషయము ఇది. ప్రజలలో ఒకరకమయిన confusion ను create చేయడము సరియైనది కాదని చెపుతున్నాను మనము పెట్టే ఖర్చుచూస్తే చాలావుంది. ఆంధ్రలో వసూలు అవుతున్న డబ్బు 1955 సంవత్సరములో రు. 9 లక్షలు. రు. 38 లక్షలు ఖర్చు పెట్టారు. మన అంచనా ప్రకారము 1962-63లో రు. 16 లక్షలు వస్తాయి. రు. 41 లక్షలు ఖర్చు పెట్టుకొంటాము అని వుంది. అది

మానాలు వేసి వసూలుచేసిన డబ్బు ఈ విధముగా ఖర్చు చేస్తున్నారు తప్ప దీనివల్ల ఆంధ్రలో వున్న sources ను ఉపయోగించుకొనేదానికి చూడడము లేదు. 1933లో మద్రాసులో prohibition ప్రవేశ పెట్టబడినది ఆంధ్రలో 1947 లో ప్రవేశ పెట్టబడినది. ఆంధ్రలో ప్రవేశపెట్టినపుడు లెక్కకు చూస్తే 5 కోట్ల రూపాయలు వున్నట్లు కనుపిస్తోంది ఈ పాటికి ఇంకొక 4, 5 కోట్లు పెరిగివుండేది. ఈ మద్య నిషేధము వల్ల 15 కోట్ల రూపాయలు కోల్పోతున్నాము అన్నమాట మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టకపోతే రెండవ ప్రణాళికలో 150 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుకొనేదానికి వీలుండేది. కేంద్ర ప్రభుత్వము దగ్గర తెచ్చుకొన్న అప్పు తీర్చివేయడానికి ఉపయోగించేది మిగిలిన డబ్బు నాగార్జునసాగర్ ప్రాజక్టుకు ఉపయోగించుకొనే వారము. దీనిని అమలుపెట్టడములో మనము అన్నిదేశాల కన్న మిన్న అందుచేత పెద్దగా ప్రయత్నము చేయవలసిన బాధ్యత మనమీద వుంది, ఆదర్శముగా వుండాలి అని అంటున్నారు. కాంగ్రెసు ప్రభుత్వ ఆధ్వర్యాన 1954 లో రామమూర్తి కమిటీ నియమించబడినది. 1951 లో మధ్య ప్రదేశ్ లో విచారణ కమిటీని వేశారు. 1920 లో కాంగ్రెసు పార్టీ చేసిన తీర్మానాల అనంతరమే, 1933 లో Executive Congress Committee చేసిన సలహాల అనంతరమే ఈ రెండు కమిటీలు స్పష్టముగా తేల్చినవి.

(Sri K Punnaiah in the Chair)

ఈ విధమైన మద్యనిషేధము మనకు ఆచరణయోగ్యము కాదు. దీనిని అమలులో పెట్టలేము. దీనిని తీసివేసి ఆ sources ను ఉపయోగించుకొనే మార్గము తప్ప మరొకటి లేదు అని స్పష్టముగా చెప్పారు. నాదగ్గర detailed cuttings వున్నవి. రామమూర్తి కమిటీ చేసిన ఒక సూచన చదివి వినిపిస్తాను. "The results of prohibition in Andhra have been found by us to be similar to those in the several countries of the west which have tried prohibition and abandoned it. Human nature in Andhra is no better and no worse than in the West".

అంతేగాక రామమూర్తి కమిటీవారు మరొక విషయంకూడా చెప్పారు.

"Toddy is completely non-injurious Its alcoholic content is low and it has food value There is widespread demand in the villages for toddy When toddy is allowed the demand for arrack will decrease to an appreciable extent The number of people who drink arrack is roughly estimated as a fourth of the total drinkers and may be put at 2 lakhs in Andhra State."

వారు తమ రిపోర్టులో టాడిలో ఆల్కహాల్ 8 పాయింట్స్ కంటే ఎక్కువ వుండదన్నారు దానిని ఆధారం చేసుకొనే టాడిని ఉపయోగిస్తున్నారు. అది ప్రమాదకరంగా లేదు, దానినివదిలేస్తే పనికిరాని మత్తుపదార్థాలుద్వారా ప్రమాద పరిస్థితులు ఏర్పడుతాయని చెప్పటం జరిగింది. అమెరికాలో ప్రొహిబిషన్ ప్రవేశపెట్టే ప్రయత్నం ఇప్పటినుండే కాదు, ఎప్పుడో 1846 వ సంవత్సరంలోనే ప్రారంభమైనది. వారు ఆనాడే యాక్టు చేశారు. చివరకు ఒక కమీషన్ కు ప్రొహిబిషన్ ను ప్రత్యేకించి అప్పగించారు. వారు 1933 వ సంవత్సరంలో ఒక

నిర్ణయానికి వచ్చి దీనిని అమలుపెట్టటం సాధ్యంకాదని రిపీల్ చేశారు. అలాచేసి 3.2 పర్సెంటు అల్కహాల్ కలిగిన పదార్థాలకు మనం అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు. అట్లాగే ఇంగ్లండులో 1932 వ సంవత్సరంలో రిపీల్ చేశారు. నార్వేలో 1919 వ సంవత్సరంలో తీసుకువచ్చారు. 7 సంవత్సరాల పిదప రిపీల్ చేశారు. కెనడాలో 1930లో చేశారు. యు ఎస్.ఎస్.ఆర్.లో ఏడు సంవత్సరాలు ప్రయత్నం చేసి వదులుకొన్నారు ఇలాంటి ప్రపంచ అనుభవాలు మనముందు వున్నాయి. ఆ ప్రయత్నాలలో ఎవరు జయం పొందగల్గారో అప్పారావుగారు చెబితే బాగుంటుంది ఎక్కడాకూడా ఆచరణలో అమలుజరగటంలేదు ప్రొహిబిషన్ వున్నప్పటికి అది ఆచరణలో సాధ్యం కాదు కాని దాని ప్రభావం ప్రజలమీద పడుతుంది, ప్రజలు బాధలకు గురి అవుతారు, శిక్షలకు గురి అవుతారు, ఆర్థికంగా నష్టపడతారు అని స్పష్టమవుతుందితప్ప వేరే ప్రయోజనం వుండదు అఫెన్సెస్ గురించి ఏమైనా చెప్పారేమోనని ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు అంతా చూశానుకాని కన్పించలేదు గవర్నమెంటు దానిని దాచిపెట్ట లనుకొంటున్నట్లు కన్పిస్తున్నది. 1946—47 సంవత్సరంలో ప్రొహిబిషన్ కేసుల సంఖ్య 3,674 అయితే క్రమేణా అవి 52-53 కు 51,292 వరకు పెరిగాయి 58-59 కి ఆ సంఖ్య 1,97,000 వరకూ పెరిగాయి. కాని ఈ కేసులవల్ల వసూలుచేసిన ఫైన్ ఎంతో ప్రభుత్వం తమ లెక్కలలో చూపటంలేదు అమెరికాలో 7 5 లక్షలమందిని ఈ ప్రొహిబిషన్ క్రింద అరెస్టు చేశారు. 7 5 మిలియన్ డాలర్స్‌ను ఫైన్స్‌గా వసూలు చేశారు. 205 మిలియన్ డాలర్స్‌వరకు వారి ఆస్తులను జప్తు చేయించి ప్రభుత్వ ఖజానాను నింపారు కాని మన ఎసంబ్లిలో ఎంతమందికి ఫైన్స్ వేశారన్నా, ఎంత వేశారన్నా, ఎన్ని రకాలుగా అఫెన్సెస్ వున్నాయన్నా అవేవీ చెప్పరు. అందువల్ల ఆ పరిస్థితి ఏదో ప్రమాదానికి దారి తీస్తుందేమోనని అనిపిస్తున్నది. మన మంత్రిగారు 'లా' సరిగాలేదు, ఇంకా గట్టిగా అమలు జరిగేటట్లు చూడాలని చెప్పారు. ఏ లా ఎలా చేసినా పేదవారే ఫైనులు చెల్లించేది అని రామమూర్తి కమిటీలో స్పష్టంగా చెప్పబడింది ప్రొహిబిషన్ విషయంలో లాను ఎమెండ్ చేసిఅయినా స్ట్రిక్ట్‌గా అమలుజరుపుతామంటే ఎక్కువగా జనాన్ని జైళ్లలో పెట్టటం, వారి ఆస్తులను జప్తు చేయించటం, గ్రూపు రాజకీయాలలో లేనివారిపై నేరాలు నెట్టివేయటంతప్ప మరొకటి లేదు. అందువల్ల అనవసరంగా డబ్బును పోలీసువారికి, ప్రొహిబిషన్ డిపార్టుమెంటుకు ఖర్చుపెట్టేబదులు ఆ ఖర్చుపెట్టదలచుకొన్న డబ్బును ప్రచారానికి, మోరల్ డెవలప్‌మెంట్‌కు వినియోగిస్తే దానికి ప్రతిపక్షం సహకరించటానికి సిద్ధంగా వుంటుందని మనవిచేస్తున్నాను. అందరకూ ఎంప్లాయ్‌మెంట్ కలుగచేయటానికి ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పథకాలు వేస్తున్నది అని మంత్రిగారు చెప్పారు. ఈ కోఆపరేటివ్ సొసైటీలలో 79 వేల మంది మెంబర్స్‌గా వున్నారు. 500 కోఆపరేటివ్ సొసైటీలు వున్నాయి. వారు గీసే చెట్లు 35 వేలవరకూ వున్నాయి. అంటే మనిషికి రెండు చెట్లుకూడా రావు మరి ఎంప్లాయిమెంట్ వారందరకూ ఎలా కల్పిస్తారో తెలియదు. వారంత ఎట్లా బ్రతుకుతున్నారన్న విషయమే ఆలోచించలేదు.

Plan అంటే unemployment గా ఉన్న జనానికి employment ఇచ్చేదిగా ఉండాలి. అంటే క్రొత్త sources పెంచాలి, industries పెంచాలి, ఇటువంటి పథకాలు ఉండాలి ఈ unemployment సంఖ్య ఇదివరకు ఇతర వృత్తులలో పెరుగుతున్నప్పటికి, ఈ గీత కార్మికుల విషయంలో ఉన్న వృత్తిని కూడా పోగొట్టి, 35 లక్షల మంది ఆంధ్ర దేశములో unemployed గా కూర్చున్నారు వాళ్లకు employment ఇచ్చేటటువంటి పథకం దీంట్లో ఏమీ లేదు. రెండవది prohibition ను తెలంగాణాకు కూడా extend చేయాలని ప్రయత్నం చేస్తున్నారు దానివల్ల ఇక్కడ 25 లక్షలు మందికి unemployment వచ్చే పరిస్థితి ఉన్నది కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వము serious గా ఆలోచించవలసిన అవసరం ఉన్నది ఈ నాయకులు నీరా సొసైటీలవల్ల లాభము లేదు రెండవది Tappers Co-operative Socities విషయం ఉన్నది ఈ 12 జిల్లాలలో ఇవి ఒక వెయ్యి ఉన్నాయని ఈ statement లో చెప్పారు. సుమారు 5,550 shops తెలంగాణాలో ఉన్నాయని మంత్రిగారు ఒప్పుకొన్నారు 3, 4 సంవత్సరాలకు ఒక వెయ్యి ఇస్తే, మిగతా అయిదువేల shops ఎన్ని సంవత్సరాలకు ఇస్తారో నాకు తోచడంలేదు ఎందువల్లనంటే individual societies ఏర్పడితే form అయినాయో, అవి ఒక రూపాయి కూడా బాకీలేకుండా ప్రభుత్వము ఖజానాలో కడుతున్నారు ఈ రకంగా వారు default కాకుండా ఉంటున్నారు ఉదాహరణకు, లక్షాధికారులు జిల్లాలలో contract పెట్టుకొని group societies నడుపుతున్నారు వాటిని దృష్టిలో పెట్టుకోకుండా, గ్రామాలలో ఉన్న అయిదువేల shops కు Co-operative Societies sanction చేయవలెనని నేను విజ్ఞప్తి చేస్తున్నాను అయితే renewal కు 20 తారీఖు వరకు time పెంచారని Rule 74 క్రింద ఇచ్చిన నోటీసుకు సమాధానంగా చెప్పారు 20 వ తారీఖు అంటే, 16 వ తేదీ order విడుదల చేశారు, అంటే నాలుగు రోజులలో వాళ్లు renewal చేసుకోవాలంటే అది సాధ్యం అయ్యే పనికాదు అందువల్ల ఆగస్టు నెలాంతము వరకు పొడిగిస్తే old societies renewal చేసే అవకాశాలు ఉంటాయని మనవిచేస్తున్నాను ఇక arrears విషయంలో 1957 లో హైదరాబాదు ప్రభుత్వపు కాలమునాటి అప్పులను (బకాయీలను) హైదరాబాదు ప్రభుత్వము 7 లక్షల వరకు మాఫ్ చేయాలని నిర్ణయం చేసింది. దానిని పురస్కరించుకొని ఆ ఏడులక్షల రూపాయలు మాఫీ చేశామని చెప్పుతున్నారన్న మాట 1947-48 లో, political disterbunces ఉన్నటువంటి రోజులలో షాపులు మూయబడినాయని హైదరాబాదు ప్రభుత్వపు బడ్జెట్ స్టేట్‌మెంట్‌లో అంగీకరించింది. అప్పుడు షాపులు పూర్తిగా మూయవేయబడినాయి, అటువంటి పరిస్థితులలో ఆ బకాయీలను పూర్తిగా మాఫీ చేయకుండా, ఇప్పుడు వసూలు చేయడానికి పూనుకొంటున్నారు. ఇప్పుడు వాళ్ల ఇళ్లు జప్తు చేస్తున్నారు. ఇప్పటికే వాళ్ల బకాయీలు గందరగోళంగా ఉన్నాయి వాటికి ఎన్నో conditions పెట్టారు, ఆయిదు కిస్తులలో ఇస్తే ఇంత ఇవ్వాలని, మూడు కిస్తులలో ఇస్తే ఇంత ఇవ్వాలని, penalties అన్నీ లెక్కవేసి collect చేయాలని చూస్తున్నారన్నమాట ఇదివరకు ప్రభుత్వము వాటిని మాఫీచేయాలని అంగీకరించి

నటువంటి వాటిని ఇప్పుడు వసూలు చేస్తున్నారు. ఇప్పటికి ఇవన్నీ write off చేసి, వసూలుచేస్తే ప్రభుత్వానికేమైనా డబ్బు వస్తుంది గాని, ఇప్పుడు వాళ్లు భరించలేని అప్పులు చూపించి వాటినన్నిటిని ఇప్పుడే వసూలు చేస్తామంటే. వారు చెల్లించలేరు 1947-48 కు సంబంధించినవి కొన్ని refund కూడా చేసింది హైదరాబాదు ప్రభుత్వము అది పేద ప్రజానీకానికి తెలియక వాళ్లు తీసుకోలేదు. హైదరాబాదులో ఉండే లక్షాధికారులు మాత్రం refund చేయించు కొన్నారు. తిరిగి ఏడులక్షలు మాఫీ చేస్తున్నారు మళ్లీ వాళ్లే హాజరయ్యారు. ఎటుతిరిగి మిగిలింది ఈ పల్లె ప్రజలే గనుక, వాళ్లకు మాఫీలు ఇవ్వాలని నేను విజ్ఞప్తి చేస్తూ విరమించుకొంటున్నాను

*శ్రీ హిందీ నరసప్ప (కళ్యాణదుర్గ్) —అధ్యక్షా, మద్యనిషేధశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను ప్రభుత్వము మద్యపాన నిషేధము అమలు జరిపిన 3, 4 సంవత్సరములలోపలనే బీద ప్రజలు కొంత బాగుపడి, అపూటకు అపూటకు వస్తు ఉండకుండా తలి, చెంబు, సంసారానికి కావలసిన వస్తువులు ఆడవాళ్ల సొత్తులు కూడా సంపాదించుకొని ఒక రాశిగా, మర్యాదగా జీవించుచుండిరి కాని ఇప్పుడు చూస్తాము, ఆ తలి, చెంబులు ఎక్కడ పోయెనో, ఆ స్త్రీలయొక్క సొత్తులు ఎక్కడ పోయెనో, ఆడవాళ్ల చేతుల్లో గాజులుకూడా లేవంటె నమ్మండి, అధ్యక్షా నూటికి 1, 2 percent ఉన్నగీత పనివారికి పని పోతుందని గోలపెడితే. 75 percent ఉన్న బీద ప్రజానీకము ఈ మద్యపానము బకాసురికి ఆహుతి అయిపోయినారు. ఇది ప్రభుత్వము ఆలోచించ వలసిన విషయం అధ్యక్షా, మద్యపాన నిషేధచట్టము సఫలీకృతం కాలేదు ఎక్కడ చూచినా లంచగొండితనం మితిమీరిపోయింది. ప్రభుత్వానికి డబ్బు నష్టం అంటున్నారు ఇది సబబు కాదు ప్రభుత్వము యొక్క దుర్బలత్వానికి ఇది దారి తీస్తుందని నేను మనవి చేస్తున్నాను. గత పనివారి యొక్క వృత్తిని పురస్కరించుకొని ఈ మూడు విషయాలు మనవిచేస్తున్నాను. మానవుడు మానవునికి మద్యం తాపించి, మత్తెక్కించి, మైమరిపించి పంచమహాపాతకాలకు, సప్తవ్యసనాలకు, అరిషడ్వర్గాలకు దారితీసే ఈ దుర్వృత్తిని తమ వృత్తిగా స్వీకరించడం ఏమి ధర్మమో ఈ గీతపనివారు విశాలదృష్టితో ఆలోచించివలసిందిగా మనవి చేస్తున్నాను అధ్యక్షా, ఆఖరున గత రెండు పంచవర్ష ప్రణాళికలలో హరిజనుల, గిరిజనుల, వెనుకబడిన జాతులపురోభివృద్ధికి ప్రభుత్వము చేసిన కృషి ప్రశంసనీయం కాని, అనాదిగా తరతరాలుగా వెనుకబడిన అజ్ఞాన జాతుల ఆర్థిక దుస్థితిని, అనాగరికతను పారద్రోలవలెనను పూర్ణ సంకల్పము ప్రభుత్వమునకు కలదేని వెనుకబడిన జాతులపట్లగల అఖిలభారత రాజ్యాంగ చట్టములోని ఆదర్శాలను ఆచరణలో పెట్టవలెనను సంకల్పం గలదేని ఈ ప్రభుత్వము మద్యపాన నిషేధమును అమలు పెట్టవలెనని మనవి చేస్తున్నాను. మద్యపాన నిషేధము ప్రవేశపెట్టు అన్ని రాష్ట్రాలలోను దానివల్ల కలుగు ఆర్థిక లోటులో సగము భరించుటకు All India ప్రభుత్వము ఒప్పుకొంటున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వెనుకాడుట ధర్మము కాదని మనవి చేస్తున్నాను. ధీరులు సాహసోపేతులు అయిన ముఖ్యమంత్రిగారి మంత్రిత్వంలోనే ఈ మద్య

నిషేధము ప్రారంభమైనది. ఆంధ్రరాష్ట్రావతరణ సుసమయాన ముఖ్యమంత్రిగా ఉండి, ఆ తరువాత అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్ష పీఠమలంకరించి తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న రాజనీతిజ్ఞులు గనుక ఈ విషయంలో వారు చొరవ తీసుకొని మద్యపాన నిషేధమును ప్రవేశపెట్టి, దీనులు, క్షుధార్తులు, దరిద్రనారాయణులు అయిన వారిని ఉద్ధరిస్తారని ఆశిస్తున్నాను నవసమాజ నిర్మాణమునకుగాని, గ్రామస్వరాజ్య స్థాపనకుగాని ఈ మద్యనిషేధము సంజీవి వంటిదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) —అధ్యక్షా, ఈ Excise Demand పై చాలా పర్యాయములు ప్రభుత్వంవారు తప్పకుండా మేము ఈ prohibition ను ఉంచుతామని అనడము, opposition వారు కూడదు అనడం ఇదంతా మామూలు అయిపోయింది. ఈ arguments ఏమి చెప్పినా, ఇవి stale అయిపోతాయి Stale అయిపోయిన drinks త్రాగడానికి బాగుండవని experts చెప్పుతారు ఈ విషయంలో కూడా ఈ arguments చాలావరకు stale అయిపోతున్నాయి English లో ఒక సామెత ఉన్నది. "The remedy is worse than the disease" అని ఎక్కడైనా అది నిజమైనట్లయితే, వేరే విషయాలలో అది నిజమైనా కాకపోయినా, ఈ prohibition లో మాత్రము అది నిజమవుతున్నదని నిస్సందేహంగా యావన్మంది చెప్పవచ్చు అయితేనేమి! ప్రభుత్వానికి majority ఉండడంచేత దానిని ఒప్పుకోవడంలేదు. Prime Minister గారు చెప్పిన advice మంత్రిగారు చదివారు అందులో వారు "we must vary the procedures in the light of the experience" అని అన్నారు.

"It requires a careful consideration of the manner in which the prohibition law is worked and the way it is broken"

అది బాగా study చేయమనండి—"the way it is broken" ప్రధానమంత్రి గారు చెప్పినదానిలో ఒక వాక్యం quote చేశారు "Bombay has taken the lead in introducing the prohibition." ఢిల్లీకి చరిత్ర మద్రాసునుంచి వెళ్లినట్లులేదు.

"Madras was the first among provinces to make a beginning in the direction of prohibition"

మంత్రిగారు చెప్పినది సరైనదని చెబుతూ ప్రధానమంత్రిగారు చెప్పినది — 'vary the procedures" అని చెప్పినది మనం చేస్తే బాగుంటుంది. ఢిల్లీలో నడుస్తున్నదికూడ కాంగ్రెసు ప్రభుత్వమే. Prohibition ఉండాలని అక్కడ కూడ చాల పట్టుదల ఉన్నది. ఢిల్లీలో ఉన్న ఏర్పాటు ప్రకారం మన రాష్ట్రంలో కూడ చేస్తే దేశంలో ఉన్న ఆందోళన కొంత తగ్గటానికి అవకాశం ఉంటుంది. Prohibition నడుస్తున్నదని సంతృప్తి ఉంటుంది, కావలసిన వారికి లభ్యం అవుతుంది. జీవ్వా సంతుష్టి ఉంటుంది. ఢిల్లీలో బాగుంటే మన రాష్ట్రంలో కూడ తప్పకుండ బాగుంటుంది. ఢిల్లీలో మంగళవారం prohibition ఉంటుంది. మిగిలిన వారం రోజులు Bars లోకి పోయి త్రాగవచ్చును. కొనుక్కొని ఇంటికి పట్టుకుపోవచ్చును అనవసరంగా, దొంగ సర్టిఫికేట్సుకోసం మనుషులు పరుగెత్తనక్కరలేదు; దొంగ reasons యిచ్చి దొంగ సర్టిఫికేట్సు

సంపాదించ నక్కరలేదు, దొంగతనంగా కొనుక్కోనుటకు లంచాలు యివ్వనక్కర లేదు ఈ అక్రమాలు, బాధలుపోతే నైతిక ప్రమాణం హెచ్చు అవటానికి వీలుంటుంది త్రాగటంకంటె, లంచగొండులు అవటం మరి ప్రమాదకరం, లంచగొండులయితే మిగతా జీవితం అంతా కలుషితం అవుతుంది కాబట్టి ప్రధానమంత్రిగారి సలహాపుచ్చుకొని ఢిల్లిలో ఉన్నట్లు మనరాష్ట్రంలో కూడ అమలు జరపాలని మనవిచేస్తున్నాను.

Prohibition cases లో prosecutions మరీ indiscriminate గా చేస్తున్నారు బీదవారిని, కూలికోసం కుండ నెత్తిమీద పెట్టుకువెళ్లుతున్న వారిని ఆడవారిని, త్రాగుడుతో ప్రమేయం లేనివారిని prosecute చేసి పది, పదిహేను, రూపాయలు జరిమానా వేస్తున్నారు. అయితే ఆ జరిమానా వారికొంకమూల విప్పివారు యివ్వటంలేదు చూద్దామని నేను ఒక మేజిస్ట్రేటు కోర్టుకు వెళ్లిచూశాను కోర్టు వరండాలో ఒక ఆసామీ ఉంటాడు ఆరోజున జరిమానాలు విధించిన వారందరికి అయినే 10,20,30, రూపాయాలు తీసి వెంటనే లోపలికి పంపిస్తుంటాడు నేను చూశాను ఏనాటి కానాటి జీవనభృతికోసం కుండలు మోసేవారిని లా ప్రకారం నేరం అవవచ్చును - అటువంటి వారిమీద కేసులు మానివేస్తే కొంతవరకు కరప్షన్ తగ్గటానికి వీలుంటుంది, త్రాగిన వారిని punish చేస్తున్నాను అంటే త్రాగి వీధులలో అల్లరిచేస్తున్న వారిని పట్టుకొని శిక్షిస్తే బాగుంటుంది గాని నోరు వాసన వేసిందని, ఆ కాన్‌స్టేబుల్‌ను డబ్బు కావలిస్తే అటువెళ్లేమనిషిని పట్టుకొని డాక్టరువద్దకు రమ్మంటాడు ఈలోగా అతనివద్ద 0-8-0 లు ఉంటే కేసు కాంపౌండ్ అవుతుంది నోరు, కల్లు తాగినా వాసవేస్తుంది, యాపిల్ తిన్నా వాసనవేస్తుంది కొన్ని కొన్ని సెంట్సువాడితే సరిగా ఆల్కహాల్ వాసవేస్తుంది, త్రాగాడని పట్టు కోవచ్చును. అటువంటివి జరగకుండ త్రాగి అల్లరిచేస్తే వారిని పట్టుకొని శిక్షించుటకు అధికారం యివ్వండి ప్రొహిబిషన్ ideological ఉంది కాబట్టి అలాగే ఉంచండి. ఢిల్లీలో మోస్తరు procedure vary చేసి చేస్తే బాగుంటుంది "Pilot scheme in kistna" అని మంత్రిగారు వ్రాశారు. వివరాలు చెప్పలేదు. నేను అనుకొనటం — ఈమధ్య ఒక మీటింగ్ పెట్టారు నన్నుకూడ పిలిచారు. ప్రొహిబిషన్ రద్దుచేయముగాని, నాకుఏదైనా ఉద్దేశంఉంటే చెప్పమని అడిగారు. 1937 లో మొదట ప్రొహిబిషన్ ఒక ఉద్దేశంతో పెట్టాము మనదేశంలో ప్రొహిబిషన్ తప్పక జయప్రదం అవుతుందని కాంగ్రెసులో ఉండిన మాకు గట్టి నమ్మకం ఉండినది అయితే ఈ ప్రొహిబిషన్ అమలు జరిపేటప్పుడు అది మామూలు సర్వీసెస్‌కు వప్పజెప్పకుండ అందులో సంపూర్ణంగా నమ్మకంఉన్న వారిని, అదివరకు పికెటింగ్‌చేసి దెబ్బలుతిని, జైలుకు వెళ్లివచ్చిన కాంగ్రెసు వారిని, ప్రొహిబిషన్ గట్టిగా కావాలనే వారికి తీసుకువచ్చి separate services క్రింద, మామూలు సర్వీసెస్‌తో సంబంధం లేకుండ చేసి వప్పజెప్పితే కొంతవరకు అమలు జరుగుతుందని ఉద్దేశంతో ఆరోజులలో ఉన్నాము అదే మొన్న నేను చెప్పినప్పుడు కూడ, సర్వీసెస్ separate చేసి వారికి entrust చేయాలని చెప్పారు రాష్ట్రంఅంతటా పని చేయుటకు అలాంటి కాంగ్రెసు వాదులు, ప్రొహిబిషన్ మీద నమ్మకం వున్న ఉద్యోగస్థులు ఉంటారా అని

అనవచ్చును. రాష్ట్రంఅంతటా చాలకపోవచ్చును అయితే మొదట pilot schemes క్రింద చేస్తే బాగుంటుందని ఒక అభిప్రాయానికి వచ్చారు సంపూర్ణంగా నమ్మకం ఉండే సర్వోదయ వర్కర్సును, ఆఫీసుల్లోకూడ దీనియందు నమ్మకం ఉన్న వున్నవారిని తీసుకొని separate చేసి pilot scheme క్రింద ఒక ఏరియా వప్పజెప్పితే బాగుంటుందని నేను మనవిచేశాను. "Association" అని ఇందులో వ్రాశారు. ఏ ప్రపోజల్ వెళ్లినా ఉద్యోగస్థులకు ఇబ్బందిగా ఉంటుంది "working a pilot scheme to associate voluntary agencies" ఎప్పుడయితే association అని పెట్టారో అప్పుడు అది జయప్రదం కాదని జోస్యం చెప్పగలను నమ్మకం లేనివారికి నమ్మకం ఉన్నవారిని కలిపితే ఎప్పుడూ జయప్రదం కాదు. మంత్రిగారికి ఈ స్కీములో నమ్మకం కుదిరినట్లున్నది కుదిరితే బాగా work out చేసి ఒక ఏరియా—తాలూకా గాని, ఫిర్కాగాని యివ్వండి Services separate చేసి సంపూర్ణంగా నమ్మకం ఉన్నవారికి ఇవ్వండి దొరకకపోతే సర్వోదయవారు ఇస్తామంటున్నారు—తీసుకోండి అధికార హోదా, జీతము యివ్వండి ఉన్నవారితో స్కీము నడపండి అని చెబుతున్నాను Separate Scheme క్రింద చేయమన్నదానికి ఉద్యోగస్థులు "association" అని ఒక మార్పు పెట్టారు. అది జయప్రదంగా జరగదని మంత్రి గారికి మనవిచేస్తున్నాను. ధైర్యంగా ఒక భాగంగా—సర్వోదయ వర్కర్సును, సంపూర్ణంగా నమ్మకం ఉన్నవారిని separate గా ఒక cadre చేసి వారి చేత నడిపించేయత్నం చేయాలని మనవిచేస్తున్నాను

నీరా విషయంలో వారికి ఒక వృత్తి చూపించాలనీ ఆందోళన ఉన్నది మొట్టమొదట నీరా సొసైటీలు ఏర్పాటు చేసినప్పుడు ప్రతి నీరా అసోసియేషన్‌కు sugar centrifugal link చేయాలని ఆ రోజుల్లో అనుకున్నాము తీసిన నీరాలో నూటికి 10, 15, వంతులు త్రాగటం కోసం యిచ్చి వెంటనే మిగతా నీరాను పంచదార క్రింద మార్చుటకు తీసుకోవాలి. Sugar making unit తాలూకు మనుష్యులు వెళ్లి నీరా collect చేసుకోవాలి కుండలతో తెచ్చి సొసయిటీకి యివ్వటం కాకుండ, సొసయిటీ మనుషులు ఉదయమే 8, 9, గంటలకు వెళ్లి వసూలు చేయాలి. నీరా అసోసియేషన్‌కు 500, లేక 1 వెయ్యి తాటిచెట్లకంటె హెచ్చుగా యిస్తే నష్టం అవుతుంది. ఈ సుగర్ సెంట్రిఫ్యూగల్స్ చాలా చిన్న యూనిట్స్ గా ఉంటాయి. ఒక్కొక్క యూనిట్‌కు ఇవ్వబడిన చెట్లు వెయ్యికి దాటినట్లయితే వీళ్లువెళ్లి కలెక్టింగ్ ఏజన్సీని ఏర్పాటుచేసుకోవటం కష్టమవుతుంది. నీరా సొసైటీలు తీసిన నీరాలో పది, పదిహేనువంతుల నీరా కావలసినవారికి పంచిపెట్టినప్పటికీ, మిగిలింది వెంటనే సుగర్ మేకింగ్ యూనిట్‌కు తీసుకువెళ్లినట్లయితే, అక్కడ సుగర్ తయారుచేయటానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు వారు చిన్నచిన్న సెంట్రిఫ్యూగల్స్ తయారు చేశారు. అక్కడ తయారు చేయబడిన పంచదార—అది సుగర్ కేన్‌తో వచ్చిన పంచదారో, తాటితోవచ్చిన పంచదారోకూడ పోల్చుకోవటం కష్టం అవుతుంది. జాగరీ ఒక్కదానికే మేము తాటిపన్ను మానివేశామంటున్నారు జాగరీ తయారుచేయటం ఖరీదయి

పోతున్నది అందువల్లనే ప్యాక్టరీకంపెనీవారు అది చేయటం మానివేశారు. వారు మొట్టమొదట యీ కల్లులోంచి జాగరీచేసి, జాగరీలోంచి పంచదార చేస్తూ ఉండేవారు అట్లా చేసినందువల్ల నష్టమేర్పడి—అవి తయారుచేయటం వారు మానుకొన్నారు కాని, ఇప్పుడు మన విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డువారు యీ స్మాల్ సెంట్రిఫ్యూగల్స్ కనిపెట్టారు. గవర్నమెంట్ ముందుగా ఆర్డర్ చేసి, తీసుకొంటామని హామీ ఇస్తే—కావలసినన్ని సెంట్రిఫ్యూగల్స్ వారు తయారుచేస్తారు సెంట్రిఫ్యూగల్స్ సుగర్ సొసైటీస్ ఫారమ్‌చేయండి. వెయ్యి చెట్లకు ఒక్కొక్క సెంట్రిఫ్యూగల్ ఏర్పాటుచేస్తే, కొంతవరకు అవి సవ్యంగా నడవటానికి అవకాశం ఉంటుంది ఏ ఆదర్శంతో మొదట అవి పెట్టబడ్డాయో, అదే ఆదర్శంతో చివరిదాకా నడిపినట్లయితే అవి జయప్రదం అవుతాయి. ఆవిధంగా సవ్యంగా నడిపించే వారు రాష్ట్రమంతటా ఉండాలి. కనీసం ఒక జిల్లాలో అయినా సవ్యంగా నడిపించేటటువంటివారు—అంతమంది మనకు ఉన్నారా అన్నది అనుమానస్పదమైన విషయము కాబట్టి ఒక సెపరేట్ యూనిట్ ఏర్పాటుచేసి ఆ ప్రాంతంలో అయినా సరిగా జరిపినట్లయితే మా అందరికి సంతోషమే కాని ఇప్పుడున్న పద్ధతులపై, ఇప్పుడున్న పరిస్థితులలో, ప్రొహిబిషన్ ఎడల నమ్మకంలేని ఉద్యోగస్థులు, ఇంకా అనేకమంది పెద్దలు ఉన్నటువంటి సమయంలో ప్రొహిబిషన్ విజయవంతం చేస్తామనిచెబితే ప్రతివారు మనలనుచూసి నవ్వుతున్నారు. లా అంతా హాస్యాస్పదం అయిపోయింది. దీని వల్ల లంచగొండితనం పెరిగింది అందుకనే నేను నా ఉపన్యాసం ప్రారంభిస్తూనే (ది రెమిడీ ఈజ్ వర్స్ దేన్ ది డిసీజ్) అన్నాను నేను చెప్పినట్లు యీ కొత్త దృక్పథంతో ప్రభుత్వం కొన్ని పైలట్‌స్కీమ్సు నడిపించండి వాటిని జయప్రదం చేయించండి తప్పకుండా మా ఆశీర్వాదాలు యీ ప్రభుత్వానికి ఉంటాయని మనవిచేస్తున్నాను. నేను మాట్లాడుతున్న దానినిబట్టి మేము ప్రొహిబిషన్‌ను సపోర్టు చేస్తున్నామని ఉద్దేశపడవద్దు. ఇప్పుడున్న సెటప్‌బట్టి అది విజయవంతం అవటానికి అవకాశం లేదు. ప్రొహిబిషన్ విజయవంతం అయ్యేటట్లు సెటప్ ఏర్పాటు చేయటం దుస్సాధ్యం. అందువల్ల ప్రొహిబిషన్‌ను తప్పకుండా కాన్సిల్ చేయాలనేది మా అభిప్రాయము కాని సెలక్టడ్ ఏరియాస్‌లో ఆ విధంగా చేసినట్లయితే, అది జయప్రదం అయితే. ఇతరచోట్లకు విస్తృతపర్చటానికి అవకాశం ఉంటుంది. అది జయప్రదం అయితే మా అందరికి సంతోషమే.

శ్రీ వి రామారావు (చెవెళ్ల)—అధ్యక్షా, ఎక్సైజ్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన డిమాండ్‌ను నేను బలపరుస్తున్నాను మద్యపానమునకు సంబంధించిన సాధకబాధకాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనుకొంటున్నాను. మద్యపానము మనదేశానికి రాచపుండువంటిది. ఇది నిషేధిస్తేగాని పేద ప్రజల ఆర్థిక పరిస్థితి బాగుపడదు. మద్యపాన నిషేధము ఉండాలనేది ప్రతిపక్షం వారియొక్క అభిప్రాయము అయిఉన్నది కాని మన రెవిన్యూ అధికము కావాలనే ఉద్దేశ్యంతో వారు మద్యపాననిషేధము వ్యతిరేకిస్తున్నారు. హరిజన, గిరిజన, వెనుకబడినజనులు మొత్తం జనాభాలో 80 శాతం ఉన్నారు. వారు

త్రాగినఎడల వచ్చు ఆదాయమునా మనము కోరేది?—అని ప్రతిపక్ష సభ్యులను అడుగుతున్నాను. ఆ విధముగా వచ్చు ఆదాయముకూడ మనము కోరదగిన ఆదాయమేనా అని అడుగతున్నాను ఈ ప్రభుత్వము మూడుకోట్ల చిల్లర రూపాయలు ఆ ప్రజల సోషల్ వెల్ ఫేర్ కొరకు ఖర్చు పెడుతున్నది వారు త్రాగుడుమాని, సంపాదించిన డబ్బుఅంతా వారిచేతిలో ఉండినట్లయితే ఆ జాతి అభివృద్ధికి ప్రభుత్వసహాయమే అనవసరమని నా అభిప్రాయము పెళ్లిళ్లకు, పేరంటాళ్లకు, పండగలకు, పబ్బాలకు కల్లుసారా త్రాగకుండా ఏ కార్యక్రమాలు జరగవు కల్లుసారా త్రాగని కార్యక్రమమే వారికి లేదు ఈ కల్లుసారా కొరకు పేదప్రజలు, హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన జాతులవారు ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నారు. సింగరేణీకాలరీస్‌లో 75 వేలమంది పనిచేస్తున్నారు. వారంతా త్రాగుటకు ఎంతో ఖర్చుపెడుతున్నారు. మునిసిపాలిటీస్‌లో వేలాది వర్కర్స్ ఉన్నారు. వారందరూ-ఇంటిల్లపాడిజనం కష్టపడి సంపాదించిన డబ్బుఅంతా త్రాగుడుక్రింద ఖర్చయిపోతున్నది. మన హిందూమతం, క్రైస్తవ మతం, మహమ్మదీయమతం మద్యపానాన్ని నిషేధించినవని మన మంత్రిగారు తెలియజేశారు మనచుట్టుప్రక్కల రాష్ట్రాలలోకూడ మద్యపాననిషేధం చేసినారు. నేను "ప్రొహిబిషన్ ఇన్ ఇండియా" అను పుస్తకంలోంచి కొన్ని వాక్యాలు చదవాలని అనుకొంటున్నాను—

"BEGINING OF PROHIBITION IN INDIA— From the days of the first Satyagraha movement by Mahatma Gandhi in 1921, prohibition has been one of the main items of the Congress movement in the country. The Article 47 of the Indian Constitution has laid down as a Directive Principle of State Policy that "State shall endeavour to bring about prohibition of the consumption except for medicinal purposes, of intoxicating drinks and drugs which are injurious to health" In 1937, when popular ministries came into power in majority of provinces the experiments in prohibition were then first carried out Comprehensive legislation was passed in five provinces, i. e. Madras, C P. and Berar, Bihar, Orissa and N W F P between 1937 and 1939 With the withdrawal of popular ministries in 1939, the movement received a setback The New Constitution of India again gave a fresh life to this movement in 1950"

బీహార్, జమ్ము-కాశ్మీర్ తప్ప, మిగతా రాష్ట్రాలలో ప్రొహిబిషన్ పెట్టటం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రాంతంలో ప్రొహిబిషన్ అమలు పరుస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఇంకా ప్రొహిబిషన్ అమలు జరపలేదు. తెలంగాణా ప్రాంతంలో కూడ తప్పకుండా ప్రొహిబిషన్ అమలుజరపవలసిఉంది. ఇంకా ఏమి వ్రాయబడిఉన్నదంటే-- "PRESENT STATE OF PROHIBITION IN INDIA— All the States of India excepting Bihar, Jammu and Kashmir and West Bengal have taken various measures for the complete, partial or gradual prohibition within their territorics The details are given here— ప్రొహిబిషన్ ఎంక్వయిరీ కమిటీ రిపోర్టులో యీ విధంగా చెప్పబడింది. "PROHIBITION ENQUIRY COMMITTEE'S REPORT— Prohibition Enquiry Committee was appointed by the

Planning Commission 1954 under the chairmanship of Mr Sriman Narayan

The Report of the Committee was out on October 25, 1955 Its main recommendations are as follows —

1 The prohibition should become law throughout India by April 1, 1958

2 Central Committee should be constituted to review the progress of prohibition

The report of the committee was considered by the Central and State Governments and was broadly approved by the National Development Council in 1956 By a resolution, Lok Sabha on March 31, 1956 affirmed that prohibition be regarded an integral part of the Second Plan and recommanded the formation of a programme to bring about nationwide prohibition speedily and effectively

PROGRAMME AND POLICY— The programme formulated by the Planning Commission in this respect is as follows— (1) Each State is left to fix a target date and to formulate its policy in accordance with local conditions and circumstances; (2) in determining the country's prohibition policy, enforcement measures, public opinion and provision for alternative recreations should be the decisive factor. The commission has, however, recommended the adoption of following measures—discontinuance of advertisements and other inducements, stoppage of drinking in public premises, setting up of technical committees to draw up phased programmes, etc etc "
ఢిల్లీలో ఏ మోస్తరుగా ఉన్నదో అదే మోస్తరులో మన రాష్ట్రంలో కూడ experiment కొరకు తీసుకుంటే బాగుంటుంది అని మన opposition నాయకుడు కూడ చెప్పినారు కేవలం ప్రభుత్వం మీద ఆధారపడినంతమాత్రాన యిది implement కాదు. దీనికి ప్రజలయొక్క సహకారం కూడ కావాలి సర్వోదయ సమితి వారు, యింకాకొంత మంది త్రాగని వాళ్ళు కూడ మన రాష్ట్రంలో ఉన్నారు ఇప్పుడు మన రాజ్యంలో పంచాయిత సమితి కూడ స్థాపింపబడ్డది. పంచాయితీ సమితి మొదలు కొని పార్లమెంట్ వరకు దీనికి జవాబు దారీ యిచ్చినట్లయితే officials, non-officials, అంతా కలిసి దీనిని ఒక social propoganda క్రిందకు తీసుకున్నట్లయితే యిది బాగుపడడానికి, implement కావడానికి మార్గం ఉన్నది

ఇటి ఒంద్ కాగానే illicit drinks అనేవి cottage industries గా Andhra లో prohibited జాగాలో start అయినాయని అంటున్నారు. అయితే అక్కడ ప్రభుత్వం యొక్క administration సరైన మార్గంలో లేదని మన అందరికి బాగాతెలుసు పోలీసు డిపార్టుమెంటు లంచాలు తీసుకుంటూ open గా అమ్ముతున్నారన్నమాట ఈ illicit drinks అంటే గవర్నమెంటు జవాబుదారి తీసుకొనడం లేదు గవర్నమెంటుతో ఈ పని అవడంలేదు. అందు కొరకు సర్వోదయ సమితి మొదలైన social organisations అన్నీ కలిసి ఈ

Prohibition ను అమలు పరిచి, త్రాగుడును మాన్పించినట్లయితే మన దేశానికి గొప్ప పేరు ప్రతిష్ఠ ఉంటుందనుకుంటాను మొత్తానికి మద్యపానం తప్పక పోవలసి ఉంది.

1 32 P M

The House then adjourned to meet again at 4 P M

The House reassembled at Four of the Clock.

(Mr Deputy Speaker in the chair)

GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES BILL, 1962

**The Minister for Finance (Sri K Brahmananda Reddy)* —Sir, I beg to move

"That the Andhra Pradesh Co-operative Societies Bill, 1962 be read a first time"

Mr Deputy Speaker —Motion moved

Sri K. Brahmananda Reddy -I am grateful, Sir, to the Chair and Members of this House for enabling me to bring forward this Bill during the current session I do not want to take much of the time of the House, Sir, now because I will be later making a motion for referring it to a Joint Select Committee consisting of 32 members, 24 from this House and 8 from the other House But I do wish to briefly tell the hon Members some of the salient features in this Bill apart from a short introduction

The hon Members are aware that since Independence the co-operative movement has been witnessing a period of spectacular progress and many-sided development The result has been that the progress has far out-stripped the continuing usefulness of the existing enactments on the subject. The latest trends and phases of the movement are thus not covered by the existing legislation Government of India fully alive to this newly arisen situation, provided for the basic- re thinking of the problems posed, by constituting a Committee on co-operative policy and legislation Added to this the recommendations of the All India Rural Credit Survey Committeeand the ncessity for their immediate implementation underlined the importance of the summing up of the position by the Committee This resulted in drafting of a Model Bill, and the general enunciation of the basic principles of co-operative policy, administration and legislation in the country.

Here in Andhra Pradesh, the urgency was further stressed by the fact of the existence of two enactments, the Madras Co-operative Societies Act and the Hyderabad Co-operative Societies Act, applicable separately to the two areas of the State Assimilation and adaptation of both the enactments and evolving of a common legislation was

statutorily required under section 120 of the States Reorganisation Act. Detailed consideration of this issue, however, revealed that the differences in many of the provisions of both the enactments were of such a basic nature that adaptation and assimilation was impossible. Hence it was decided to introduce broad and comprehensive legislation applicable to the entire State on the subject. Advantage was also taken to take full and adequate note of the steps taken at the national level and comparison in detail was also made with the provisions of the Model Bill prepared by the Central Committee. Local non-official opinion was obtained and consultation was done by calling for a report of the Andhra Pradesh State Co-operative Advisory Council. The detailed recommendations of the body have been duly and fully considered before finalising this Bill.

So much for the need for the legislation at the State level and formulation of general policy at the national level. Passing to a broad consideration of the particular provisions of the Bill, at the outset I would like to point out, that the substantive law which the present enactment intends to lay down should ordinarily lay down broad principles and the necessary authority for guidance, regulation and audit. It will be agreed that there should be enough scope and ambit left both for the bye-laws made by the societies themselves and for the rules to be made under this Act, for the day to day working of the movement. I would also like to point out that it is neither possible, nor it is my intention to dilate at length on even some of the important provisions of the proposed enactment, except for a broad and passing reference to some of the crucial and important clauses of the Bill.

To bring the legislation on co-operation in line with the latest multi-sided development of the movement, specially in the sphere of its credit activities, detailed provisions have been included for the State aid to and State partnership in Cooperative Societies on the lines recommended by the All India Rural Credit Survey Committee. It is hoped that more and more State aid and State partner ship in co-operative societies will greatly strengthen the movement and provide the necessary finance to the societies to enable them to expand both the extent and scope of their credit activities.

Along with the fillip to the growth of the movement provided by more active and more state participation in co-operation, provisions have been made in the Bill for the creation of Village Rural Credit Societies with limited liabilities, in order that the present provision of these societies being constituted only on unlimited liability may not act as a damper to the growth, in the numbers of such societies merely on account of any possible fear of the unlimited liability. Under the contemplated legislation, there is left the free choice in the formation of Rural Credit Societies either on limited or on unlimited liability basis. In order also to make the movement free and unfettered and in order to enable any and every one desirous of participating in it to do so without any let or hindrance, provision has been made for an appeal against any improper and unauthorised refusal of admission into and expulsion of members by co-operative societies. Similarly an overt attempt has been made to do away with possibilities of delay in the registration of societies by

specific provision for prescribing a time limit under the rules for the completion of the registration of a society

As the hon Members are aware, another of the prevalent complaints is the alleged delay in the sanctioning of loans This is sought to be remedied by the proposed simplification of procedure for the sanctioning of loans A provision is made in the Act to create a charge by a mere declaration by the member raising a loan from the society that such and such of his landed properties shall be subject to such a charge and by doing away with the otherwise cumbersome formalities of a mortgage

As a part of the scheme to bring in every form of credit under the purview of a single enactment, all provisions hitherto separately found in the Land Mortgage Banks Act, have been included in the integrated Bill, which make the enactment cover all the three well known forms of credit-short, medium and long term

I now pass on to yet another important and widely discussed feature of the movement i e, the elections to managing committees In this connection I need hardly stress on the predominance of election disputes and the spate of allegations and counter-allegations of improper conduct of elections to the managing committees of the hon. Members are already too well aware of these complaints and counter-complaints This unfortunate feature of the movement has greatly impeded its growth and has done much to tarnish its fair name and reputation In the proposed legislation an attempt, and a very important one has been made to put an end to such disputes, as far as practicable This is sought to be done by empowering the Registrar and making him responsible for the proper conduct of the elections to the Managing Committees In order to ensure further that this onerous task is discharged by the official agency, in a fair and impartial manner, the final decision on electon disputes has been left to the Tribunals, to be manned by judicial personnel It is fervently hoped that by the adaptation of this procedure, we may be able to put an end to such complaints which have greatly hampered the movement

At present, in respect of appeals, revision and review, a good quantum of power vests in the Registrar, even in respect of money-claims, arbitration etc In the proposed enactment, Tribunals manned by judicial officers are proposed with substantial powers to pass final orders in all such matters This definitely marks a big step forward in freeing the movement from the administrative and executive control.

Last but not least, in the contemplated legislation steps have been taken to safeguard the interests of the employees of the Societies by a specific provision through the establishment of provident funds by the cooperative societies and the protection of the interests of the employees by making a specific provision against the provident funds becoming part of the assests of the Societies

Now, Sir, I have briefly referred to some of the important changes in the proposed Bill. I do not want to further consume the time of the

House I am expecting hon Members who are conversant with this movement to participate in the debate and give as many suggestions as they would like to and further as I have already submitted this is being referred to a Select Committee and at the Select Committee stage also things can be discussed in detail and necessary amendments made in the Select Committee also I am hoping with the co-operation of the members of the Select Committee, to bring forward the Select Committee's report also by November so that we can make this an Act before the end of this year Thank you sir

శ్రీ ఎ వెంకటేశ్వరరావు — అధ్యక్షా, ఈ integrated Bill యొక్క salient features మంత్రిగారు చెప్పారు. ఆంధ్ర తెలంగాణా ఏరియాలలో వేరు వేరుగా రెండు చట్టాలుండేవి, వాటిలో ఎక్కువ తేడాలేమీలేవు, integrated Bill అన్ని subjects మీద తెస్తున్నారు, అట్లాగే Co-operation మీద కూడ integrated Bill తెస్తే బాగుంటుందనే ఉద్దేశంతో తెచ్చారు. రోజురోజుకూ Co-operative movement అభివృద్ధి అవుతోంది, వివిధ రంగాలలో యీ సహకార ఉద్యమాన్ని extend చేసి చక్కగా నడిపించుకోడానికి యీ integrated Bill తెచ్చామని, అవి ఒక ప్రధానాంశంగా వారి speech లో చెప్పారు. ఈ బిల్లులో కొన్ని మంచి provisions వున్నాయి. ఇదివరకు చట్టంలలో మెంబరు అడ్మిషను కాని సందర్భంలో appeal చేసుకోడానికి అవకాశంలేదు, కాని యీ బిల్లు ద్వారా అట్టి అవకాశం యివ్వడం జరిగిందనికూడా వారు చెప్పారు. క్రిందటి చట్టాలు చూస్తే, యిందులో ప్రధానమైన మార్పులు తెచ్చినమాట నిజమే కాని, యింకా కొన్ని ప్రధాన అంశాలలో లోపాలున్నట్లు కనుపిస్తోంది. ఈ బిల్లు ఉద్దేశాలు ఏలా వున్నా, provisions చూచినట్లయితే 'Model Co-operative Bill' అని రాజాగారు ప్రకటించిన దాని రూపంలోనే వుంది. ఇది, దానినుంచి కాపీచేసినట్లున్నది అయితే, కాపీచేయడం తప్పు అనికాదు. కాని, గత 4–5 సంవత్సరాలనుంచీ, Co-operative movement progress అవుతున్నకొద్దీ వచ్చిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఆ Model Co-operative Bill లో కూడ కొన్ని మార్పులు అవసరం ఉండెను ఆమార్పులులేనందుకు చింతించవలసి వస్తోంది Model Co-operative Bill definition లో Committee గురించి వున్నది. Committee means the governing committee of a Society by whatever name it is called, to which the management of the affairs of the society is entrusted. ఈ definition చాలా vage గా వున్నట్లున్నది. ఈ బిల్లులో రెండువిధాలైన కమిటీలు envisage అవుతున్నాయి ఒకటి general body ఎన్నుకొన్నది. రెండవది, ప్రభుత్వం nominate చేసినవి. అటువంటప్పుడు యీ కమిటీ elected committee యా, లేక ప్రభుత్వం nominate చేసిన కమిటీయా? ప్రభుత్వం ఏర్పాటుచేసె person గాని, persons గాని వున్నట్లా, లేనట్లాఅనేది స్పష్టంగాలేదు. కాబట్టి మంత్రిగారు ఏ ఉద్దేశంతో యీవిధంగా చేశారో చెప్పాలని కోరుతున్నాను. ఇది one man's legislation గా కనబడుతోంది. The Registrar is all powerful either to register the society or to audit the society or to liquidate the society, Co-operative movement

వృద్ధి కావాలనుకుంటే కాస్తో, కూస్తో democratic element వుండాలి. Governing body కి గాని కమిటీకిగాని, కొన్నివిధులను సక్రమంగా నెరవేర్చడానికి అధికారాలు యివ్వవలసి వుండెను కమిటీ పవర్సు ఏమిటో, general body పవర్సు ఏమిటో, ఏ సందర్భంలో ఎట్లా ఉపయోగిస్తారో యీ బిల్లులో నిర్వచింపబడలేదు దీనికి రూల్సురాబోతున్నాయనో, లేక సొసైటీకి బైలాలు వుంటాయనో చెప్పవచ్చు. కాని Act లో లేనివిషయాలు Rules లో వచ్చినా, Rules లో లేనివిషయాలు బై-లాస్‌లో వచ్చినా Act యొక్క provision కు విరుద్ధం అవుతుంది కమిటీ నిర్వహించే విధులు, general bodyకి వుండేహక్కులు విధులు యిందులో పొందుపరచవలసియున్నది అదిచేయలేదు మంత్రిగారు యిప్పుడైనా యీ విషయం ఆలోచించాలని మనవిచేస్తున్నాను రిజిస్టరు చేసే అధికారం రిజిస్ట్రారుకే వుంటుంది దానినెవ్వరూ dispute చేయరు కొన్ని conditions పెట్టారు. అవికూడా అవసరమే కాని ఒక condition చూస్తే మాత్రం భయంకలుగుతోంది "(e) That such society complies with the requirements of sound business and has a good prospect of success in its business" ఇటువంటి provision వుంచడం అవసరమే కాని రిజిస్ట్రేషన్ సందర్భంలో దానినిదృష్టిలో పెట్టుకుంటే కొన్ని ఇబ్బందులుండవచ్చు. At the very inception of the organisation of the society it may not be possible to judge whether such society will comply with the requirements of sound business and has a good prospect of success గ్రామాలలో రకరకాల disputes వస్తాయి. ఒక గ్రామంలో రెండు సొసైటీలు రావడానికి అవకాశాలున్నాయి ఏసొసైటీకి ప్రాధాన్యత యిస్తారంటే— Registrar is the final authority. రిజిస్ట్రేషన్‌కొరకు పదిమంది కనీసం మెంబర్లు ఉంటే చాలును అందుకు సంబంధించిన required share capital ఉంటే చాలును. Byelaws ఉంటే చాలును అటువంటప్పుడు రిజిస్టర్ చేస్తారు Suppose the Registrar thinks that it has not satisfied the conditions as laid down under Section 7 of this Bill, then he will refuse registration of the society అయితే ఆరకంగా అతనిని satisfy చేయాలంటే ఈ సందర్భంలో కష్టం. సొసైటీ నడుస్తూ share capital సంపాదించుకుని deposits సంపాదించుకుని ఆదాయం సంపాదించుకుంటే సొసైటీ soundness, prospects of success ఉందా లేదా అనేది judge చేయడానికి అవకాశం ఉంటుంది ఈ సందర్భంలో అవకాశం ఉండదు. ధనవంతులు ఎవరయితే share capital ను ఎక్కువగా ప్రోగుచేయగలుగుతారో, అధికారం కొరకు ఎక్కువ మందిని సేకరించగలుగుతారో అటువంటివారికే ఉపయోగపడుతుంది, ఇది చాలా ప్రమాదకరంగా ఉంటుందని మా భయం. రిజిస్ట్రేషన్ అయిన తదుపరి promoters అందరూ కలిసి ఎన్నికలు జరుపుతుంటారు ఆ బోర్డు కాలపరిమితి మూడునెలలు, లేక రిజిస్ట్రారు నియమించిన ప్రకారంగా ఎంత period అంటే అంత period, అలాగే జనరల్‌బాడీ వచ్చి మరల క్రొత్త ఎన్నికలు అయేవరకు—ఏది తక్కువ అయితే అది అని నిర్వచించబడింది దురదృష్టం—రిజిస్ట్రార్‌గారు ఎంత period ఏర్పాటు చేస్తారో, మూడునెలలుకే ప్రమాదం అవుతుంది అనుకుంటే ఎక్కువ చేస్తారనే అనుమానానికి హేతువు ఉంది.

రిజిస్ట్రారుకు ఇష్టమయితే time ఇంకా పొడిగించడం, ఎన్నికలు జరుపకపోవడం, ఆ రకంగా delaying tactics కు ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను. ఎన్నికలు జరపడానికి కమిటీకి ఏమీ అధికారాలు లేవు. జనరల్ బాడీని పిలవాలంటే కమిటీ పిలువవచ్చు మానేజింగ్ కమిటీ లేక రిజిస్ట్రారు లేక financing bank లేక federal society పిలువవచ్చును. రకరకాలు ఇచ్చారు. కమిటీ జనరల్ బాడీని పిలిస్తే ఆ జనరల్ బాడీలో ఎన్నికలు జరపడానికి అధికారంలేదు. కమిటీకి ఎన్నికలు నిమిత్తమే జనరల్ బాడీని పిలిచే హక్కు లేకుండా చేశారు ఎన్నికలకు జనరల్ బాడీని పిలిచే అధికారం కేవలం రిజిస్ట్రారుకే ఉన్నది ఆయన తలచుకుంటే పిలువవచ్చును ఎన్నికలు జరుపవచ్చును కమిటీ లేదనే నిర్ణయానికి వచ్చి ఆ కమిటీ స్థానే గవర్నమెంటు పైపునుంచి రెండవ కమిటీని నియామకం చేయడం, person లేక persons ముగ్గురికంటె ఎక్కువ మంది ఉండకూడదని ఏర్పాటు చేయడం జరిగింది సహకార సంఘాలకు నామకహా ఎన్నికలు జరపడం అట్లా జరిపిన తరువాత మరల రిజిస్ట్రారుతానే అధికారాలు స్వీకరించి ఆ ఎన్నికలను నామకహా చేసే అవకాశాలు ఈ బిల్లులో ఉన్నాయి ఈ విషయాలు చాలా దీర్ఘంగా ఆలోచించాలి ఇటువంటివి ఉంటే సహకార సంఘాలు బాగా ముందుకు నడవడానికి అవకాశం ఉండదు అందుకే ఇట్లా వ్రాశారు —
"29 (5) Notwithstanding anything in sub-section (1), the committee shall not have but the Registrar or any person authorised by him in this behalf shall have the power to call a general meeting for the purpose of conducting election of members of the committee. The Registrar or the person so authorised shall preside at such meeting, but shall not be entitled to vote." It is not possible అంటే ఏమిటి? అంత vague గా వదిలిపెడితే ఎట్లా? "29 (7) (i) If there is no committee and in the opinion of the Registrar it is not possible to call a general meeting for the purpose of conducting election of members of the committee, the Registrar may appoint a person or persons to manage the affairs of the society for a period not exceeding six months and he may, from time to time, extend—He may say due to rains, it is not possible, he may say due to other engagements, it is not possible he may say for the personal convenience, it is not possible, ఆవిధంగా వదలిపెడితే పైన promoters ఎన్నికలు జరుపుకోవచ్చును మూడునెలలు అని ఆపైన కొంత కాలపరిమితి పొడిగించవచ్చునని రిజిస్ట్రారుకు అధికారం ఏర్పాటు చేస్తే దానిద్వారా అంతా nullify అవుతుంది. రిజిస్ట్రారు ఏమి అధికారం ఇచ్చారంటే ఏ కమిటీ అయితే వస్తుందో దాని existence six months He will extend the time from six months to two years. అయితే ఆ కమిటీ elected bode స్థానే ఎన్నికలు జరుపకుండా రెండు సంవత్సరాల వరకు carry on చేసుకుంటూ రావచ్చును రెండవ సందర్భంలో supersede అయినప్పుడు నాలుగు సంవత్సరాలవరకు కూడా పొడిగించుకుంటూ వస్తాడు. ఎన్నికలు జరిపితే ఎప్పుడు? అధికారాలు ఏమిటి? జనరల్ బాడీకి వుండే అధికారాలు ఏమిటి? అంతా one man's legislation అవుతుంది అలాంటపుడు democratic institutions flurish అయే అవకాశాలు ఈ బిల్లుద్వారా రావని చెప్పకతప్పదు.

ఉన్న మంచి feature ఏమిటంటే- State contribu''on ఉంటుంది State participation in the societies ఉంటుంది ఒకరీతిగా ధనరూపంగాను ఇతరత్రాను సొసైటీలుeconomic viabilityసంపాదించడానికి ప్రభుత్వం ఇస్తున్నమాట వాస్తవం ప్రభుత్వం తను ఇచ్చే share capital, డబ్బు సక్రమంగా ఉపయోగపడుతోందో లేదో చూచుకోవడానికి తన యొక్క ప్రతినిధులను Managing Committeeలో ఉంచడం అవసరమే. కాని నామినేటెడ్ మెంబర్ల అధికారాలు ఎంతవరకు అన్నది ప్రధానమైన అంశము పదివేల రూపాయల సొసైటీ ఉంటే ప్రభుత్వం అందులో ముగ్గురు, లేక, one third members of the Board-పదితక్కువయితే అది- అంటే సామాన్యంగా ఇద్దరు, ముగ్గురు రావడానికి అవకాశం ఉంది, వారికి కూడా వోటు చేసే అధికారం ఇందులో ఇచ్చారు ఒక గ్రామములోని సొసైటీ ఏదో రాజకీయ పక్షం చేతిలోనో ప్రతిపక్షాలు చేతిలోనో ఉంటే, ఏ రకంగా జిల్లా పరిషత్తులలో నామినేషన్ ద్వారా ప్రతిపక్షాల మెజార్టీ తగ్గించడానికి అవకాశం ఇచ్చిందో, అదేరకంగా నామినేషన్ ద్వారా జనరల్ బాడీ confidance ఉన్న బోర్డును తీసివేయడానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వం నామినేట్ చేస్తే చేయవచ్చునుకాని వారికి వోటుచేసే అధికారం ఇవ్వకూడదు. ప్రభుత్వ డబ్బును share capital ఇతరత్రా వచ్చే ఆదాయాన్ని మంచి పనుల కొరకు ఉపయోగపడేటట్లు సలహా ఇవ్వడం, వారి సలహాలు పాటించని పక్షంలో గవర్నమెంటుకు రిజిస్ట్రారుకు తెలపడం- ఈ పరిస్థితులలో ఉంటేనే చాలా బాగుంటుంది బోర్డులో ఏ ఎనిమిది మందో ఉంటారు అందులో ఇద్దరో ముగ్గురో నామినేట్ చేసినవారుంటే- ఏ 5 మందికో మెజార్టీవుంటే అందులో factions వుంటే వాటికి తోడ్పాటు అవుతుందని చెప్పకతప్పదు ఎవరిని నామినేట్ చేసేది? Person or persons అంటే ఎవరు? "Where does he live? Whether he has got any interest in the society, whether he is a Government official or whether he is a non-official", ఈ రకంగా ఏదీ definite గా లేదు Any person can be nominated, whether it is from among the Members of the society or whether outside the society ఈ రకంగా vague గా పెట్టడం సహకారోద్యమానికి ఏ రకంగాను సక్రమంగా ఉపయోగపడదని చెప్పకతప్పదు నామినేషన్లు చేసినా వారికి వోటింగు హక్కు యిచ్చి local polities చేరి స్వప్రయోజనాలకు ఉపయోగించుకునేటట్లు వారిని ఉంచడం మంచిదికాదు వారికి అటువంటి అధికారాలు ఇవ్వడం మంచిదికాదు Supersession కు యిందులో కొన్ని సెక్షన్లుపొందుపరచారు. సూపర్‌సెషనే కాకుండా Winding up కు ఒక chapter ఉన్నది. ఏ inspection లోనో, ఆడిటు సందర్భంలోనో లోపాలువస్తేవాటిని పురస్కరించుకొని రిజిస్ట్రేషను క్యాన్సిల్ చేయడమో సొసైటీని రద్దుచేయడంఉంది. రెండోవైపున సూపర్‌సీడ్ చేసే అధికారంయిచ్చారు మాడల్ కోఆపరేషన్ బిల్లులో యింకోరకంగా ఉన్నది. అదికూడా చదివివినిపిస్తాను

"If, in the opinion of the Registrar, the Committee is not functioning properly or wilfully disobeys or wilfully fails to comply with any

awful order or direction issued by the Registrar under this Act, or the rules, he may, after giving the Committee an opportunity of making its representations, by order supersede the committee from a spefified date; and appoint either a person (hereinafter referred to as the special Officer) or a committee of two or more persons (herein after referred to as the managing committee) to manage the affairs of the society for a period not exceeding two years specified in the order which period, may, at the discretion of the Registrar, be extended from time to time, so however, that the aggregate period shall not exceed four years "
దీనిలోనే మిగతా రెండు భాగాలవరకు ఉండవచ్చు, "Wilfully disobeys or wilfully fails to comply" అని ఉంటేమంచిదిగాని "is not functioning properly" అనడం it is so wide that it covers everything Trained personnel లేక రిజిస్టర్లుసరిగా maintain చేయలేకపోయారనుకోండి. లేక లెక్కలుండవచ్చు వాటిని పురస్కరించుకొని కూడా రద్దుచేయడానికి అవకాశాలున్నాయి. ఇది పాతచట్టాలలోఉన్నదే సహకారోద్యమం పెరిగినకొద్దీ రిజిస్ట్రారులమీద అన్నివైపుల నుంచి pressures పడుతున్న సందర్భంలో "not functioning properly" అనే పదాలను interpret చేసేసందర్భంలో చిక్కులువస్తాయి "Not functioning properey" అంటే యీ సందర్భములలో అనుకోవాలని కనీసం ఉండకపోతే ఏ లెక్కలు తప్పువల్లనో సొసైటీలను రద్దుచేయడానికి అధికార పార్టీకి ఉపయోగ పడుతుంది గాని వేరేవిధముగా కాదని చెప్పకతప్పదు. రిజిస్ట్రారుకు యిన్ని అధికారాలు యిచ్చినప్పుడు సొసైటీ భయోత్పాతంలో నడుస్తున్నదని, ఎప్పుడు ఏరకంగా జరుగుతుందో సక్రమంగా జరగడానికి అవకాశాలు ఉన్నాయాలేవా అనే అనుమానానికి దారితీసే స్వరూపంలో యీ బిల్లులో కొన్ని provisions ఉన్నాయి. కాబట్టివాటిని తీసివేయాలనిమనవిచేస్తున్నాను. సెక్షను 74 క్రింద కొన్ని appeals యిచ్చారు. రెండోవైపు ట్రిబ్యునల్సు ఏర్పాటుచేశారు. ఏర్పాటుచేయడం మంచిదే. జుడీషియల్ ఆఫీసర్సును ఏర్పాటుచేయడం మంచిది. కొన్ని సందర్భాలలోనే వారికి అధికారాలు యిచ్చారు. అడ్మిషను నిరాకరించినప్పుడుగాని సూపర్‌సీడు చేసినప్పుడుగాని యీ రెండుమాత్రం చాల ప్రధానములు డిప్యూటీ రిజిస్ట్రారుకు ఏ సెక్షనులక్రింద అధికారాలు యిస్తారో తెలియదు రిజిస్ట్రారుకు అధికారం ఉంది ఎక్కడనో ఏమూలనో సభ్యునికి అడ్మిషను నిరాకరించినప్పుడు రిజిస్ట్రారు దగ్గరకువచ్చి అపీలుచేసుకోడం సాధ్యం కాదు. ట్రిబ్యునలుకి అపీలుచేసుకొనే సదుపాయం ఉంటే సబార్డినేటు జడ్జిజిల్లా అక్కడనేఉంటారుకనుక వారికి అధికారం యివ్వడం తప్పుకాదని నా అభిప్రాయం సూపర్‌సేడు చేసేసందర్భాలలో రిజిస్ట్రారుకంటె ట్రిబ్యునలుకు అపీలుచేసుకునే అధికారంయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఎందుకంటే సూపర్‌సీడు చేసే సందర్భంలో judicial pronouncements వస్తే న్యాయసమ్మతంగాఉంటుంది. Executive Authority యొక్క decision కి యిస్తే ఒకరకంగా న్యాయసమ్మతంగా ఉండకపోవచ్చునని గత అనుభవములో తెలిసినసంగతే. అదేకాకుండా రివ్యూ అండ్ రివిజన్ పవర్స్ కూడా యిచ్చారు. అది కూడా మంచిదే. యిదే సందర్భంలో గవర్నమెంటుకి extraordinary powers ఉంచుకొన్నారు. ఒక వైపున రిజిస్ట్రారును all powerfull చేసుకుంటూ రిజిస్ట్రారుకికొన్ని సందర్భా

లలో అప్పీళ్ళు, రివిజను అధికారాలు యిచ్చురుంటూ రెండో వేపు గవర్నమెంటు కూడా ప్రధానమైన పెద్ద అధికారాలను చేతిలో ఉంచుకున్నారు.

124 (1) "The Government may, by order, direct the Registrar to make an enquiry or to take appropriate proceedings under this Act in any case specified in the order, and the Registrar shall report to the Government in due course the result of the inquiry made or the proceedings taken by him "

(2) "In any case, in which a direction has been given under sub-section (1), the Government may, notwithstanding anything in this Act, call for and examine the record of the proceedings of the Registrar and pass such orders in the case as they may think fit

Provided that before passing any order under this sub-section, the person likely to be effected by such order shall be given an opportunity of making his representations "

అంటే యీ రకముగా రిజిస్ట్రారు అపీలు అథారిటీ కాని ఒక అపీలును వింటున్న సందర్భంలో వారు అపీలు వినాలని గవర్నమెంటుకి ఉద్దేశ్యం లేక పోతే ఫైలు తెప్పించుకుని తామే decide చేయవచ్చు. ఒకవైపు రిజిస్ట్రారుకు appellate powers యిచ్చినామని చెప్పుకుంటూ రెండో వేపు గవర్నమెంటు అధికారాలను గుంజుకుంటున్నదని చెప్పక తప్పదు. "Notwithstanding anything contained in this Act." అంటున్నారు.

On the one hand you say that the Registrar is the Appellate authority and on the other hand you say that the Government has got the powers to call for the records from the Registrar.

ఆ రకంగా ఉంటే అది democratic institution కు తగింది కాదు Smooth running of co-operative societies ను hamper చేస్తుంది కాని ఏ రకముగానూ ప్రోత్సాహం యివ్వదని చెప్పక తప్పదు ఇంకొక విషయం. రూల్సు చేస్తారు. ఏ సెక్షన్ల క్రింద చేయబోతున్నారు ? It is not clear whether the Government are going to make rules under all the powers of this Act. ఆ విధముగా లేకపోతే ఇబ్బందులకు గురి కావలసివస్తుంది.

"The Government may, for the whole or any part of the State and for any class of societies, make rules for carrying out all or any of the purposes of this Act "

ఇది vague గా ఉన్నదని చెప్పక తప్పదు ఎందుకంటే ఫలానా సెక్షన్సు క్రింద మేము రూల్సు చేయబోతున్నాం అని తెలియాలి

Because it should cover the whole of the Act, under each and every Act, the rules must be made

ఒకవేళ ఒకటి రెండు సెక్షన్సు సబార్డినేటు లెజిస్లేషనుకి యిచ్చినప్పటికీ అది యిక్కడికి వచ్చేటప్పటికి ఆక్టులో ఉన్న ప్రొవిజన్సుకి రూల్సులో ఉన్న ప్రొవి

జన్సుకి చాలా తేడాలు ఉంటాయి బైలాస్ ఏ రకంగా ఉండాలో చెప్పడం జరిగింది. ఇప్పుడు ఉన్న బైలాస్‌లో ఎన్నో రకాలుగా అనర్థకాలున్నాయి మంచి ప్రొవిజన్సు లేవు. By-laws mean the Registration by-laws for the time being in force and that means the Government are not going to create any model by-laws. మొడల్ బైలాస్‌ను ఆక్టులో యివ్వకుండా ఏరకంగా సొసైటీలకు అభివృద్ధి చేయగలుగుతాము? మోడల్ బైలాస్‌ను చేయడానికి అవకాశాలు ఉండాలి ఇప్పుడు ఉన్న మోడల్ బైలాస్‌ను మార్పులు చేసుకొనడానికి అవకాశం ఉండాలి సవరణ చేయడానికి కూడా సొసైటీకి అధికారం లేదు. సవరణ చేసినప్పుడు రిజిష్ట్రారు పర్మిషను కావాలి. పర్మిషను వచ్చిన తరువాతగాని జనరల్ బాడీ సమావేశంలో సవరణ చేయడానికి అవకాశం ఉండదు ప్రతి సెక్షను క్రింద అధికారాన్ని ప్రభుత్వం ఉంచుకోవడం మంచిది కాదు, ఇన్ని లోపాలుగల బిల్లును సెలెక్టు కమిటీలోనైనా మంత్రిగారు ఆలోచించి నేను చెప్పిన సూచనలకు అనుగుణంగా మార్పు చేస్తారని ఆశిస్తున్నాను. రెండవవైపున ఈ సభ్యులు తమవాటాను withdraw చేసుకొనడానికి ఎక్కడా provision లేదు Transfer చేసుకోవచ్చు By way of succession he can uphold that right కాని withdraw చేసుకొనడానికి అధికారము ఇందులో ఇవ్వలేదు. Rules లో ఇస్తారా? Act లో లేనప్పుడు rules లో ఏరకముగా వుంటుంది Inconsistant with the Act వుండడానికి వీలులేదు పాత Act లో with draw చేసుకొనడానికి అవకాశము వుంది మొదటి సంవత్సరము లేకున్నా తరువాత అవకాశము ఇచ్చారు Transfer చేసుకొన్న సందర్భాలలో with-draw చేసుకొనే అవకాశము కూడ వుండాలి. అటువంటి అవకాశము లేదు. ప్రభుత్వము ఈ సొసైటీలలో ఏరకముగా జోక్యము కల్గించుకొన్నదీ ఎన్ని సెంట్రల్ బ్యాంకులను supersede ను చేసినది నిదర్శనాలు వున్నవి. వరంగల్లు సెంట్రల్ బ్యాంకుకు ఏదో ఒక సందర్భములో ఎన్నికలు జరుగనంత మాత్రాన సామాన్యముగా extend చేయవలసిన time ను extend చేయకుండా సంవత్సరమువరకు special officer ను ఏర్పాటు చేయకుండా supersede చేశారు. కొత్తగా Co-operative Farming society లను ఏర్పాటు చేసుకోబోతున్నాము. Consumers Co-operative Society లను ఏర్పాటు చేసుకోబోతున్నాము. ఈ Act చాల flexible గా వుండాలి అన్ని అధికారాలు Registrar గారికి వుండకూడదు. కాబట్టి ఈ సూచనలన్నీ మనలో వుంచుకొని మార్పులు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు (వేంసూర్) —అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఇంత ఆలస్యము అయినప్పటికి మంత్రిగారియొక్క వాగ్దానము ప్రకారం బిల్లును ప్రవేశపెట్టినందుకు మొట్టమొదటిగా వారిని అభినందిస్తున్నాను. ఆంధ్ర, తెలంగాణా ఆక్టులు రెండూ force లో వుంకుటవల్ల ఎంతో బాధిగా వుంది. తెలంగాణా ఆక్టులో రైతుకు అప్పు కావాలన్నపుడు ఎన్నో నిర్బంధాలు వున్నవి. ఆంధ్ర ఆక్టులో ఈ నిర్బంధములేదు ఈ చట్టాలు రెండూ ఏకముకావాలని

చాలకాలమునుంచి ఎదురుచూస్తున్నాము కాబట్టి క్లాజువారీగా చర్చించకుండా ముఖ్యమైన విషయాలు మాత్రము సెలెక్టు కమిటీ సభ్యులదృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకొని రాదలచుకొన్నాను అధికారాలు Registrar కు వుండాలా, ఎవరికి వుండాలనే విషయములో సెలెక్టు కమిటీ ఏ రకముగా చేసుకొన్నప్పటికి ఒకటిమాత్రము దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను అప్పు కావలసిన రైతుకు అప్పు త్వరగా దొరికేటట్లు చూడండి Land Mortgage Banks కు పొరపాటున అప్పుకు వెడితే 6 మాసాలు, లేక సంవత్సరమయినా పడుతుంది. రైతులకు ప్రాణమువిసిగి అప్పుకు ప్రయత్నముచేయకుండా వుంటున్నారు. Credit Society లలో కూడ ఏవో title deeds, records, ఆ procedure అంతా అనుసరిస్తేనేగాని అప్పుదొరకదు అది ఇంకా సులభతరం చేయాలి ఎప్పుడో బ్రిటిష్‌వారి కాలములో తయారుచేసిన Acts'ను దృష్టిలో పెట్టుకొని ఈనాడు చేస్తే అభివృద్ధి సాధించలేము ఈనాడు Co-operative Department యొక్క ప్రాముఖ్యత ఎంతో వుంది, ఈ ప్రణాళికాయుగములో సకాలములో డబ్బును సమకూర్చి వ్యవసాయాభివృద్ధిచేసుకొనే అవకాశము కలుగచేయాలి సొసైటీలకు ఎన్నికల విషయములోను, సభ్యత్వము విషయములోను చాల నిబంధనలున్నవి కాని ఈ Act లోకొంత మెరుగ్గానే తీసుకొనివచ్చినట్లు కనిపిస్తోంది. Managing Body తలచుకొంటే ఎవరిని అయినాసరే సభ్యులుగా చేర్చుకోకుండా వుండే అధికారమువుంది Managing Body approve చేయకపోతే సభ్యులుగా చేరడానికి వీలులేదు ఆ రకమైన restrictions లేకుండా చూడాలి. ఎవరయినా సభ్యులుగా చేరాలనుకొంటే స్వేచ్ఛగా చేరడానికి అవకాశము కల్పించాలి Impartial election machinery దీనికి కూడ వుండాలి. ఈనాడు co-operative society లకు వున్న election machinery ని చూస్తే చాల farce గా వుంటుంది Minute book ఎవరి చేతుల్లో వుంటే వారిదే అధికారము. ఆయన minute book బయటపడవేయకపోతే జీవితకాలము ఆయనే ప్రెసిడెంటు అయిపోవచ్చు Managing body ఆయన చేతులలో వుంటుంది. రూల్సు అట్లా వున్నవి Registrar గారుగాని ఎవరూగాని ఏమీ చేయడానికి వీలులేదు కాబట్టి elections చాల fair గా జరిగేదానికి ఈ ఆక్టు ఉపకరించాలని మనవి చేస్తున్నాను కోఆపరేటివ్ సొసైటీలలోని, ఇతర బ్యాంకులలోగాని ఎవరు ఎంత ఎక్కువడబ్బు తింటే అంత గొప్పవారు అయిపోతున్నారు వారిమీద action తీసుకొనడానికి గాని, డబ్బు recovery చేయడానికిగాని అవకాశము లేదు. Registrar గారికి ఇతర విషయాలలో ఎన్ని అధికారాలు ఇచ్చినా recoveries చేసే విషయములో గాని, తప్పుచేసినవారిమీద తీవ్రమైన చర్య తీసుకొనడములోగాని ఎక్కువ అధికారాలిచ్చి అవి బాగా function అయ్యేటట్లు చూడాలి. Defaulters ను check చేయడానికి ఎక్కువ అవకాశాలుండాలి. డబ్బు తినివేసినప్పటికి ఈ శాసనము ఏమీ చేసే పరిస్థితులలో లేక సంవత్సరాల తరబడి కాలయాపన చేయడానికి అవకాశాలు కల్పిస్తున్నది. అట్లా కాకుండా చక్కగా చేయడానికి ప్రయత్నము చేయాలి. రైతులకు సౌకర్యాలు కలుగచేయాలి. ప్రభుత్వముయొక్క డబ్బును

వృథాగా అడిగినవారికి ఇచ్చివేయమని కాదు అర్హులైనవారికి తొందరగా దొరికేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) — అధ్యక్షా, ఈ బిల్లును సమగ్రముగా తెచ్చారని అంటున్నారు మాకు ఇవాళ ఇక్కడ అందజేశారు చదువుకొనడానికి అవకాశము లేకపోయినది. ఇద్దరు సభ్యులు మాట్లాడినారు Features ఏమైన statement of objects and reasons లో వుంటాయని అనుకొన్నాము కాని లేవు. మంత్రిగారు చెప్పారు ఇది Co-operative Society లకు powers ఇచ్చేదానికన్న Registrar యొక్క powers ను consolidate చేసుకొనేదాని కోసము చేసుకొన్న Act మోస్తరుగా కనుపిస్తున్నది ఇది మంత్రిగారు తప్పకుండా చదివే వుంటారు వారికి ఇది న్యాయముగా కనుపించి వుంటుంది. కాని democratic tradition వున్న ఈ రోజులలో ఎక్కువ అధికారాలు Registrar గారి చేతుల్లోకి అప్పచెప్పడము న్యాయముకాదు తరువాత Tribunal ను appoint చేశాము అని అన్నారు దానికి powers ఏమి ఇచ్చారో చెప్పలేదు. లెక్కకు ఇక్కడ 166 సెక్షన్సు వున్నవనకోండి అందులోని 3 సెక్షన్సులో Courts కు jurisdiction లేదని, దావాలు వేయకూడదని చెప్పారు సరియైనది 123 వ సెక్షను వున్నవి దానిలో 32 సెక్షన్లక్రింద rule making power తీసుకొన్నారు ఇంత wide rule making power తీసుకొన్న Act ఇంతవరకు ఎక్కడా ఏమీ లేదు. కొన్ని limits prescribe చేసి ఆ limits మధ్యన rules చేసుకోవాలని వ్రాసి వుంటుంది. ఉదాహరణకు మనవిచేస్తాను Tribunal అన్నారు ఏమి Tribunal. Long Act అచ్చు అయినప్పుడు contents అచ్చువేయాలని ఒక సంప్రదాయము వుంది కాని అచ్చు వేయలేదు. Tribunal jurisdiction ఏమి అనేది చదువుతూ వుంటే దొరికింది Such jurisdition may be prescribed Over such areas as may be prescribed అని అన్నారు అంతా as may be prescribed గానే వుంది Tribunal కు ఏ limits లో jurisdition వున్నది చెబితే బాగుంటుంది అని మనవిచేస్తున్నాను. అయితే రిజిష్ట్రారుకు పవర్స్ వచ్చిన చోట్ల స్పెసిఫిక్‌గా వ్రాసి వున్నాయి, ఫలానా ఫలానా దాని మీద రిజిష్ట్రార్ యొక్క పవర్స్ ఫైనల్‌గా వుంటాయి అని వ్రాయబడింది. వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు ఎలాగూ ట్రిబ్యునల్ అనే ఐడియాను అంగీకరించారు కాబట్టి,ఒక మంచి పనిచేశారు కాబట్టి మామూలుగా కోపరేటివ్ సొసైటీల ఇన్‌షియేటివ్ అంతా వారికి వదిలిపెట్టి అప్పీల్స్ అన్నీ ట్రిబ్యునల్‌కు చేసుకొంటే బాగుంటుంది కాని మధ్యన రిజిష్ట్రార్‌కు అనేక పవర్స్ వున్నాయి. దానిపై గవర్నమెంటుకు రివిజన్ పవర్స్ వున్నాయి ముఖ్యమైన విషయాలలో రిజిష్ట్రారుకు, గవర్నమెంటుకు పవర్స్ వున్నట్లయితే ట్రిబ్యునల్ నిరర్థకం అవుతుంది. అసలు కోపరేటివ్ సొసైటీలు మన దేశీయులందరు వ్యవహారాల్లు నడుపుకోలేరు అన్న రోజుల్లో 1912 వ సంవత్సరంలో బ్రిటిష్ గవర్నమెంటు చేసింది. అందుచేత నాలుగు సంగతులు నేర్పటానికి గవర్నమెంటు ఉద్యోగులు అంతా దానిలో వుంటే తప్ప వ్యవహారం బాగా నడవదు అన్న పద్ధతి పైన కోఆపరేటివ్ సొసైటీ యాక్టు

వ్రాసివుంది దానిని బట్టే మన రాష్ట్రాలలో కూడా కోపరేటివ్ యాక్టుు అన్నీ ఏర్పాటు చేసుకొన్నాము తిరిగి 1962వ సంవత్సరంలో కూడా అదేవిధంగా ప్రతిదీ రిజిష్ట్రారు రిజిష్ట్రార్ అని వ్రాయటం బాగాలేదు. మంత్రిగారు బాగా ఆలోచించి సెలక్టుకమిటి స్టేజిలో అయినా ఇన్‌షియేటివ్ అంతా కోపరేటివ్ సొసైటి మెంబర్స్‌కు ఇచ్చి, రిజిష్ట్రారు సలహా ఇవ్వటానికి, ఎక్కడైనా బ్రేక్‌డౌన వచ్చినప్పుడు అతనికి పవర్స్ వెస్ట్‌చేసి మిగిలినవన్నీ సొసైటీలో ఏ డిస్‌ప్యూట్ వచ్చినా—మెంబర్స్ విషయంలో కాని, లోన్స్ విషయంలో కాని, ఎగ్జిక్యూటివ్ విషయంలో కాని—ఇవన్నీ ట్రిబ్యునల్‌కు రిఫర్ చేసే పద్ధతిని సింప్లిఫై చేస్తే బాగుంటుంది కొత్తగా కోపరేటివ్ సొసైటి యాక్టు ఆంధ్రశాసనసభలో చేసి మార్గదర్శకులయ్యారన్న పేరు మనకు వస్తుంది ఇప్పుడు అమలులో రెండు యాక్టులు వున్నాయి ఇక్కడ కనీసం మాట వరుసకు అయినా కంపెని యాక్టులో వున్న మాదిరి బైలాస్ వ్రాసి వుంటే బాగుండేది మీటింగ్స్‌సంగతి కాని, బిజినెస్ రూల్స్ కాని ఏమీ వ్రాయలేదు. దీనిలోని సెక్షన్స్ చదివితే అంతా బైలాస్ చేసుకొనే మాదిరిగా వుంది మోడల్ బైలాస్ అయినా వుంటే దానిలో వుండే లాభం ఏమిటంటే దానికి ఔటర్ లిమిట్, లోయర్ లిమిట్స్ అని వుంటుంది. ఆ రెంటిలోపలా వేరియేషన్స్ చేసుకొనటానికి వీలుంటుంది కాని ఇక్కడ అటువంటిది ఏమీ లేదు. ఈ సబ్‌సెక్షన్ 1 లో ఏవో కొన్ని స్పెసిఫిక్ కండిషన్స్‌లో కమిటీవారు వచ్చి జనరల్‌మీటింగ్ పిలవాలని ఉన్నది కాని సబ్‌సెక్షన్ 5 లో "Not withstanding anything in sub-section (1), the committee shall not have but the Registrar or any person authorised by him in this behalf shall have the power to call a general meeting for the purpose of conducting election of members of the committee The Registrar or the person so authorised shall preside at such meeting, but shall not be entitled to vote" అని ఉన్నది ఇదంతా డిమోక్రటిక్ ట్రెడిషన్‌కు బాగా వ్యతిరేకంగా వుంటుందని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు అందువల్ల ఇన్‌షియేటివ్ అంతా కోఆపరేటివ్‌సొసైటిమెంబర్స్‌కుఇచ్చి బైలాస్‌కొంతవరకు లిమిట్స్ అయినా ప్రిస్క్రైబ్ చేస్తే బాగుంటుంది కనీసం సెలెక్ట్ కమిటి స్టేజిలో ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పుడు మునిసిపల్ యాక్ట్సు వున్నాయంటే అన్ని యాక్టుల మాదిరిగా వాటికి షెడ్యూల్డ్స్ మొట్టమొదట వేశారు అలావేసి ఆ లిమిట్స్‌లో వున్న మాదిరిగా దానిలో బైలాస్ తిరిగి చేసుకోవచ్చునన్నారు. ఫైనాన్షియల్ ప్రొవిజన్స్ అంతటకూ ప్రత్యేకంగా ఒక షెడ్యూల్ పెట్టారు. కాండక్ట్ ఆఫ్ ది మీటింగ్‌కు అంతా ఒకషెడ్యూలు పెట్టారు, మునిసిపల్ యాక్ట్స్‌లో. అదేవిధంగా దీనిలో కొంతవరకు వేస్తే బాగుండేది. ప్రతిదానికి bye-laws may be prescribed అని అంటూ బైలాస్, బైలాస్ అని వదిలేశారు నేను మొట్టమొదట మనవిచేసినట్లు ఇన్ని సెక్షన్స్‌లో బైలాస్‌కు పవర్ తీసుకొన్న యాక్టు ఇంతవరకు ఈ శాసనసభలో ప్రవేశపెట్టబడలేదు. ఔటర్ లిమిటీ, లోయర్ లిమిట్ పెట్టి ఈ లిమిట్స్, ఈ పరిమితుల మధ్య బైలాస్‌లో మార్పు చేసుకోవచ్చు

అని వున్నా ఫరవాలేదు 121వ సెక్షన్‌లో కూడా అట్లాగే చేశారు అది కూడా బాగాలేదని మనవిచేస్తున్నాను సామాన్యంగా కో-ఆపరేటివ్ సొసైటి షేర్ హోల్డర్స్‌కు కాని, మెంబర్స్‌కుకాని పవర్స్ లేవు చాలాచోట్ల దెబ్బలాటలు వస్తున్నమాట వాస్తవం పంచాయితీలలో, సమితులలో, జిల్లా పరిషత్తులలో, మునిసిపాలటీలలో వస్తున్నాయి. అలాగు ఇన్‌షియేటివ్ వారితో కంప్లీట్‌గా తీసేయలేదు కౌంటర్ చెక్స్ క్రింద కమీషనర్స్‌ను, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌ను వేశారు కాని మొత్తంమీద ఇనిషియేటివ్ అంతా హెచ్చుగా వుంది ముఖ్యంగా కో-ఆపరేటివ్ సొసైటీ అంటే డబ్బు ఇచ్చుకొన్నది కనుక దాని విషయంలో శ్రద్ధ చూపవలసివుంది ట్రిబ్యూనల్ వేసినా రిజిస్ట్రారుకు, గవర్నమెంటుకి తిరిగి పవర్స్ కొన్నిచోట్ల సైమల్టేనియస్‌గా వున్నాయి ఒకచోట రిజిస్ట్రార్ Registrar may take initiative అతనే చేసుకోవచ్చు, లేక గవర్నమెంటుకు రిఫర్ చేయవచ్చు ఆర్బిట్రేటరి చేసుకోవచ్చు అనివుంది. అంటే తాను, గవర్నమెంటు, ట్రిబ్యూనల్ మళ్లీ అర్బిట్రేటర్ ఈ విధంగా వివిధ మనస్సులతో ఈ యాక్టులో వుంటే హెచ్చు ఇబ్బంది కలుగచేస్తుందికాని సక్రమంగా నడిపించటానికి వీలు వుండదని మనవి చేస్తున్నాను. చివరకు, అన్ని Acts లో వుండే మాదిరిగానే దీనిలోకూడావుంది Sec "121 No suit, prosecution or other legal proceeding shall lie against the Registrar or any person subordinate to him or acting on his authority for anything which in good faith done or intended to be done in pursuance of any provision of this Act or of any rule or bye-law made thereunder" మళ్లీ సూట్ పవర్స్ తీసేస్తున్నారు ఈ మధ్య ఒక సందర్భంలో ఇటువంటి క్లాజులు లేకుండా చూస్తామని ట్రెజరి బెంచి నుండి ఒక మాట కూడా చర్చల సందర్భంలో వచ్చింది. అది కూడా గమనింపవలసిందిగా మనవిచేస్తున్నాను. కంపెని యాక్టులో మాదిరి కొన్ని మోడల్ బైలాస్ సెలెక్ట్ కమిటీ స్టేజిలో కలుపుతారని ఆశిస్తున్నాను. రిజిస్ట్రారుకు ఎటువంటి పవర్స్ ఇచ్చారో చూడండి. నోటీసు ఇచ్చి రిక్విజిషన్ కాకపోతే రిజిస్ట్రారే తాను పిలువవచ్చునన్నారు. పిలిచి నప్పుడు మీటింగ్ ఏ స్థలంలో పిలిచారో ఆ స్థలంలోనే పెట్టాలి, ఏ టైంలో పిలిచారో ఆ టైమ్‌లోనే పెట్టాలి కాని రిజిస్ట్రారు దగ్గరకు వచ్చేటప్పటికి అదంతా మార్చి "29 (4) . . the Registrar or any person authorised by him in this behalf shall have the power to call such meeting in such a manner, at such place and time as he may deem fit." అని చెప్పడం జరిగింది. ఇంత నిరంకుశంగా ఒక ఆఫీసర్ మీదనే కోఆపరేటివ్ మూమెంట్ అంతా ఆధారపడే మోస్తరుగా ఈ యాక్టు వుందని మనవిచేస్తున్నాను. ఇవన్నీ న్యాయశాస్త్రంలో ఉత్తీర్ణులై అనుభవం వున్న మంత్రిగారు సెలెక్ట్ కమిటి స్టేజిలోనైనా ఆలోచించి దీనికి నిజమైన డెమోక్రటిక్ టరన్ ఇస్తారని, ప్రజాస్వామ్యమైన భావం దీనిలో పెడతారని ఆశిస్తూ ట్రిబ్యూనల్స్ వేసినందుకు వారిని అభినందిస్తూ నేను ఇంతటితో సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఈబిల్లును ఇంట్రొడ్యూస్ కోసం తేవటం సంతోషం కాని ఇది మనం తయారుచేసిన బిల్లు కాదు. ఇది ఆలిండియా పాట్రన్‌లో ఒక కాపీ తయారుచేసి స్టీరియో టైప్‌గా మీరంతా ఒప్పుకోండి అని

చెప్పి ఈ బిల్లును ఒక కాంప్లిమెంట్‌గా రిసీవ్ చేస్తే మనకు డిఫెక్ట్ వస్తుందని మనవిచేస్తున్నాను ఇండియామొత్తంమీద కో-ఆపరేటివ్ మూమెంట్‌లో మద్రాసు స్టేటు ఎడ్వాన్స్‌గా వుందని నా అభిప్రాయం. నికల్సన్ మొట్టమొదట కో-ఆపరేటివ్ మూమెంట్ తీసుకువచ్చినప్పుడు ఆయన మద్రాసు స్టేటులోవుంది దానికి కావలసిన రిపోర్ట్సు సెంట్రల్ గవర్నమెంటుకు తీసుకువెళ్లి అక్కడ ఒక ఎగ్జాస్టివ్ రిపోర్టు వ్రాశారు ఇవాళకు కూడా సహకార ఉద్యమానికి, ప్లానింగ్‌కు, డిసెంట్రలైజేషన్‌కు మనం ఎడ్వాన్స్ అయినామంటే దానికి నికల్సన్ రిపోర్టే ఆధారమని చెబుతున్నాను. అది నేను Co-operative Union లో ఉండగా ప్రత్యేకంగా తెప్పించి చదివాను, అది ప్రతి Co-operative Society కి text book గా పెడితే, అసలు Co operative spirit అర్థం అవుతుంది వారికి అసలు మొత్తానికి, ప్రభుత్వయాజమాన్యం కాదు, ప్రజల యాజమాన్యం కావాలని చెప్పారు. British Liberal 1912 సంవత్సరం Act లో మొత్తం ఘనీభవించి చేతిలో పెట్టుకోడానికి ఏ అధికారము అయితే ఉన్నదో అదంతా తీసుకువచ్చారు. దానిపేరు Co-operative Act కాదు, Co operative Societies Registration Act అని ప్రారంభించారు. అప్పుడు చేయగలిగిందల్లా, కొన్ని Societies మాత్రము పెట్టడము, ఆ తరువాత మద్రాసులో అనేకమంది పెద్దలు, రామదాసు పంతులుగారు, రామలింగం చెట్టియార్‌గారు, నరసింహదాసు, సత్యనారాణగారు, గూడూరు రామచంద్రుడు వీరందరుకూడా ఈ ఉద్యమంలో చాలాముందడుగు వేసినటువంటివారు అయితే అధికారమంతా Registrar గారి చేతిలోకి పోతున్నదని వారు బాధపడ్డారు దానికోసం చాలా ప్రతిఘటన చేశారు. ఆ రోజులలో సహకారోద్యమం గురించి classes పెట్టి విస్తారణ చేయడం జరిగింది కాని ఆ ఉద్యమం రూపములో ఉన్న దానికి దీనికి తేడా ఏమిటంటే, అప్పుడు బ్రిటిష్ ప్రభుత్వము పరాయి ప్రభుత్వము పైన ఉండడం వలన, దానికన్నా ముందు పోవాలనే తత్వముతోటి, ప్రజాస్వామ్య దృక్పథంతోటి పెద్ద ఘర్షణ జరిగింది అప్పుడు ఆ విధంగా ఆ policy తో 1916 సంవత్సరంలో కొత్తగా తయారైనటువంటిది Co-operative Act. ఆ Act లో కొంత libral గా వచ్చింది Registrar కు కొన్ని అధికారాలు ప్రజలకు కొన్ని అధికారాలు ఉండవచ్చునని ఉన్నది, కాని రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు చూచిన తరువాత, ఒక్కొక్కసారి అనిపిస్తుంది— స్వరాజ్యం వచ్చిన తరువాత ప్రజలకు అధికారాలు వచ్చాయా లేక ఉన్నఅధికారాలు కాస్తా కేంద్రంలోకి పోతున్నాయా అనేటటువంటి అనుమానం వస్తున్నది. ఈ వేళ నెహ్రూ గారు basic institutions of the village ఒక School ఒక Co-operative Society, ఒక పంచాయితీ అని చెప్పారు. ఈ మూడింటిలో decentralisation పెట్టినప్పుడే పూర్తి ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. అయితే నేను కాస్తా వెనుకకు trace out చేయడానికి కారణం ఏమిటంటే 1920 సంవత్సరంలో సహకారోద్యమం నడిచివచ్చినప్పుడు, దాని ప్రభావం వల్ల, అధికారం చేతిలోకి వచ్చింది. కాని ఆ తరువాత 1936 సంవత్సరంలో భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు కళా వెంకటరావుగారు, బిక్కెన వెంకటరత్నంగారు వీరందరు

కూడా తీవ్రమైన ఘర్షణచేసి, ప్రభుత్వంతోటి, తమచేతిలో తీసుకోడానికి ప్రయత్నం చేశారు అది ఆనాటి ఘర్షణ. జాతీయోద్యమంలో ఉన్నవాళ్లు చాలామంది, క్రిష్ణా, West Godawari, East Godawari districts లోని వారు ఈ ఉద్యమంలో ముందడుగు వేశారు వారంతా ఆ ఉద్యమంలోకిపోయినందువల్లనే, దానిని కాస్తా democratic చేయగలిగినారు Act లో ఉన్నా లేకపోయినా, అధికారాలు చేతిలో ఉన్నప్పటికి దానిని ఈవేళ ఉన్నటువంటి మనోభావంలో నడుస్తున్నటువంటి పద్ధతిని ఆలోచించి చూస్తే దేవుడికైనా సృష్టి, స్థితి, లయము అనేటటువంటి అధికారాలు ఉన్నాయో లేవోగాని ఈ Act ప్రకారంగా Registrar గారికి సృష్టి, స్థితి లయము ఈ మూడు అధికారాలు పూర్తిగా ఉన్నాయి ఆయనే ఈ మూడు పనులు చేస్తున్నాడు శంకరుడికన్నా ఎక్కువగా ఉన్నాడు అందువల్ల ఈ రుద్రరూపము ధరించేటట్లయితే చాలా ప్రమాదము వస్తుంది ఈ వేళ Co-operative movement, సృష్టి, స్థితికన్నా లయరూపములోనే ఎక్కువగా ఉన్నది Registrar గారికి ఉండేటటువంటి అధికారాలలో, ఎప్పుడు సందు దొరికితే అప్పుడు, ఎక్కడైనా ఏదైన బాగా work చేస్తూఉంటె, దానిని చంపుదామా, ఎట్లాగు దానిని చంపడములని ఆలోచిస్తూ తమ అధికార బలమంతా చూపేటటువంటి పరిస్థితి ఈవేళ ఉన్నది. ఈ లోపల రాజకీయ ధోరణులు కూడా ఇందులో ప్రవేశిస్తున్నాయి. ఆ రోజు ప్రజాస్వామికానికి, ఈ రోజు ప్రజాస్వామికానికి తేడా ఉంది ఆరోజు ప్రజాస్వామికంలో, అడుగున ఉన్న వాళ్లకు అధికారం వస్తుంది Non-officialsగా ఉన్నవారికి బోలెడంత అధికారము వస్తుంది కాని ఈవేళ ఉన్నదాంట్లో Ruling party లోకి ఎవరువస్తారు, ఎన్ని సంఘాలు వస్తాయి అని చూస్తూ ఉంటారు Ruling Party కి చెందినవారు అక్కడ లేకపోతే, అది బాగా పనిచేస్తున్నప్పటికినీ దానిని చంపడం ఎట్లాగు, Ruling Party లోకి అధికారం తెచ్చుకోవడం ఎట్లాగు అని ఆలోచించుకోవడం ఈవేళ ఉన్నటువంటి ప్రజాస్వామికము ఈవేళ అంతే Democratic Centralisationఅయిపోయింది ఆ విధంగా కూర్చుకోడానికి Registrar గారు దానికి instrument అన్నారు అతడు ఎప్పుడు పడితే అప్పుడు ఒకదానిని సృష్టిస్తాడు, స్థితి చేస్తాడు, లయము కూడా చేస్తాడు ఒకప్పుడు ఈ సొసైటీకి కావలసిన డబ్బు ఇవ్వమంటాడు. మరొకప్పుడు ఈ సొసైటీని liquidate చేయమంటాడు. కనుక ఇప్పుడు జవహర్లాల్ నెహ్రూ గారు చెప్పిన మూడు basic institutions లో ఈ co-operative institution చాలా ప్రధానమైన భాగము వహించవలసియున్నది. తరువాత Co-operative sector మీద అన్నివైపుల నుంచి కూడా చాలా వ్యతిరేకత వస్తున్నది వ్యక్తులందరు కూడా, వ్యాపారం చేసుకునేవాళ్లు, సహకార సంస్థతోటి వచ్చేస్తే తమకు లాభం లేదని, దీనివల్ల లంచాలు గాని ఇంకేమిగాని రావడంలేదు వీటికి ఇస్తే లాభము ఏమిటి అని Co-operative Department లో ఉన్నవాళ్లు, ఆలస్యం చేస్తారు తరువాత, co-operative institutions చేతిలో నుంచి క్రిందికి అధికారము పోయేటట్లయితే చాలా కష్టమవుతుంది గనుక దానిని control ప్రకారంగా జాగ్రత్తగా నడుపుతున్నారు. అధికారంలో ఉన్నవాళ్లు తరువాత ఈ co-operative enterprise లోనికివచ్చినటువంటి వాళ్లు

ఈ co-operative commonwealth లో enter అవుతున్నాను, నాకు capitalist economy లో కన్న, companies act economy కన్నా, ఈ economy ఎక్కువ ఉపయోగపడుతున్నదని ఆలోచించారు, co-operative society లో ఉన్నటువంటి workers అంతా కూడా. కాని, జరుగుతున్నదేమిటంటే, sugar factory లో ఉన్నటువంటి co-operative society లోని workers అంతా కూడా మనము ఇంకోదానికి ఎక్కడైనాపోతే బాగుంటుంది దీంట్లో వద్దంటారు తరువాత Co-operative Central Banks ఉన్నాయి, Handloom Co-operative Apex Societies ఉన్నాయి, వీటిలో ఉన్నటువంటి workers అంతా, బాబూ మమ్మి లను అడిగేవాడు లేడు అని భయపడుతున్నారు ఇటువైపు labour union కు సంబంధించిన Rules అనువర్తించవు అటు co-operative commonwealth క్రింద వస్తాదా అంటె లేదు. ఈ రెండింటికి మధ్యవారు తీసుకోని పని జరుగ నటువంటి స్థితిలో monopoly చేస్తున్నారు తరువాత వెంగళరావుగారు ఒకటి చెప్పారు కర్ర ఎవరిచేతిలో ఉంటె, దున్న వాడిచేతిలో ఉంటుంది అదే పద్ధతిలో ఈ minutes పుస్తకము ఎవరి చేతిలో ఉంటే, అధికారము వారిచేతిలో ఉంటుందని, కాని ఇంకొక చోట ఇంకొక ప్రమాదము ఉన్నది. గవర్నమెంటు సంఘానికి డబ్బు ఇచ్చినట్లయితే, ఆ డబ్బు ఉన్నప్పుడు, మావారిని ముగ్గురిని వేస్తున్నాము, లేకపోతే మూడవవంతు, which ever is less అన్నారు దీనిలో వచ్చే ప్రమాదం ఏమిటంటె, ఉదాహరణకు గుంటూరు Co-operative Marketing Society లో గవర్నమెంటు డబ్బు ఏమీలేదు కాని దాంట్లో గవర్నమెంటు యొక్క మనిషి ఉండాలని ఉన్నది ఇప్పుడు ఒక డైరెక్టరును appoint చేశారు అందువల్ల గవర్నమెంటు ఎక్కడ సందు దొరికితే అక్కడ చేరవచ్చు అయితే Registrar గారికి కొంత అధికారం ఇచ్చారు కాని Registrar చేసిన పని బాగుం డకపోతే, గవర్నమెంటు ఆయనను veto చేసి తమ చేతిలోకి అధికారం తీసు కోవచ్చు అందుచేత decentralisation లోకి పోయామా లేక concentrated cnetralisation లోకి పోతున్నామా అని ఆలోచిస్తే decentralisation గానె ఇది అగుపిస్తున్నది గాని, నిజానికి, విశ్వనాథంగారు చెప్పినట్లు, prescribed democracy లో మనం నడుస్తున్నాము Prescribed అనే పేరుతోటి ప్రతి క్లాజులో కూడా అధికారాలు గవర్నమెంటు చేతిలోకో, సెక్రటరీ చేతిలోకో లేక Registrar చేతి లోకో పెట్టేస్తున్నారు. అందువల్ల క్రిందికి అధికారము పెట్టినట్లే పెట్టి వెనుకకు లాగుకొన్నట్లు ఉన్నది దీంట్లో Mortgage Banks కు సంబంధించినటువంటి separate Act ను తీసి పారేసి, ఒక comprehensive Act ను తెస్తున్నారు అంతా కూడా కలిసి ఉండడము బాగుంటుంది గాని దీనివల్ల కూడా difficulties ఉన్నాయి Property లో దాని interest కున్న, దీని interest కున్న తేడా ఉన్నది అందువల్ల, ఇదివరకు మంత్రిగారు చదివినటువంటి notes లో, ఇదివరకు ఏమైన unlimited liabilities, property గనుక వారు వ్రాసియిస్తే, అది గవర్నమెంటుకు వారీమీ క్రిందనే ఉంటుందిగాని, అది తీసుకొనే పరిస్థితి లేదు. కనుక ఈవేళ వారు ఒక property ఒకసారి వ్రాసియిస్తే అది security క్రింద first property charge క్రింద వస్తుంది అనే విధంగా దాంట్లో చెప్పారు

అందువల్ల ఇక సొసైటీలలో చేరేవారు రెండుమూడు విషయాలు ఆలోచించాలి—లిమిటెడా ? అన్ లిమిటెడా ? అని కో-ఆపరేటివ్ మూవెంట్ లో ఇవాళ limited liability ఉండాలనేగాని, unlimited liability లాభం లేదని చెబుతున్నారు అందువల్లనే Multipurpose Co-operative Societies, Servicing Co-operative Societies ప్రారంభిస్తున్నారు అయితే limited liability లో ఏమీలేని దళారీలుచేరి అందరి డబ్బు ఖర్చుచేసి బాధపెట్టుతున్నారు Rural economy లో credit యిచ్చి తోడ్పడుటకు, గవర్నమెంటు డబ్బు ఈ సొసైటీల ద్వారా యివ్వలేకపోతున్నారు. అయోమయ స్థితివున్నది అక్కడ సెంట్రల్ బ్యాంకుకు హోల్డు ఉన్నది రిజిస్ట్రారు ఒక సొసైటీని రిజిష్టరు చేయగలడుగాని సెంట్రల్ బ్యాంక్ అప్పు యివ్వకపోతే ఎట్లా— అంటారు రిజిష్టరు అయినా బ్యాంకు డబ్బు యివ్వదు. గూ'ల్పు, రాజకీయాలు పెట్టుకొని, ఇష్టము లేదుగనుక డబ్బు యివ్వము—అంటారు ఇది డెమాక్రసీలో ఉండవలసిన ఎకానమీ కాదు, కో-ఆపరేటివ్ కాదు దానికి స్పష్టముగా బిల్లులో చేసినమార్పు ఏమీ కనుపట లేదు రిజిస్ట్రారుకు అధికారం యిచ్చామంటారు బాగానే ఉన్నది కాని ఈయనపైన ఇంకొకాయన ఉంటాడు గవర్నమెంటు ఒప్పుకుంటేనేగాని వీలులేదు ఎన్నో links పెట్టారు హవాబ్రిడ్జివలె ఉన్నది హవాబ్రిడ్జికి foundations లేదనుకున్నాము, కాని ఆచివర, ఈచివర foundations ఉన్నవి. ఈ మధ్య ఒకదానికొకటి ఆనుకొని అనేక links ఉన్నవి ఈ బిల్లు అట్లాగే ఉన్నది, రిజిస్ట్రారుకు గవర్నమెంటుకు మధ్య links ఉన్నవి. అసలు ఏ principle మీద ఎటు వెళ్తున్నామో తెలిస్తేగాని బిల్లు తయారు చేయలేము 1912 Act తెస్తున్నామా ? అది వెనుకటి బురాక్రటిక్ గవర్నమెంటు తయారు చేసింది దానిని ఉపయోగించుకునే జాతీయోద్యమంలో ముందుకువెళ్ళి కొంతైనా చేశాము. ఇవాళ గ్రూప్ పాలిటిక్సుతో పనిచేసే సొసైటీస్ ఉంటే వాటిని గవర్నమెంటు uphold చేస్తుంది, అవి లేకుండా బాగా పనిచేసేవాటికి liquidation order యిస్తారు ఈ బిల్లులో అందరిని మెంబర్సుగా చేర్చుకొనుటకు అవకాశం యిస్తున్నారు బాగానే ఉన్నది కాని గ్రూప్సు పాలిటిక్సువలన బాగా పనిచేసేవారికి రానివ్వకపోవటం జరుగుతుంది అందువలన కావలసిన check-ups పెట్టకపోతే చిక్కువస్తుంది Arbitrator ను వేయవచ్చునన్నారు. Tribunal పని ఏమిటో తెలియదు. సొసైటీ వర్క్ చేయకపోతే ఎవరినివేస్తారు? అక్కడ ఉన్నది, తెలంగాణాలో, ఆంధ్రలోచూస్తే గ్రూప్ పాలిటిక్స్ కు అతీతంగా చూడాలని కోరిక ఉన్నా చూడలేకపోతున్నాము, subjective reaction కాదు. Objective reality అవుతోంది దానిని ఎదిరించేశక్తి కనిపించటంలేదు. ఈ బిల్లులో ప్రధానసూత్రం integration కు అభ్యంతరంలేదు. అయితే ఈ చిక్కులు తొలగించటానికి ఏమిచేస్తారు ? గ్రామ సీమలో Agricultural Co-operative Farming Societies ఉన్నవి. వాటికి కావలసిన పొలాలు ఏవైనా యివ్వటానికి ఉన్నవా? రిజిస్ట్రారు రిజిష్టరు చేస్తానంటాడు. కాని తాసిల్దారు భూమి తనవద్ద లేదంటాడు మేము చెప్పామా అని రెవెన్యూవారు అంటారు,

(*Mr Speaker in the Chair*)

కనుక Co-operative movement ధనికులకు సహాయం చేయటానికేనా లేక ఒక అడుగు క్రిందకుపోయి బీదవారికి ఏమైనా సహాయం చేయగలరా? ఆస్తి ఉంటే గాని అప్పు యివ్వము-అంటారు Co operative movement కూడ Central Government లో centralise అయిపోయింది. ఇదివరకటికన్న ఇప్పుడు central subject గా discuss చేస్తున్నారు. Community Development క్రింద అది చేర్చారు నిజలింగప్పగారి రిపోర్టులోగాని, రిజర్వు బ్యాంకు రిపోర్టులోగాని అప్పుల భారంక్రింద జనానికి జాస్తి అయిపోయిందన్నారు వారికి relief యివ్వటానికి కో-ఆపరెటివ్ సొసైటీస్ ద్వారా ఎంతయిస్తున్నాము. 9 % కూడాలేదు ఆ 9 % ఎవరికియిస్తున్నారు? పొలాలు ఉన్నవారికి మాత్రం యిస్తున్నారు, పొలాలు లేనివారికి లేదు హరిజనులకు బీద జనానికి ఉపయోగించుట లేదు. కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీస్‌కు యిస్తున్నారు అయితే బిల్డింగ్స్ ఎవరికి యిస్తున్నారు? కొద్ది ఆదాయాలవారికి ఉపయోగపడుటలేదు. Low Income group కు యిస్తున్నామన్నారు. అంటే-వారెవరు? రు 300 లలోపు ఆదాయం వారు అనుకొన్నా గాని 500 లు వారు అన్నారు రు. 300ల క్రింది వారు ఎవరులేరు కో-ఆపరేటివ్ పద్ధతిని చేసుకొనుటకు ట్రాన్స్‌పోర్టు వర్కర్సు సొసైటీ రిజిస్టరు చేసుకోవాలంటే సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాశారు పంజాబులో కో-ఆపరేటివ్ ట్రాన్స్‌పోర్టు సంస్థలు పెట్టారు బస్సులున్న వారు అయిదారుగురు కలిసి ఒక సంస్థగా ఏర్పడ్డారు ఇదంతా చూస్తే కో-ఆపరేటివ్ ఉద్యమం ఎవరికి ఉపయోగపడుతోంది? సమాజంలో అట్టడుగున ఉన్న తరగతుల వారు తమకై తాము ఆర్థికాభివృద్ధి సాధించుకోలేరు గనుక - వ్యవసాయంలో నయితేనేమి, వ్యాపారంలోనయితేనేమి, ఇళ్లు కట్టుకొనుటలోనేమి, కో-ఆపరేటివ్ సంస్థలద్వారా సహాయపడాలని పూనుకొన్నాము అటువంటి వారికి ఉపయోగపడేలా ఉంటేనే ఆ ఉద్యమం సార్థకమవుతుంది. దానికి తగినట్లుగా ఈ బిల్లు ఉండాలి లేకపోతే ఉన్న Act ను replace చేసేదిగా integrated Bill అవుతుంది. ఇవాళ కాంగ్రెసు ఆశయం Co-operative common wealth వైపుకు welfare state లో నడవాలి. Co-operative Commonwealth create చేయటానికి అడుగున ఉన్నవారి అభివృద్ధిజరగాలి Decentralisation పద్ధతిలో మూడు basic rural institutions Co operativeSociety,Panchayat,Education ఈ మూడింటిని బలపరచే ఉద్దేశంతో decentralise చేసి గవర్నమెంటులో కాకుండ ఆ institutions లో power ఉండేట్లు, autonomy ఉండేటట్లునడిపితే దాని ఉద్దేశం నెరవేరుతుందని, కో-ఆపరేటివ్ ఫార్మింగ్ కూడ కావాలని కోరుతూ, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని కోరుతున్నాను.

శ్రీ టి వి రాఘవులు (గోపాలపురం).—అధ్యక్షా, మంత్రిగారు ఒక సమగ్రమైన బిల్లును తీసుకువచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. ఈ సందర్భములో కొన్ని సూచనలు చేయాలనుకొంటున్నాను. ప్రపంచం అంతటా యీ సహకార ఉద్యమము వేరువేరు తీరులలో వచ్చింది మన దేశంలో యీ

సహకార ఉద్యమం మరొక తీరున వచ్చింది మానవుని నడకకు ఎట్లాగైతే రెండు కాళ్లు ఉన్నాయో, అదేవిధంగా యీ ఉద్యమానికి రెండు భాగాలు ఉన్నవి ఒకటి-ఫిలాసఫీ, రెండు-బిజినెస్ ఇది ఇతర దేశాలలో ప్రజాసేవ కొరకు-ప్రజాఉద్యమంగా పరిణతపొంది అభివృద్ధిలోకి వెడుతూ వచ్చింది కాని మనదేశంలో చారిత్రాత్మక కారణాలచేత ప్రభుత్వ యాజమాన్యముక్రింద యీ ఉద్యమం స్థాపించబడింది కాని, దురదృష్టవశాత్తు కాలగమనం గమనించకుండా, సంఘంలో వస్తున్న నూతనమైన విప్లవాలను గుర్తించకుండా కొద్దిమంది ఉద్యోగస్థుల చేతులలో ఇది నడుపుతున్న కారణంచేత దీనికి ఎదుగుబొదుగూలేని దుస్థితి ఏర్పడిందని నేను అనుకొంటున్నాను. ఇటీవల కో-ఆపరేటివ్ క్రెడిట్ గురించి సర్వేచేసినవారు ఇచ్చిన రిపోర్టుబట్టి చూస్తే-ఇది 100 కి 10 రూపాయలు మాత్రమే క్రెడిట్ ఇవ్వగలుగుతున్నదని తెలుస్తుంది. 100 కి 90 రు లు ప్రయివేట్ మనీలెండర్సు వద్దకు వెడుతున్నారు కో-ఆపరేటివ్ క్రెడిట్ ద్వారా మనం సప్లయి చేయగలిగింది నూటికి 10 రూపాయలు మాత్రమే అటువంటప్పుడు ఎంతమంది ప్రజానీకానికి ఇది పనికివస్తున్నది? నూటికి 15 మంది ప్రజానీకానికి మాత్రమే ఇది పనికివస్తున్నది దీనికి కారణం చెప్పాను ఇన్‌షియేటివ్ తీసుకోటానికి, స్వతంత్రంగా నడపటానికి వీల్లేనటువంటి పరిమితులలో ప్రభుత్వ ఉద్యోగులు యీ ఉద్యమం ప్రారంభించి నడపటంచేత- వారి యాజమాన్యం హెచ్చుగా ఉండటంచేత- యీఉద్యమం స్వచ్ఛమైన ప్రజా ఉద్యమంగా వర్ధిల్లలేదని నేను బాధపడుతున్నాను సహకార ఉద్యమంద్వారా ప్రజాసేవ చేయాలనే మహనీయులు మనదేశంలో లేకపోలేదు వారి పేర్లు గోపాల కృష్ణయ్యగారు చెప్పారు. వారంతా మహత్తరమైన ఆశయాలతో, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశ్యంతో యీ సంస్థలలో పనిచేసి జీవితాలను గడిపినవారు. కాని ఈదేశంలో యీనాడు స్వతంత్రంగా ఆలోచించటానికి వీల్లేని పరిస్థితులు-దురదృష్టవశాత్తు- ఏర్పడినవి నూటికి 15 మందికి మాత్రమే యీ కో-ఆపరేటివ్స్ ఉపయోగపడటం చాలా విచారకరమైన విషయము మన దేశానికి సంబంధించినంతవరకు యీ కో-ఆపరేషన్ బిజినెస్‌గా నడుస్తున్నదితప్ప—దీనిలో ఎటువంటి ఫిలాసఫీలేదు. పేదవాడైతే ష్యూరిటీ తెస్తేనే వానికి అప్పు పుడుతుంది. ఉన్నవాడైతే ఆస్తిమీద అప్పు పుడుతుంది. అంతేతప్ప- ఈ రెండు రకాలైన అవకాశాలు లేనివారు యీ కో-ఆపరేటివ్స్‌లో అడుగుపెట్టటానికి వీలులేదు. వారికి కో-ఆపరేటివ్ మూవ్‌మెంట్‌కు ఏ విధమైన సంబంధంలేదు. ఈ ఉద్యమాన్ని నడుపుతున్న ప్రభుత్వ ఉద్యోగస్థులు ఎమాత్రము ప్రపంచము యొక్క గమనాన్ని, ఇతరదేశాలయొక్క తీరును గమనించినట్లు కనుపించదు. నూటికి 10 రూపాయలు మాత్రమే క్రెడిట్ ఇవ్వగలిగినవారు "ఎనిమిది అణాలు చౌక రేటు వడ్డీకి మేము అప్పులిస్తున్నామని" చెప్పుకోవటం చాలా హాస్యాస్పదమైనది. వీశెడు ఉల్లిపాయలు అమ్ముకొనేవాడు లారీలమీద ఉల్లిపాయలు తెచ్చేవాడి ధరలను కంట్రోలు చేయటం ఎట్లాంటిదో—నూటికి 10 రూపాయలు మాత్రమే ప్రజావసరాలను తీర్చగలిగిన యీఉద్యమం నూటికి 90 రూపాయలు అప్పులిచ్చే మనీలెండర్సుయొక్క వడ్డీరేటును కంట్రోలు చేయటానికి పూనుకోవటంకూడ

అట్లాంటిదే. ఈ ఉద్యమం మనీలెండర్స్‌యొక్క వడ్డీరేటును కంట్రోలు చేయటానికి పూనుకోవటం చాలా హాస్యాస్పదమైన విషయం ఇతర దేశాలలో మానవుణ్ణి సంపూర్ణంగా విశ్వసిస్తున్నారు మనం ప్రయోజనులందరికీ ఏవిధంగా అయితే ఓటింగ్ హక్కు ఇచ్చామో, అదేవిధంగా ఇతర దేశాలలో ప్రతివారికి కో-ఆపరేటివ్ మూవ్‌మెంట్‌లో చేరటానికి (జన్మతహ హక్కులాగా) హక్కు ఇచ్చారు. ఈనాడు గ్రామాలలో ఉన్న హరిజనుల సంగతి చెబుతాను. నెల్లూరుజిల్లాలో పుట్టిన కోమట్లు నెత్తిన బట్టలమూట తీసుకువచ్చి-ఊళ్ళల క్రైములో-ఊళ్లో ఇచ్చిపోతారు ఆ బట్టలు తీసుకొన్నవారి పేర్లు మాత్రమే వ్రాసుకొంటారు ఆ బట్టలు తీసుకున్నవారి సంతకాలు ఏమీ తీసుకోరు వారి తరఫున జామీనులేమీ కోరరు వారి తాలుకు ఆస్తులు తనఖాలు పెట్టమనరు. వాళ్లు కోతలక్రైమ్‌లో వచ్చి ఆ అప్పులన్నీ చక్కగా వసూలుచేసుకొని వెళ్లిపోతారు. అయితే వారు ఏమాత్రం దివాళా తీయటంగాని-సంతకాలు తీసుకోలేదుకదాఅనిబట్టలుతీసుకున్నవారు డబ్బుఎగవేయటంగాని- నేను ఇంతవరకూ ఎక్కడా చూడలేదు. నేను 20 సంవత్సరాలుగా అనుభవంవల్ల చెబుతున్నాను. వారు ఎప్పుడైతే నమ్మి అప్పులుపెట్టారో, ఆ అప్పులు ఎగవేసేతత్వం హరిజనులలో లేకపోవటంవల్ల, ఎక్కువ వడ్డీ వారువేసుకొన్నా-ఎక్కువ లాభం కలుపుకొన్నా హరిజనులు తీసుకొన్న అప్పు ఇచ్చుకొంటూ వచ్చారు వారికి చక్కగా పరపతి పుడుతూనే ఉంది. పరపతి అంటే వారిది పరపతి అంతేగాని, స్యూరిటీ తీసుకొనో, ఆస్థి తనఖాపెట్టుకొనో, అప్పుఇచ్చి - పరపతిమీద అప్పు ఇచ్చామని చెప్పటం న్యాయమైన మాటకాదు. ఈ కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌వారు చెప్పే పరపతి-నిజమైన పరపతి కాదని చెబుతున్నాను. ఇవాళ రంగూన్‌లో ఎవరైనా పరదేశస్థులు వచ్చినట్లయితే, వారికి ఆ దేశంవారు చక్కని ఉపాయాలు చెప్పి, డబ్బు అప్పుఇచ్చి, బ్రతుకుతెరువు చూపించి, వ్యాపారం చేయించి, కొంత కాలం అయిన తర్వాత వారినుండి రోజుకు ఇంత అని డబ్బు తిరిగి వసూలు చేసుకొనే పద్ధతి అక్కడ ఉంది వాళ్లు వచ్చిన మనిషిని నమ్ముతున్నారు. మనం నమ్మము మనదేశంలో-నాకు రెండు ఎకరాలు ఉంది 500 రు లు అప్పు ఇవ్వండి అని లాండ్‌మార్ట్‌గేజ్ బ్యాంక్‌కు అప్లికేషన్ పెడితే-ఏభయి ప్రశ్నలు వేస్తారు ఈ భూమి ఎక్కడనుండి వచ్చిందని, ఎవరు అమ్మారని, వారికి ఎవరు అమ్మారని-యీ విధంగా ఎన్నో ప్రశ్నలు వేయటం జరుగుతుంది. ఆ ప్రశ్నలన్నీ ఆన్సర్స్ చేసేటప్పటికి, అప్పు అడిగినవారి జీవితం ఆఖరైపోతుంది. వారి మరణం సమయానికి ఆ అప్పు వస్తుంది. అయితే లీగల్ క్రైటీల్ ఉండవద్దా-అంటారు, ఉండాలి ఈ దేశమేనాదని, యీ దేశాన్ని నడుపుకొనే హక్కు నాకున్నదని వయోజన వోటింగ్ హక్కు ఇచ్చిన రోజున-500 రు. లు ఇవ్వటానికి నన్ను నమ్మని స్థితిలో రాజ్యం ఉంటే-నా శ్రేయస్సుకొరకు యీ రాజ్యం పనిచేస్తున్నదని నేను ఎలా నమ్మాలి? ఎందుకు నమ్మాలి?- అని అడుగు తున్నాను ప్రభుత్వం ఎన్నో నిబంధనలు, ఎన్నో విభాగాలు పెట్టి, ఎంతో సిబ్బందితో యీ కో-ఆపరేటివ్ మూవ్‌మెంట్ నడుపుతున్నప్పుడు-వాటిలో అవకతవకలు ఎందుకు జరుగుతున్నాయి? సొసైటీలలో అనేక తప్పులు,

అవకతవకలు ఎందుకుజరుగుతున్నాయి? అవిధమైన గతి వాటికెందుకు పడుతున్నది? అన్నది మనం ఆలోచించాలి మనం ముందు మానవుణ్ణి నమ్మాలి ఆ బేసెస్ మీద-ఆ సిద్ధాంతంమీద-యీ ఉద్యమం నడిపితే ఫలితం ఉంటుంది. శ్రేయోరాజ్యం కావాలని పెద్దపెద్ద కబుర్లు చెబుతున్న మనం దీనివిషయంలో నూతనమైన దృక్పథం-డైనమిక్ అప్రోచ్, డైనమిక్ డ్రయివ్-యీ బిల్లులో పెట్టకపోతే కేవలం ప్రజల కళ్లనీళ్లు తుడవటానికే యీ బిల్లు ఉంటుంది తప్ప, ఇది ఎవరికీ ఏవిధంగానూ ఉపయోగపడదని మనవిచేస్తున్నాను ఫీల్డ్ కో-ఆపరేటివ్ సొసైటీలు అక్కడక్కడ పెట్టారు ఆ సొసైటీలు ఏర్పాటుచేసుకొనే విషయంలో ప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్ చుట్టూ తిరిగేటప్పటికి కాళ్లు అరిగి పోతున్నాయి సొసైటీ రిజిష్టర్ చేయండి అంటే-మీకు భూమి ఉన్నదా?-అని కో-ఆపరేటివ్ వారు అడుగుతారు. "భూమి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు తర్వాత ఇస్తారు, మీరు కాస్త సొసైటీ మాత్రం రిజిష్టర్ చేసిపెట్టండి" అంటే రిజిష్టర్ చేయటానికి వారు ఒప్పుకోరు రెవిన్యూవారిదగ్గరకు వెడితే "సొసైటీ రిజిష్టర్ అవనీయండి. మీకు భూమి ఇస్తాము" అని చెబుతారు. తాడు ఉంటే బొంగరం ఉండదు, బొంగరం ఉంటే తాడు ఉండదు ఈ తాడు బొంగరం రీతిగా నడుస్తుందేతప్ప- ఆ సొసైటీ రిజిష్టర్ కాదు. ఒకవేళ సొసైటీ రిజిష్టర్ అయితే - దానిపైన సవతితల్లి ప్రేమ చూపించబడుతుంది సెంట్రల్ కో-ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ వాటికి మాత్రం క్రెడిట్ ఇవ్వవు. వాటిని చిన్న చూపుతో చూస్తారు. వారు మాత్రం రిజర్వు బ్యాంక్ దగ్గరకెస్తారు. సెంట్రల్ బ్యాంక్ వారు ఎందుకు అఫిలియేషన్ ఇవ్వరంటే- అది వారి దయ. అంతేతప్ప, ఇందులో సేవాతత్వం లేదు. పూర్వం బడిపంతుళ్లు "అప్పిచ్చువాడు, వైద్యుడు, ఎప్పుడూ ఎడతెగకకుండాపారే నీరు" ప్రతి ఊరికి ఉండాలనేది కనీసమైన కోరికలుగా సుమతి చెప్పాడు. మనం యీనాటికీ గ్రామాలలో ఆ మూడు సౌకర్యాలు కలిగించిన స్థితిలో లేకుండా ఉన్నాము. ఈ కనీస కోర్కెలనుకూడ మనం తీర్చలేకపోతే- ప్రజాస్వామికాన్ని ఎలా ముందుకు తీసుకుపోగలము? సోషలిస్టు సమాజాన్ని ఎలా నిర్మించగలము?- అని అడుగుతున్నాను మనం కేపిటలిస్టిక్ అనర్థకాలలోంచి బయటపడి, కమ్యూనిజమ్ రాకుండా చేసుకోవాలంటే- అందుకు కో-ఆపరేటివ్ మూవ్‌మెంట్‌యే మనకు శరణ్యము. అది ఒక్కటే మనకు దిక్కు కో-ఆపరేటివ్ కామన్‌వెల్త్-అని మహనీయులు కన్న కలలు సార్థకం కావాలంటే, ఒక నూతనమైన దృక్పథం, చైతన్యం ఇందులో ప్రవేశపెట్టాలి. అప్పుడేసొసైటీలు సక్రమంగాపనిచేసి. ప్రజలకు అందుబాటులో ఉంటాయి క్లాజువారీ చర్చవచ్చినప్పుడు ఈ clause లను గురించి యింకా లోతుగాపోవడానికి ప్రయత్నం చేస్తాను. మద్రాసులో ఉండగా వచ్చినటువంటి act నదృష్టిలో పెట్టుకొని దీనికి ఒక స్వరూపాన్ని యివ్వడానికి కృషిచేసిన మంత్రివర్యులను అభినందిస్తున్నాను. ఇవి ప్రజలకు యితోధికంగా సేవచేసేసంస్థలుగా కేవలం డబ్బే కాకుండా మానవుని మానవుడు నమ్మేటటువంటి పునాది స్థిరమైనటువంటి philosophy మీద దీనిని నిర్మించడం ప్రతివారు సహకార సంస్థలో చేరి

బాగుపడడానికి అనువైన పద్ధతిలో దీనిని రూపొందించడం చాల అవసరం అని ఈ దృష్టితోనే select committee లో చర్చలు జరుగుతాయని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ ఎమ్ వీరరాఘవరావు (ప్రత్తిపాడు) —అధ్యక్షా, co-operative society లలో ప్రతి ఒక్కరికి అప్పు పుచ్చుకొనే హక్కును కల్పిస్తూ చట్టాన్ని సవరించినందుకు చాల సంతోషం ప్రతి ఒక్కరికి అప్పు పుచ్చుకునే అధికారం ఉన్నదని అనుకోవడం తప్పు ఆ ప్రెసిడెంట్లు ఏ పార్టీవారు అధికారంలో ఉంటే వారి పార్టీ మనుష్యులకు తప్ప యితర పార్టీల వారికి, వారి వ్యతిరేకం వారికి అప్పులు యివ్వడం లేదు అంతే కాకుండా ఒక కోఆపరేటివ్ సంస్థ ఒకరి చేతిలో కొంతకాలం ఉన్నది అంటే తరువాత వారిని ఆ సంస్థ నుండి దింపాలంటే చాల కష్టమైపోతుంది Elections ముందు ఓటర్ల list ప్రతి పక్షాలు కోరినప్పుడు ఇవ్వడంలేదు. Elections దగ్గర చేసి 4,5 రోజులు ఉండగా voterslist ప్రకటిస్తున్నారు, అందువల్ల కోఆపరేటివ్ సంఘాలలో ప్రెశిడెంట్లుగా ఉన్న వారిని వారిలో ఎన్ని తప్పులు ఉన్నప్పటికీ ఎదుర్కొనుటకు యితరులకు అవకాశం లేకుండా పోతున్నది Co-operative Central Banks voters list elections కు 4,5 రోజులు time ఉంది అనగా యిస్తున్నందువల్ల చాల అన్యాయాలు జరుగుతున్నాయి చాల నిరంకుశంగా వారికి యిష్టం ఉన్న సొసైటీలకు అప్పులు యిస్తూ వారికి వ్యతిరేకంగా ఉన్న సొసైటీలకు, ఎవరిమీద అయితే కసి ఉంటుందో వారికి అప్పులు యివ్వకుండా చాల బాధపెడుతున్నారు ఆరకంగా co-operative central Banks, సొసైటిలను బాధపెడుతున్నారు దానివల్ల సొసైటీ ప్రెసిడెంట్సుకు నష్టం కాదు ఆ సొసైటీ operation area లో ఎన్ని గ్రామాలు ఉన్నవో వారు సొసైటీ మెంబర్లు నష్టపడుతున్నారు ఈ సహకార సంఘాల ఎన్నికలకు 15 రోజులముందు ప్రెసెడెంటుగా ఉన్నవారు రాజీనామా యివ్వవలెనని 15 రోజుల ముందు nomination వేయవలెనని election rules లో పెట్టాలి. తరువాత ఎవరో ఒక గవర్నమెంటు ఆఫీసరే వచ్చి election time లో Presiding officer గా ఉండి election జరిపినట్లయితేనే న్యాయం జరుగుతుంది. ఈ సొసైటీలలో గుత్తాధికారాలు చెలాయిస్తూ అనేకమంది ఎన్నో సంవత్సరాల నుంచి చలామణి అవుతున్నారు దానివల్ల గ్రామాలలో ప్రజలకు అనేక కష్టనష్టాలు వస్తున్నాయి. ప్రభుత్వం చాల రకాలుగా సహకారోద్యమమును అభివృద్ధి చేయడానికి డబ్బు కేటాయిస్తున్నది, సహాయ పడుతున్నది గాని కఠినమైన ఆంక్షలతో Co-operative Bank ను, co-operative societies ను నడిపించుటకు చట్టాలను తీసుకురాలేదు ఈ సహకార సంఘాల ద్వారా ప్రజలకు న్యాయమైన సేవ జరగాలంటే అన్ని వర్గాల ప్రజలకు అప్పు పుచ్చుకొనే హక్కు ఉండవలెను. ఏ కారణం వల్ల నైనా ప్రెసిడెంటుగాని, ప్రెసిడెంటు వర్గీయులుగాని యితరులను మెంబర్లుగా చేర్చుకోక పోయినప్పుడు వారిపై complaint వచ్చినప్పుడు దానికి సంబంధించిన co-operative Central Bank అప్పు యివ్వకూడదనీ ఒక rule ఉదహరించినట్లయితే చాల బాగుంటుందని మనవి చేస్తున్నాను. వారి యిష్టానుసారం నిర్లక్ష్యంగా నిరంకుశంగా సొసైటీ

లను బాధ పెడుతున్నారు కాబట్టి central Banks సొసైటీలకు అప్పు యివ్వనప్పుడు ఆ central Bank కు Reserve Bank నుండి అప్పు యివ్వమని భయపెట్టేటట్లు Select committee లో కొన్ని కఠినమైన నిబంధనలు చేర్చాలని కోరుతున్నాను. తూర్పు గోదావరి జిల్లాలో కాకినాడలో co-operative central Bank ఉన్నది. దానికి 4 తాలుకాలు co-operation area కలదు ఈ నాలుగు తాలూకాలలో ఆ ప్రెసిడెంటుగారి పక్షానికి, వారి బంధు వర్గానికి అనుకూలంగా ఉన్నవారికి ఆ సొసైటీలు అప్పులు యివ్వడం, వ్యతిరేకంగా ఉన్నవారికి, కొంచెం లొంగకుండా తిరిగే వారికి అప్పులు యివ్వకుండా ఆ ప్రెసిడెంటు కసితో ఆ గ్రామాలలో ఉన్న ప్రజలను చాల బాధపెడుతున్నారు సొసైటీలు ప్రజలకు అప్పు యివ్వక పోయినట్లయితే సొసైటీ ప్రెసిడెంటుమీద, సొసైటీలకు Central Bank అప్పు యివ్వకపోయినట్లయితే Central Bank మీద చర్యతీసుకొనుటకు అధికారాలు చట్టరీత్యా ప్రభుత్వం తీసుకొనవలెనని కోరుతున్నాను Central Bank Voter's List Elections కు 15 రోజుల ముందు ప్రకటించి 15 రోజులముందు ప్రెసిడెంటుగా ఉన్న వారు రాజీనామా యిచ్చి, 15 రోజులముందుగా nomination వేసి, తరువాత scrutiny జరిపించి గవెర్నమెంటు ఆఫీసరుచేత Election జరిపించుటకు అన్ని Co-operative Central Banks సొసైటీలకు ఉత్తరువులు జారీచేసేవిధంగా Act కు సవరణ చేయవలెనని తమ ద్వారా మంత్రిగారిని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎల్ లక్ష్మణదాసు (పాతపట్నం) — అధ్యక్షా, సమగ్రమైనసహకార శాసనం తీసుకురావాలని మద్రాసులో ఉన్నప్పటినుంచి అనుకున్నా కారణాంతరాలచేత ఆలస్యంజరుగుతూ ఉన్నది ఈ సహకారోద్యమంద్వారా గ్రామస్థుల యొక్క ఆర్థికవ్యవస్థను బాగుచేయాలనేదే మన అందరి యొక్క ఉద్దేశ్యం ఇంతవరకు సహకారోద్యమం ఎంతవరకు తోడ్పడినది అనుకుంటే చాలవరకు తోడ్పడకుండా ఉన్నదనేది విశదం అవుతుంది. సహకార సంఘాల ద్వారా రైతాంగానికి కావలసిన అప్పులు ఎంతవరకు లభించినాయి అంటే— 3 % వరకు లభించినాయని Rural Credit Survey వారు చెప్పారు బహుశ ఆంధ్రదేశంలో 6½ % లేక 7 % వరకు యిచ్చిఉండవచ్చు. రైతాంగానికి కావలసిన అప్పులు 100 కి 6 వంతులు మాత్రమే సహకార సంఘాల ద్వారావస్తే తక్కినది అంతా వడ్డీ వ్యాపారస్థుల ద్వారా వస్తే ఆ రైతాంగం ఏవిధంగా అభివృద్ధి పొందుతుంది ? ఈ సహకారోద్యమంలో ఏమైన బాగుపడడానికి అవకాశాలు ఉంటాయా అనేది కూడ గమనించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆర్థికశాఖామాత్యులే సహకార శాఖనుకూడ నిర్వహిస్తున్నారు. గ్రామజీవితాన్ని బాగుపరచి, గ్రామస్థులయొక్క ఆర్థికవిధానాన్ని బాగు చేయాలి అది సహకారోద్యమం ద్వారానే చేయాలనే, పట్టుదలతో వారు ఈ కార్యక్రమాన్ని సాధిస్తారని నేను విశ్వశిస్తున్నాను ఏది ఏమైనా రైతాంగానికి కావలసిన credit facility సహకారోద్యమంద్వారా వచ్చేటట్లు చేసుకోగలిగితే రైతాంగాన్ని గ్రామ జీవితాన్నే మనం ఎంతో బాగుచేసినవాళ్ళం అవుతాము. వారికి కావలసిన అప్పులో 100 కి 5 భాగాలో, 10 భాగాలో ముందవ పంచవర్ష

ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి 100 కి 25 వరకు వెడతాము అని ఆలోచించడము కాదు 100 కి 100 పాళ్ళుకూడ సహకారోద్యమంద్వారా మనం యివ్వగలిగిననాడే వారియొక్క ఆర్థికపరిస్థితి బాగుపడుతుంది. లేనప్పుడు బాగుపడదు అని స్పష్టంగా తెలుస్తున్నది ఈనాడు రైతాంగానికి అనేక విధాలుగా అప్పులు యిస్తున్నారు తక్కావి loans అని, agricultural loans అని, సమితుల ద్వారా కొన్ని loans యిస్తున్నారు. ఇన్ని loans యిచ్చినప్పుడు వారికి ఏ account ఎంతో తెలియకుండా ఉన్నది ఈ పద్ధతినంతా మార్చి రైతుకు ఎంత కావాలో అంతా అతనికి ఉన్న ఆస్థినిబట్టి లేకుంటే ఆయనయొక్క పరిస్థితినిబట్టి ఈ సహకార సొసైటీల ద్వారాతప్ప యింకొక విధంగా అతనికి అందడానికి వీలులేదు అనేది మనం ఏర్పాటు చేసుకోవాలి ఈ మనీ లెండింగ్ యింకా దేశంలో ఎంతకాలం వుంటుందో అంతవరకూ సహకార వుద్యమం బాగుపడదని నేను స్పష్టంగా చెబుతున్నాను. ప్రభుత్వం దీనిని వెంటనే అరికట్టడానికి ప్రయత్నించాలి ఈ మనీ లెండింగ్‌ను ఆపుచేస్తే ఏదో ప్రమాదం వస్తుందని సభ్యులు కొంతమంది అభిప్రాయపడుతున్నట్లుగా కనిపిస్తున్నది ఎటువంటి ప్రమాదమూ రాదుఅని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. అప్పుడే అది ఏదో ఛానల్ ద్వారా బ్యాంకులకుచేరి ప్రజల ఉపయోగాలకు వస్తుంది కో-ఆపరేటివ్ బ్యాంకులకు సంబంధించిన శాసనంలో యీ మార్పులు తీసుకు రావలసిన అవసరమున్నది సెలెక్టు కమిటీలో వీటిగూర్చి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను అంతేగాక, యీనాడు ఒక జిల్లాలో మూడు, నాలుగు సెంట్రల్ బ్యాంకులు, మరొక జిల్లాలో ఏమీ లేకపోవడం సరియైన పద్ధతికాదు ప్రతి జిల్లాకు ఒక్కొక్క సెంట్రల్ బ్యాంకు ఏర్పాటు చేయండి అంతగా కావాలంటే వాటికి branches ఏర్పాటు చేయవచ్చు అలాగే మార్కెటింగ్ సొసైటీ జిల్లాకొకటిచొప్పున ఏర్పాటు చేయాలి మన ఆశయం సోషలిస్టుతరహా సమాజ స్థాపన సక్రమంగా ఆర్థిక పరిస్థితిని పెదుక్కుంటూ మనం చేరుకోవలసినగమ్యం అదే అందుకు కో-ఆపరేటివ్ వుద్యమంతప్ప మరొక మార్గంలేదని మనవిజేస్తున్నాను. అయితే ప్రస్తుతం 'యిది మందగొడిగా నడుస్తుంది' అని నిందించడానికికూడా అవకాశంలేదు. ఇది యీనాటినుండి వస్తున్నదికాదు. బ్రిటిషు సామ్రాజ్యవాదులు ప్రపంచానికి చూపించడానికి వీటిని ఏర్పాటుచేశారుగాని, వీటి అభివృద్ధికి ఎక్కువగా ఆలోచించలేదు. ఈనాడు మనముకూడ పూరికే స్థాపించి వూరుకోవడంకాదు. ప్రజల అవసరాలు తీరేందుకు యివి ఉపయోగపడేట్లుచూడడంఅవసరం, అయితే యీ సందర్భంలో యింకొక విషయంకూడా చెప్పవలసివుంది 500 ఎకరాలు భూమి వున్నప్పటికీ, రెండు లక్షల ఆస్తిపరుడైనప్పటికి 500 రూపాయలకంటె అప్పు పలకవనడం న్యాయంకాదు ఇది రూరల్ ఎకానమీని అభివృద్ధి చేయడానికి ఎక్కువగా తోడ్పడదు. అంతేగాక, రైతుకు యీనాడు అనేక ఛానెల్స్‌ద్వారా అప్పుయివ్వడంకూడా సరికాదు ఇచ్చేదంతా ఒకే ఛానెల్ ద్వారాయిస్తే బాగుంటుంది. తరువాత, 50 మంది అప్పు తీసుకెళ్లి అందులో 45 మంది కట్టేసి అయిదుగురు కట్టకపోతే ఆ సొసైటీనుండి యింకెవరికీ అప్పు దొరకదనడం న్యాయంకాదు. ఇది రెగ్యులర్ గాకట్టే తక్కిన 45 మందికీ ఎంతో

ఆటంకంగా తయారవుతుంది అందువలన యిది మార్చుచేయాలి ఎప్పటికప్పుడు కట్టేసేవారికి ఏమీ యిబ్బందిలేకుండా చేయాలి మన పొరుగురాష్ట్రం, మాకు బార్డరు ప్రాంతం అయిన ఒరిస్సా రాష్ట్రంలో మేము చూస్తున్నాం. రేపు పండబోయే పంటమీదకూడా రెండువేల రూపాయిలవరకు అప్పులిస్తున్నాయి అక్కడ కో-ఆపరేటివ్ సంఘాలు. ఇది చూసినప్పుడు నాకు చాలా ఆశ్చర్యం కలిగింది పంట పండకముందే అప్పు లభిస్తున్నది, అవసరాలకు ఆదుకుంటున్నది, పంట చేతికిరాగానే కట్టేస్తున్నాడు ఒకప్పుడు పర్లాకిమిడికూడా ఆంధ్రలో వుండేది ఇప్పుడు ఒరిస్సాలోకి వెళ్ళిపోయింది. వారు ఆ విధంగా అభివృద్ధి అవుతున్నందుకు ఎంతో సంతోషంగావుంది మనీ లెండర్సుతో బాధలేదు. మనకు యిక్కడ అల్లాలేదు పంట యింకా కళ్ళంలోవుండగానే ఆ షావుకారు వచ్చి కూర్చుంటాడు. ఇంక రైతుకు మిగిలేదేమీవుండదు అందువలన దీనిని ప్రోత్సహించినంతకాలం రైతాంగానికి అన్యాయం చేసినవారమే అవుతామని మనవిచేస్తున్నాను తమకున్న ఆస్థిపై అప్పుతెచ్చుకునే అవకాశంకూడా కలిపించాలి ఈ విషయంలో యీ మార్పులుచేసి యీ వుద్యమానికి ఒక నూతన స్వరూపం యివ్వవలసిన అవసరం ఎంతయినా వున్నదని మనవిచేస్తున్నాను. అప్పుడే మనం సహకారోద్యమంలో దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి వీలవుతుంది ఈ పదేళ్లలో మనం సాధించిన అభివృద్ధి గణనీయమైనది. అయితే యింకా సాధించవలసినది ఎంతో వున్నదనే విషయం ఎవరమూ మరచిపోవడంలేదు. ఇంకా రైతాంగం ఎంతో దారిద్ర్యంతో బాధపడుతున్నది. రక్తమంతా ధారపోసి పండించి మనీ లెండర్సుకి అప్పగించేస్తున్నారు దానిని అరికట్టాలి. ఆర్థిక మంత్రిగారే యీ శాఖను నిర్వహిస్తూ వుండడం చాలా సంతోషకరమైన విషయం. నేను గత సమావేశంలో సమిష్ఠి సహకార సంఘాలనుగూర్చి మనవిచేశాను. రైతులందరిచేత దరఖాస్తులు తీసుకుని నేను పంపించాను కాని దానికి ఎన్నో అడ్డంకులు వస్తున్నాయి అందువల్లనే యిప్పటికీ దాని రిజిస్ట్రేషన్ పూర్తికాలేదు ప్రతి ఒక్కరము శ్రద్ధ తీసుకుని దీనిలో పనిచేస్తేగాని యిది విజయవంతంకాలేదని మనవిజేస్తున్నాను సెలెక్టుకమిటీ ముందుకువెళ్ళి రెండు, మూడు మాసాలలో యిది సమగ్ర స్వరూపంతో బయటకురానున్నది. అక్కడ అన్ని విషయాలు ఆలోచించి రైతులపాలిట కామధేనువువలె దీనిని తయారు జేయవలసిందిగా కోరుతూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ జి. మల్లారెడ్డి (సుల్తానాబాద్) —అధ్యక్షా, సహకారోద్యమం గురించి మంత్రిగారు చెప్పిన విషయాలు సదుద్దేశంతోకూడినవి గౌ॥ సభ్యులు అందరూకూడ యీ ఉద్యమం చాల ముందుకు పోవాలని కోరినారు. అందులో ఏమీ సంశయం లేదు. ఒకటి, రెండు ప్రణాళికలు దాటి మనం మూడవ ప్రణాళికలో వున్నాము ఆ రెండు ప్రణాళికలలో భారతదేశంలో సహకారోద్యమం ఎంతవెనుకబడి వున్నప్పటికీ యీ ప్రణాళికలోనైనా ప్రాముఖ్యం యిచ్చి అందరూ పాల్గొనడమే కాకుండా ముందుకుతీసుకుపోవడానికి యత్నంచేయాలని నేనుకూడ కోరుతున్నాను ఈనాటికీ గ్రామాలలో ఎలక్షన్సులో ఒక వర్గానికీ యింకొక వర్గానికీ కక్షలు

వచ్చి కొట్లాడుకొని సొసైటీలను ముందుకు పోనీయడం లేదు కో-ఆపరేటివ్ రిజిష్ట్రార్సును ఏర్పాటు చేశారు వారు గ్రామాలలో వుండరు దూరంగా వుంటారు. తక్కువ రేంక్‌లోవున్న ఉద్యోగస్థులు గ్రామాలలో సొసైటీలలో వచ్చే కతులను తీర్చలేరు సొసైటీలు సరిగా పని చేయకపోవడం, అప్పు దొరకక పోవడం, రైతులు ఒక్కొక్కసారి నలిగిపోవడం జరుగుతోంది. కో-ఆపరేటివ్ మువ్‌మెంటు ముందుకుపోవాలనడంలో ఎవరికీ అభ్యంతరంవుండదు ఒక గౌ॥ సభ్యులు యీ ఉద్యమంద్వారా నష్టం జరుగుతోంది, అట్లాకాకుండా చూడాలని అన్నారు జిల్లాలో ఒక ఐదేండ్లపాటు కనీసం ఇద్దరు ముగ్గురు గెజిటెడ్ ఆఫీసర్లునైనా వుంచి యీ ఉద్యమాన్ని ముందుకుతీసుకుపోవాలని ప్రయత్నం చేయాలి. ప్రత్యేకంగా గెజిటెడ్ ఆఫీసర్సును ఏర్పాటు చేయవలసిన అవసరం లేదు డెప్యూటీ కలెక్టర్సు వున్నారు వారికి చేతినిండా పనిలేదని చాలమంది సభ్యులు విమర్శించారు నిజంగా వారికి పనిలేదు కమ్యూనిటీ డెవలప్‌మెంటు ఆఫీసర్సు వచ్చినతరువాత, గ్రామాలను బ్లాకులుగా విభజించినతరువాత వారికి యీ బాధ్యతలు అప్పగించవచ్చును మూడవ పంచవర్ష ప్రణాళికలో యీ ఉద్యమాన్ని చాల ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నించాలంటున్నాను ఆఫీసర్సు సహకారభావంతో అస్పిరిట్‌తో గ్రామాలు తిరిగి కతులు లేకుండా చేస్తే యీ ఉద్యమం ముందుకుపోతుంది ఈ బిల్లులో కొన్ని అనామలీస్ వున్నాయి. కొన్ని డిఫెక్ట్స్ వున్నాయి క్లాజు 19 వున్నది అందులో ఏదైనా ఒక మెంబరును సొసైటీలో చేర్చుకోకపోతే అతనికి 7 దినాలలోపల నోటీసు యివ్వాలన్నారు నోటీసు యివ్వకపోతే రెండునెలలలో అప్పీలుకు పోవచ్చు నన్నారు ఇంత ఎక్కువకాలం పెట్టడం చాల అన్యాయం సొసైటీలు సభ్యులు అక్కడనే వుంటారు అధికార్లుకూడ అక్కడనే వుంటారు కాబట్టి 15 రోజుల లోపల అప్లికేషనుకు జవాబురాకుండా వుంటే అప్పీలుకు వెళ్లే అవకాశం వుండాలని మనవిచేస్తున్నాను రిజిష్ట్రారుకు అప్పీలు చేయాలన్నారు అగ్రీవ్డ్ పార్టీకి రెండునెలల టైము యిచ్చారు ఇట్లా ఎక్కువ సమయం యిచ్చి లిటిగేషనుకు తావు యివ్వవద్దని కోరుతున్నాను. అందువల్ల మహాయిస్తే ఒక నెల కంటె ఎక్కువ టైము యివ్వకూడదు. క్లాజు 19లో అన్యాయం జరిగితే, దానికి 74లో రెమిడీ చెప్పారు కాబట్టి అప్పీలుకు ఒక్కనెల అవకాశం యిస్తేనే బాగుంటుంది. 7 రోజులలోపల జవాబు యివ్వాలి, రాకపోతే 15 రోజులలోపల అప్పీలుకుపోయే అవకాశం వుండాలి. ప్రభుత్వంచేతిలో చాల అధికారా లున్నాయి రిజిష్ట్రారు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి రావలసిన పనిలేదు టెనెన్సీ ఆక్టుక్రింద యితర చట్టాలక్రింద హైకోర్టుకు వెళ్లడానికి అవకాశం వున్నట్లే రివిజనరీ పవర్స్ యీ విషయంలోకూడ హైకోర్టుకు వుండాలని మనవి చేస్తున్నాను ప్రభుత్వానికివచ్చి, ప్రభుత్వంకూడ అన్యాయంచేస్తే రిట్ పిటిషను ద్వారా హైకోర్టుకు పోవలసివుంటుందనడం చాల అన్యాయం కతులున్నప్పుడు కేవలం ప్రభుత్వానికే రావలసిన పనిలేదు అప్పీలుమీద, రిజిష్ట్రారు యిచ్చిన తీర్పుమీద హైకోర్టుకు రివిజనరీ అధికారాలుండాలి. రిట్ కూడ వుండకూడదని మనవిచేస్తున్నాను. ప్రతి అగ్రీవ్డ్‌పార్టీ రిట్‌ద్వారా హైకోర్టుకు పోవాలంటే

కష్టం అవుతుంది రిజిస్ట్రు చేసేటప్పుడు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులచుట్టూ రైతులందరూ మూగడం కంటె మూడు నాలుగు ఊళ్లను గ్రూపుగా చేసుకొని రిజిస్ట్రారుగారినే అక్కడకు పిలిపించుకొని రిజిస్ట్రు చేయడం మంచిది తప్పుడు మనుష్యులను అక్కడకు తీసుకుపోయి రిజిస్టరు చేయడం జరుగుతోంది కొడుకు వంతుకు తండ్రి, తండ్రివంతుకు బావమరిది— యీవిధంగా వెళ్లి తప్పుడు సాక్ష్యాలుకూడ చెప్పి రిజిస్ట్రీలు చేయించుకుంటున్నారు గ్రామాలలో సర్పంచిలు, పటేలు పట్వారీలు వుంటారు కాబట్టి 8 నుంచి 10 గ్రామాలవరకు గ్రూపుగా చేసి రిజిస్ట్రీ చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) — అధ్యక్షా, ఈ బిల్లును హృదయ పూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను సెంట్రలు బాంక్సు ఉన్నాయి లక్షల, కోట్ల రూపాయలు యిస్తున్నారు పేదవారు పళ్లసొసైటీలు, హరిజనులు పుల్లల సొసైటీలు, రిక్షాలవారు రిక్షా సొసైటీలు ఏర్పాటుచేసుకోడానికి అవకాశాలు కల్పించాలి జిల్లాకు ఒక రిక్షా సొసైటీ అయినా ఏర్పాటు చేసి, జిల్లా హెడ్ క్వార్టర్సులో సొసైటీద్వారా కనీసం 50 రిక్షాలైనా యిచ్చి నెలవారిగా తీసుకోవాలని మనవిచేస్తున్నాను ఈ విధంగా చేయాలని సెంట్రలు బ్యాంకు వారిని మా జిల్లానుంచి నాలుగైదు సంవత్సరాలనుంచి అడుగుతున్నాము వారు ఎప్పుడూ డబ్బులేదు అంటారు. బాగా డబ్బు ఉన్నషావుకార్లకే సెంట్రల్ బాంకు డబ్బు ఉపయోగపడుతోంది కాని సామాన్యమైన పేదవారికి సహకార సంఘాల రిజిస్ట్రారుగారు ఒక సంఘాన్ని రిజిస్టరు చేసి ఇచ్చినా సెంట్రల్ బాంకులో డబ్బులేదు అంటున్నారు. పేద వారికి సరియైన సౌకర్యాలు దొరకడంలేదు, పేదవారి శ్రేయస్సు కొరకే కదా సహకార ఉద్యమం! Field Labour Societies ను రిజిస్టరు చేసుకొని సెంట్రల్ బాంకుకు పంపితే డబ్బులేదు అంటున్నారు ఆ సొసైటీలను ఏర్పాటు చేయడం ఎందుకు ? డబ్బులేని సొసైటీలు ఏమిపని చేస్తాయి. అధ్యక్షా, సెంట్రల్ బాంకులు Field Labour Societies కు హరిజన సంఘాలకు వండ్ల సొసైటీలకు వారివారి షేర్ ధనంచూచి తప్పనిసరిగా సహాయం అందజేయాలి. మా శ్రీకాకుళం జిల్లాలో నాలుగు సంవత్సరాలుగా విజయనగరంలో ఒకటి, శ్రీకాకుళంలో ఒకటి, రెండు సెంట్రలు బాంకులున్నాయి శ్రీకాకుళం బాంకులోని డబ్బు అక్కడే అయిపోతుంది, విజయనగరంలోనిది అక్కడే అయిపోతుంది, గ్రామాలకు ఏమీ వెళ్లడంలేదు, ప్రభుత్వం దానిపై గట్టిచర్య తీసుకొని జిల్లా మొత్తంపై సెంట్రల్ బాంకును పెట్టి దానికి ఎలక్షన్ పెట్టించి వెంటనే సెంట్రల్ బ్యాంకు ద్వారా గ్రామాభివృద్ధికి తాలూకాల అభివృద్ధికి ఏర్పాటు చేయాలని ప్రార్థిస్తున్నాను. చిన్న Land mortgage banks కు ఇంకా ఎలక్షన్ అవకుండా ఏమిలేకుండా ఉన్నాయి రైతులు ఋణాల కోసం ఎన్నోవిధాల ఇబ్బందులు పడుతున్నారు. Land mortgage banks కు వెంటనే దరఖాస్తులు పెట్టుకున్నా ఆరుమాసాలైనా డబ్బువస్తోందికాదు. రైతు సంవత్సరం నాడు దరఖాస్తు పెట్టుకుంటే ఏమీలేనిది ఉన్నాయి దరఖాస్తు పెట్టుకొన్న నెల,

రెండు నెలల్లో రైతుకు డబ్బువస్తే ప్రభుత్వం బాగా ఉపకారం చేసినవారు అవుతారు ఆ విధంగా Land mortgage banks ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. Weavers societies ఉన్నాయి ఈ సొసైటీలో చూచిన లక్షలు కోట్లు ఉన్నాయి కాని మా జిల్లాలో మాత్రం weavers అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు ఏ సొసైటీ చూచినా డబ్బు కావాలంటున్నారు ఎవరికి ఏమి అవకాశాలు లేకుండా ఉంటున్నాయి జిల్లా మొత్తంమీద ఎన్ని సొసైటీలున్నాయని ప్రశ్నవేస్తే 42 సొసైటీలున్నాయని తమరు జవాబు చెప్పించారు అక్కడ weavers తిండిలేకుండా ఉంటున్నారు ఎవరికి డబ్బు ఇవ్వలేదు Weaversను ఎక్కువఅభివృద్ధిలోనికి తీసుకురావడానికి weavers societiesకు ఎక్కువ డబ్బుఇచ్చి వారికి కావలసిన ఏర్పాటు చేయాలి మా జిల్లాతరఫున హరిజనులలో weavers' societyలో ఎవరూలేరు, హరిజనులు weavers గా మా జిల్లాలో చాలా గ్రామాలలో ఉన్నారు అలాంటప్పుడు ప్రతి సొసైటీలోను ఒక హరిజన మెంబరును తీసుకోవాలని ఫిర్యాదులు చేస్తున్నారు. Weavers కు colonies దేశంలో అనేక విధాలుగా కట్టిస్తున్నారు మా జిల్లా మొత్తం మీద ఒక్క కాలనీ అయినా లేదు బాలేరు వంశధార ముంచివేసినపుడు 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కొని ఇచ్చారు. Weavers' Society ద్వారా Colony కట్టాలని ఉద్దేశం. రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాము, చూస్తామంటున్నారు. ఆ ఆశతోనే వారున్నారు కాబట్టి జిల్లా మొత్తం మీద బాలేరులో అయినా Weavers' Colony ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి ఎంతో కృతజ్ఞునిగా ఉంటాను Fisheries Societies కు డబ్బు ఏమీ అందడం లేదు పదివేలు ఖర్చు అయినట్లు లెక్కలలో చూపితే 5 వేలు మాత్రమే వారికి అందుతోంది మా జిల్లా సముద్ర ప్రాంతం కాబట్టి Fisheries Societies ఎక్కువగా ఉన్నాయి. వారికి సహకార సంఘాలు ఎన్నో ఉన్నాయి. 20, 30 సంఘాలవరకు ఉన్నాయి వారికి కూడా డబ్బు ఏమీ ఇవ్వడం లేదు. పేదవారి శ్రేయస్సుకోరే ప్రభుత్వం కాబట్టి మా జిల్లాలో పేదవారు ఎక్కువ మంది ఉన్నారు కాబట్టి అలాంటి వారి ఇండ్లు అయివేజు మదుపులేసుకుని వంద రూపాయిలైనా కుటుంబానికి అందేటట్లు చేయాలని ప్రార్థిస్తున్నాను ప్రతి పట్నంలోను పండ్లు అమ్ముకునేవారు రూపాయి వడ్డీ చొప్పున షావుకార్ల వద్ద నుంచి తెచ్చి వ్యాపారం చేసుకుంటున్నారు. పండ్ల సొసైటీలను ఏర్పాటు చేసి సెంట్రల్ బ్యాంకుకు ప్రభుత్వంవారు తగిన ఆదేశం ఇచ్చి వాటికి డబ్బు ఇస్తే చాలా సులువుగా చవగ్గా పండ్లు దొరికే అవకాశం ఉంటుంది అలాంటి సొసైటీలకు ఎక్కువ డబ్బు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. నీరా సొసైటీలకు డబ్బు లేదు అంటున్నారు, నీరాను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ పాలసీ కదా, అధ్యక్షా! పేరు ధనం బట్టి అలాంటి సొసైటీలకు కొంత డబ్బు ఇస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుంది. ఇంకా చెట్లను అధికం చేసి నీరాను తీయించి సారాయి అమ్మకుండా చేయడం ప్రభుత్వ పాలసీ కాబట్టి ఎక్కువ డబ్బు వారికి కేటాయించాలని ప్రార్థిస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా విషయంలో నేను చెప్పినట్లు ఎలక్షన్ పెట్టి అభివృద్ధికి తోడ్పడతారని ఆశిస్తూ విరమిస్తున్నాను

శ్రీ సి హెచ్ గంగిసెట్టి (అల్లవరం) —అధ్యక్షా, సహకార శాఖా మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును నేను సమర్థిస్తూ సహకారోద్యమానికి సంబంధించి కొన్ని సూచనలు చేయ సంకల్పించాను ఈ ఉద్యమం పేద ప్రజానీకాన్ని ఆర్థికదుస్థితి నుండి రక్షించడానికి ప్రారంభించబడింది కాని ఆ లక్ష్యం సాధించబడలేదు అని చెప్పడానికి విచారిస్తున్నాను. ఈ బ్యాంకులు, సొసైటీలు భూస్వాముల చేతులలో నడుస్తున్నాయి పేదవారికి ఇవి బహు దూరంలో ఉంటున్న సంగతికూడా అందరికి తెలిసినదే పేదలకు అందుబాటులో ఉండేట్లు కొన్ని మార్పులు చేస్తేనేతప్ప ఈ ఉద్యమంవల్ల పేదలకు ఏమీ ఉత్సాహం కలుగదని చెప్పడానికి సాహసిస్తున్నాను. ఈ సహకారోద్యమానికి సంబంధించిన సంస్థలు మా సెంట్రలు డెల్టాలో చాలా ఉన్నాయి సెంట్రలు బ్యాంకు, మార్కెటింగ్ సొసైటీ, తనఖాబ్యాంకు, బిల్డింగు సొసైటీ, Urban Society మొదలైనవన్నీ మా ఏరియాలో ఉన్నాయి. అందులో షెడ్యూల్డు జాతులకు సంబంధించిన వారికి కాని ఇతర పేదలకు కాని ఏ విధమైన స్థానం లేకుండా భాగ్యవంతుల చేతులలోనే ఉంటున్నవి. ఈ బ్యాంకుల డబ్బు కూడా వారే ఉపయోగించుకుంటూ వాటి ఉద్దేశమేమిటో, ఎందుకు ఉంటున్నాయో కూడా పేదవారికి ఇంతవరకు తెలియకుండా ఉంచడం విచిత్రమైన విషయం. అక్కడ 178 Field Labour Societies register అయివున్నాయి వాటికి బ్యాంకులలో ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమైన విషయం. అవసరమైనకొన్ని సవరణలు గురించి ఈ సందర్భంలో మనవి చేయడం అవసరమని భావిస్తున్నాను. సెంట్రల్ డెల్టాలు ఉన్న 178 F L C సొసైటీలకు యీ బ్యాంకులలో సభ్యత్వం ఉండితీరాలని మార్పుచేయింపవలసినదిగా కోరుతున్నాను. సెంట్రల్ బ్యాంకులలో యూనియన్సు అనబడేవి సెంట్రల్ డెల్టాలో అరడజనున్నాయి. వాటివల్ల ఉపయోగంలేదు కనుక తక్షణమే రద్దుచేయవలసినదిగా కోరుతున్నాను ఒక వ్యక్తి ఒక బ్యాంకుకి డైరెక్టరుగా ఉన్నవారు మరొక బ్యాంకుకి డైరెక్టరుగా ఉండకూడదనే అంతు ఉండాలి. లేకపోతే ఆ డబ్బుతో పలుకుబడితో అన్ని బ్యాంకులలోను డైరెక్టరుగా ఉండడం అన్యాయం. బ్యాంకులలో ఉన్న లోపాలను కోర్టులద్వారా పరిష్కారం చేసుకొనడానికి అవకాశం కల్పిస్తే మరింత బాగుంటుంది. అలాంటి సవరణ చేస్తే తప్ప పేద ప్రజానీకానికి ఏ మాత్రం అందుబాటులో ఉండవు పేదప్రజలను ఉద్ధరించాలంటే సహకారోద్యమం సురక్షితంగా జరగాలి. లేనిచో బీదవారు అడుగుకు పోవడానికి బాగా ఉన్నవారు మరింత ధనవంతులు కావడానికి అవకాశం కలుగుతుంది పేదరైతులకు సహాయం చేయాలని సెంట్రల్ బ్యాంకు కొన్నిలక్షల రూపాయలు ఏటా యిస్తుంది. ఊడ్పులముందు యిచ్చి కోతలలో వసూలు చేసే ఆచారం పెడితే బాగుంటుంది అనే అభిప్రాయానికి రాక వారికి యివ్వకపోతే ఎవరో కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల్లో ఉండే పెద్దలే డబ్బు కాజేసుకుంటూ అదికూడా నిర్ణీతకాలంలో డబ్బు రూపంలో కట్టక కాగితాల మీద మాత్రం జమలుకడుతూఉండే అలవాటు బ్యాంకులలో ఉండడం మరీ అన్యాయమని మనవిచేస్తున్నాను. ఇవన్నీ సవరణ చట్టంలో సెలెక్టు కమిటీవారు పరిశీలన

చేసి తగినటువంటి ఏర్పాటు చేస్తేనే తప్ప పేద ప్రజానీకానికి బయటికి రావడానికి
అవకాశంలేదు అమలాపురంలో బిల్డింగు సొసైటీ పేద ప్రజానీకానికి,
షెడ్యూల్డు కులాలవారికి ఒక వేయి రూపాయలైనా, ఇల్లు కట్టడానికి సహాయం
చేసిన పాపానపోలేదు. వారిమట్టుకు వారే బాగా ఉన్నవారు ఉపయోగించు
కొంటూ బిల్డింగు సొసైటీ నుంచి వచ్చిన డబ్బుతో మరొక అంతస్థు కట్టు
కొంటున్నారు బీదవారికి డబ్బు దొరక్క నానా అవస్థలు పడుతున్నారని
తమ ద్వారా ప్రభుత్వమువారికి మనవిచేస్తున్నాను ఈ సవరణ బిల్లును చాల
వరకు ఆలోచించి నిజముగా బీదలను ఉద్ధరించే సంకల్పంతో సెలెక్టు కమిటీవారు
పరిశీలించాలని కోరుతూ విరమించుతున్నాను

శ్రీ జి లచ్చన్న (సోంపేట) - అధ్యక్షా, గత 15 ఏళ్లనుంచి ఈ సహకార చట్ట
సవరణగురించి దేశం చాల నిరీక్షిస్తున్నదనే సంగతి అందరికీ తెలిసినదే అట్లాంటి
సవరణ చట్టం యీనాటికి ప్రవేశపెట్టినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను
కాని ఎలాంటి సవరణ దేశం ఆపేక్షిస్తూ వచ్చినదో ఆ స్వరూపం యీ సవరణకు
ఉన్నదని చెప్పడానికి ధైర్యం చాలడంలేదు ఇందాక శ్రీ విశ్వనాథం గారు
చాల చక్కగా చెప్పారు. రిజిస్ట్రారు గారికి యిదివరకు ఉన్న అధికారాలన్ని
ఘనీభవించేసి స్థిరపరచడానికి తెచ్చిన చట్టమని చెప్పారు. ఇప్పుడే అనేకమంది
అధికారపక్షం ప్రతిపక్షం అనడానికి ఆస్కారం లేకుండా సభ్యులందరూ
సహకారోద్యమం, సహకారసూత్రం, సహకార సిద్ధాంతం సామాన్య మానవుడికి
సావకాశం యీనాడు సమాజంలో కల్పించడానికి ఉపయోగపడాలనే ఆవేదన
వ్యక్తపరచారు అటువంటి ఆవేదనకు నివారణగా ఏమయినా నూతన మార్గం
గాని లేదా పునాదులుగాని వేయబడినవా అంటే దీనిలో ఎక్కడా కనబడవు.
సహకారచట్టం విషయంలో ఒక దృక్పథం డిపార్టుమెంటులోగాని పాలకవర్గంలో
గాని అధికారులలోగాని ఒకటి మారాలి. "అప్పుయిస్తాం, ఏమిఉన్నది తిరిగిరాబట్ట
డానికి? అందుచేత ఆస్థిలేనివారికి అప్పుయివ్వము" అనే ధోరణి ప్రతి సందర్భంలో
నూ వస్తున్నది అంటే ఆస్థిఉన్నవారికే అప్పులు యిచ్చి వేలు సంపాదిస్తున్న వారిని
లక్షాధికారులుగా, లక్షాధికారులను కోటీశ్వరులుగా, కోటీశ్వరులను కుబేరులనుగా
అభివృద్ధి చేయడమే సహకార ఉద్యమంయొక్క ధోరణి, ధ్యేయం అనుకుంటే
దానికి సహకారోద్యమం అని పేరు పెట్టడం అన్యాయం అవుతుందని నా మనవి.
ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ రాఘవులుగారు కొన్ని విషయాలు తెలియజే
శారు. వ్యవసాయ కూలీలు ఉన్నారు వారికి గుడిసె కూడా వుండదు కాని
గ్రామాలలో నున్న శ్రీమంతులు, భూకామందులు వేసవిలో వారి జీవితానికి పెట్టుబ
డులుయిచ్చి ధాన్యాదులను సప్లయిచేసి 20% కు తక్కువకాని వడ్డీలు
వసూలుచేసి పిచ్చుకుంచాలతో కొలవడం జరుగుతూఉంటాయి. అదేవిధముగా
మార్వాడీల అప్పుకూడా ఉంది. కాబూలీ అప్పు తగ్గుతూవచ్చింది ఎవరో తెలి
యకపోయినా కోరి అప్పు యిచ్చి యింటివెంబడి తిరిగి రూపాయికి బేడ వడ్డీ
వసూలు చేసుకునే పద్ధతులున్నాయి. ఏమీ లేనివారికి, ఏ పూటకు ఆ పూట
రెక్క ఆడితేనేగాని కడుపు నిండని సాధారణ జనానికి అప్పులు పెట్టి లక్షలాది
సంపాదించుకునే ప్రయివేటు అసాములు దేశంలో ఎంతోమంది ఉన్నారు. ఎంతో

మంది పెరుగుతూఉన్నారు అటువంటి స్థితిని సహకారోద్యమం సహకారసంస్థలు అరికట్టలేనప్పుడు సహకారోద్యమంయొక్క ఆశయం ఫలించిందని మనం చెప్పడానికి ఆస్కారం వుండదు అయితే మంత్రిగారు ఒకటి చెప్పవచ్చు క్రెడిట్ సొసైటీలలో పర్సనల్ సెక్యూరిటీమీద 50 రూపాయలు, వంద రూపాయలు యిస్తున్నారనుకోండి నేను కో-ఆపరేటివ్ సొసైటీలో మెంబరు కాలేదు, అప్పు తేలేదు కనుక పూర్తిగా తెలియదు ఆ పద్ధతి ఉన్నదని మాత్రం తెలుసును. ఆ విధముగా సొసైటీలవారు అందరికీ పర్సనల్ సెక్యూరిటీమీద యిస్తే వద్దనను అని ఇప్పుడే మంత్రిగారు సమాధానము చెప్పవచ్చు కాని యిచ్చే విధానము ఉన్నదా? అన్నీ బినామీ లోన్సు అని మంత్రిగారికి తెలుసును అని నా విశ్వాసం క్రెడిటు సొసైటీలలో అనేకమంది బినామీ లోన్సు వారి పేరుమీద, వీరి పేరుమీద 6 % కి తెచ్చి తిరిగి 20 % కి, 30 % కి అప్పులకు యిచ్చి అధిక వడ్డీలపై లాభాలు సంపాదించుకుంటూ బినామీ అప్పులు జమ కట్టకపోతే బినామీ ఆసామీల ఆస్తులు జప్తు కావడమో, అప్పు write off చేయించడమో జరిగే ఘటనలు చాలా వున్నవి దానికి సహకారోద్యమంలో సంపూర్ణ అవకాశం ఉన్నది అలాంటి ప్రవీణత కలిగినవారున్నారు దానిని అరికట్టడానికి ప్రత్యేకంగా ఏదయినా చర్య తీసుకున్నారా అంటే, నేను బిల్లును పూర్తిగా చదివానని చెప్పడానికి అవకాశం లేదు కాని దానిని చూసినంతవరకు సరియైన కట్టుదిట్టం చేయలేదు ఈనాడు గ్రామాలలో వ్యవసాయ కూలీలకు, కష్టపడి పనిచేసే ప్రజలకు రూపాయికి రెండణాలు, నాలుగణాలు వడ్డీలు యిచ్చుకుంటూ జీవితాన్ని నాశనం చేసుకునే పరిస్థితినుంచి రక్షించడానికి సహకార సంఘాల యొక్క విధానంలో, కార్యక్రమాలలో అవకాశం లేనప్పుడు ఈ సవరణ చట్టం అనేది తెలంగాణా చట్టంలోని క్లాజులు, ఆంధ్ర చట్టంలో ఉన్న క్లాజులు కలిపి అచ్చువేసిన పుస్తకం క్రింద పరిగణించుకోవలసివస్తుంది దానిగురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదని కోరుతున్నాను ఈ సవరణ చట్టంలో దేనిని గురించి ఆశించారో సభ్యులందరూ చెప్పారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. సృష్టి, స్థితి, లయ కారకులనేమాదిరిగా ఉత్పత్తి చేసినవారే పెంచుతున్నారు, చంపుతున్నారు రిజిస్ట్రారుకు సర్వాధికారాలు యిస్తున్నారు అది ప్రజాస్వామిక విధానములో చాలా తప్పు. స్వతంత్రం సాధించక ముందునుంచీ జుడీషియరీని ఎగ్జిక్యూటివుని వేరు చేయాలనే బ్రహ్మాండమైన ఆందోళన చేసిఉన్నాం. ఆ ఆందోళనను అనుసరించి అనేక రంగాలలో దానిని అమలుపరుస్తూఉన్నాం. కో-ఆపరేషన్‌లో ఎందుకు అమలు పరచగూడదు ? రిజిస్ట్రారు డిపార్టుమెంటుయొక్క హెడ్డుగా ఉండడంలో తప్పులేదు ఆయనక్రింద జరుగుతున్న అన్యాయాలను సవరించడానికి అడ్మినిస్ట్రేటివ్‌గా చేయగలిగినంత చేసినప్పుడు బాగాఅన్యాయం జరిగితే ఒక ట్రిబ్యునల్ అనే సూత్రాన్ని అంగీకరించి ఆ ట్రిబ్యునల్‌ను హాస్యాస్పదమైన స్థితిలో ఏర్పాటుచేయడం చాల శోచనీయమైన విషయం 'The Government may constitute as many tribunals as may be necessary' అంటున్నారు. ఎక్కడెక్కడ అవసరమో అక్కడక్కడ ఒక ట్రిబ్యునలును వేయడం ఎలక్షన్లలో

ఎలక్షను ట్రిబ్యునలును వేసి తరువాత తీసివేసినట్లు తీసివేయడం కాకుండా శాశ్వతముగా రాష్ట్రస్థాయిలో ఒక పెర్మనెంటు ట్రిబ్యునలును వేయాలి దానికి కనీసం మూడు సంవత్సరాల జీవితం ఉండాలి District Judge Cadre లోని వారితోగల ఒక tribunal రాష్ట్రస్థాయిలో ఉండాలి డిపార్టుమెంటు ద్వారా. Registrar గారి ద్వారా న్యాయము జరగలేదని అనుకొన్న వారు tribunal ద్వారా న్యాయము తెచ్చుకొనే దానికి సంపూర్ణమైన అవకాశాలు ఇందులో లేకపోతే ఇది ఏమాత్రము లాభములేదు గవర్నమెంటు పరిపాలన విషయము నేను ప్రత్యేకముగా చెప్పక్కరలేదు ఈ రోజున వారిని నిందించడానికి చెపుతున్న విషయము కాదు అనేకము జరుగుతున్నవి ఈ మధ్య ప్రతికలలో చూసి వుంటారు కాంగ్రెసులో చేరితేగాని Marketing Society యొక్క ప్రెసిడెంటుగిరి స్థిరపడదని కొమ్మారెడ్డి సుర్యనారాయణగారు కాంగ్రెసులో తిరిగి చేరినారు. దీనిని బట్టి సహకార ఉద్యమములో పటుత్వము, బిగువు ఎంత వున్నదో ఆలోచించాలి గుంటూరు మార్కెటింగు సొసైటీ వుంటుందో వూడుతుందో అని అంటున్నారు Elections అయిన తరువాత చిత్తూరు సంగతి ఆలోచిద్దామనే ధోరణిలో ప్రభుత్వము వున్నది అని తీవ్రముగా చెప్పుకొంటున్నారు మా జిల్లా వ్యవహారము క్రిందటిసారి మనవి చేశాను. దానికి సమాధానము చెప్పినపుడు ఇక్కడ లేకపోయాను క్షమించాలి. Registrar గారు ఒక నెల time అడిగారు నెలరోజులు టైము ఇచ్చాము అన్నారు. రేపు 11 నెలలు అడిగితే 11 నెలలు ఇస్తున్నాము అంటారు. Registrar గారిని "నువ్వు ఈవిధముగా proposal పెట్టమని" మంత్రిగారు చెప్పారు అని ఈ floor మీదమేము అంటే తప్పు. అలా చెప్పరనే అనుకోవాలి. మంత్రులు చాల న్యాయముగా వుంటున్నారని అనుకోవాలి. Registrar గారు వ్రాశారు. మంత్రిగారు సంతకంపెట్టి పంపించారనుకోవాలి Registrar గారు administrative head వారు కోరితే మేము అంగీకరించాము. ఇందులో ప్రభుత్వముయొక్క ప్రమేయము ఏమీ లేదు. అంతా ధర్మముగా, సత్య-అహింసా సిద్ధాంతాలమీద నడుస్తోంది అని చెప్పుకొన్నట్లయితే, ఎవరి ఆత్మలమీద వారు చెయ్యి వేసుకొన్నట్లయితే తెలుస్తుంది. ఇది అందరికి తెలిసిన నగ్నసత్యము. అందువల్ల ఈనాడు ఏ కాలానికి ఏ పార్టీ అధికారానికి వస్తుందో తెలియదు. శాసనము చేశారు అంటే 10 తరాలపాటు ప్రజలు ఈ సహకార ఉద్యమమువల్ల మాకు ప్రమాదము రాలేదు. బ్రహ్మాండమైన చట్టము తీసుకొనివచ్చారు అనే ప్రతిష్ట అధికారములోవున్న పక్షము తెచ్చుకొంటే దానిలో సార్థకత్వము, స్థిరత్వము వుంటుంది కాని అంతా మా చేతుల్లోనే వుంది అనేధోరణిలో వ్యవహారము చేస్తే నడవదు ఇది ఎవరి చేతుల్లో పడుతుందో, ఎవరిచెయ్యి ఎవరిమీద తిరుగుతుందో ఎవ్వరూ చెప్పలేము. ఇదివరకు తిరిగాయి. ఒక పార్టీలోనే 2, 3 రకాలుగా తిరుగుతున్నవి చిత్ర విచిత్రాలయిన పద్ధతులు నడుస్తున్నవి. ఈ విధానాలకు స్వస్తి చెప్పడానికి వీలయిన శాశ్వతమయిన tribunal ను వేయడానికి ఎందుకు ఒప్పుకొనరు అని అడుగుతున్నాను Tribunal ను వేయడానికి ఒప్పుకొంటున్నారు. 59 వ సెక్షనుకు సంబంధించిన అధికారాలలో

tribunal ఐక్యము కల్పించుకోకూడదని అంటున్నారు. ఇది హాస్యాస్పదమైన విషయము. Tribunal ను వేయడానికి ఒప్పుకొన్నాము అది ఒప్పించడానికా? కాబట్టి యదార్థాన్ని గుర్తించి సెలక్టుకమిటీ స్టేజిలో అన్ని మార్పులు తీసుకొని వచ్చినా, తీసుకొనిరాకపోయినా 3 సంవత్సరాల కాలపరిమితితో permanent గా tribunal ను ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను రాష్ట్రస్థాయిలో administrative head గా Registrar గారు వుండవచ్చు. ఎన్నికల విధానములోకూడ వీర రాఘవరావుగారు చెప్పిన సలహా బాగానేవుంది అని నావిశ్వాసము Minutes book ఎవరిచేతుల్లోవుంటే వారిదే సర్వాధికారము Bye-laws ను fulfil చేసినప్రతి ఆసామి application పెట్టుకొంటే automatic గా member అయ్యే పరిస్థితి వుండాలి. Credit Society లలో fraud చేసినవారు తాలూకా మార్కెటింగు ఫెడరేషన్ ప్రెసిడెంట్లుగా నియమించబడుతున్నారు అటువంటివారిని సభ్యులుగా చేర్పించే హక్కు వుండాలని నా ఉద్దేశము కాదు. ఏ సొసైటీలలో అయినా బినామీచేసి జిల్లాలను పట్టుకొని వున్నవారు వుంటే వారు bye-laws ను fulful చేస్తే తప్పని సరిగా సభ్యులుగా చేర్పించాలి సభ్యులుగా చేరేవారికి ఒక గడువు వుండాలి. ఒక గడువులోగా జాబితాలు ప్రకటించాలి. ఎన్నికలు 15 రోజులు వున్నవి అనగా డైరెక్టర్లు విరమించుకోవాలి ఎన్నికలు జరిపించే విధానము సెక్రటరీకి ఇవ్వాలి. కాని పాత ప్రెసిడెంటే కొత్త ప్రెసిడెంటుకు ఎన్నికలు జరిపించాలి అని అంటే అది మార్పుచేయవలసిన అవసరము వుంది దానిని గురించి సెలక్టు కమిటీ స్టేజిలో పరిశీలించాలని కోరుతున్నాను

ఇక building societies, ifshermen societies వున్నవి ఏ సొసైటీదారు అయినా Registrar Office కు వచ్చి అడిగితే డబ్బులేదు, కావలసివస్తే register చేసి పెడతాము నంబరువేసి ముద్రవేసి ఇస్తాము అని చెప్పడము ఇప్పుడు ఒక ఆచారము అయిపోయినది. Registrar Office లో అటువంటి పరిస్థితులు లేకుండా చూసి ప్రతి సొసైటీకి కొన్ని అవకాశాలు కల్పించాలి. Fishermen కు కావలసిన నూలు తెచ్చుకొనుటకు సొసైటీలకు అప్పు కావాలంటే తెచ్చుకోవాలని అంటున్నాను. ఈ అప్పులు దొరకడములోవున్న మంచిచెడ్డలు కొందరు చెప్పి వున్నారు. ఏ వృత్తికి సంబంధించిన సొసైటీలకు అయినా ప్రాథమిక అవకాశాలు, సదుపాయాలు కల్పించాలి దానికిగాను సహకార సంఘాలు కావాలి కాని వున్నవారి భూములు లాక్కొనడానికి సహకారసంఘాలు కావాలనే పద్ధతి మంచిది కాదేమో అని అనుకొంటాను డబ్బు వున్నవారికే building society లలో స్థానము వుంది. డబ్బులేనివారిగతి ఏమికావాలి అని అడుగుతున్నాను. కోట్ల కొలది డబ్బు ఖర్చుపెడుతున్నాము. మురికి పేటలు clean చేయడానికి డబ్బు ఇస్తున్నారు ఏ విధముగా వినియోగము అవుతున్నదీ చూడాలి బస్తీలలోని పేదవారికి 10 ఇళ్లు కడితే పల్లెలలో వున్నవారికి 2 ఇళ్లు అయినా కట్టే విధానము లేకపోతే ఈ సోషలిజము సోషగానే మిగిలిపోతుందని మనవిచేస్తున్నాను. ఈ సొసైటీలను ఏర్పాటు చేయడములో ఒక సమభావ దృష్టిలేదు తెలంగాణాలో 10,20 tappers societies వున్నవి ఆంధ్రలో 800, 900 సొసైటీలున్నవి. గీత పనివారియొక్క బ్రతుకు సుస్థిరము చేయడానికి ఇవి ఏర్పాటు చేశాము,

అని అన్నారు వారికి అప్పు పూర్తిగా ఇవ్వరని చెపుతున్నారు అలాంటప్పుడు సహకార సంఘాలను register చేయడము ఎందుకు అని అడుగుతున్నాను Tappers విషయములో ప్రత్యేకముగా ఈ వైఖరిని ఎందుకు అవలంభిస్తున్నారో అర్థము కాకుండావుంది అప్పు తెచ్చుకొనే అధికారము సొసైటీల బై-లాస్‌లో వ్రాస్తున్నారు, కాని వారికి సహాయముచేసే సూత్రము లేనపుడు ఇవి సహకార సంఘాలు అని అనిపించుకొనవు దీనిని పరిశీలించవలసిన అవసరము వుంది. దేశపాండేగారు నారాయణఖేడ్‌లోని Weaver's Society గురించి చెప్పారు 20 వేలు అప్పు తెచ్చినదని, అక్కడకు వెడితే గొంగళిగాని, కంబళిగాని లేవని, కనీసము తలుపుతీయని పరిస్థితులున్నవని చెప్పారు. అప్పు ఇచ్చినప్పుడు ఆ అప్పును రాబట్టుకోడానికి ప్రయత్నముచేయాలి మార్వాడీలు ముక్కూ మొగమూ తెలియనివారికి అప్పులుఇచ్చి రాబట్టుకొంటారు. పేదవానికి ఇస్తారు తిరిగి రాబట్టుకొని లాభాలు సంపాదిస్తున్నారు. ఇంత పెద్ద పరిపాలనా యంత్రాంగాన్ని పెట్టుకొన్నప్పటికి వసూలు చేయలేకపోవడానికి కారణము ఏమిటో పరిశీలించి సవరించవలసిన అవసరం వున్నదని మనవిచేస్తున్నాను అందుచేత ముఖ్యంగా ఈ బినామి లోన్స్‌ను ఏ విధంగా అరికట్టాలో ఆలోచించాలి ప్రతి సొసైటీలోనూ బినామి లోన్స్ లేవని చెప్పేవారు ఎవరైనా వుంటారని నేను అనుకోను ప్రతి సొసైటీలోను బినామి లోన్స్ వున్నాయి. దానిని నివారించటానికి మార్గాలు కనిపెడితేకాని పేదవారికి అవకాశం లేదు. గ్రామ క్రెడిట్ సొసైటీలు ఎవరికైనా 100 రూపాయలు, 50 రూపాయలు పర్సనల్ సెక్యూరిటీపై అప్పు ఇవ్వవచ్చు అనే సూత్రం వుందని నా నమ్మకం అది పేద వారికి వినియోగపడటం లేదు ప్రతి సొసైటిని నడిపించేవారే వినియోగించు కొంటున్నారు ఈ తమాషాలన్నీ ఆర్థికమంత్రిగారికి తెలుసు ననుకొంటాను. పాత అప్పులు జమ అయితేకాని కొత్త అప్పులు ఇవ్వరని శాసనంలోవుంది. అందువల్ల పాత అప్పులు రాబట్టి కొత్త అప్పులు ఇస్తున్నాం అని అంటున్నారు కాని అదంతా బుక్ ఎడ్జస్ట్‌మెంట్స్ అని లోకానికంతకూ తెలుసు. ఇదివరకటి అప్పు జమ కట్టినట్లు, మళ్లీ మూడోరోజే అప్పు శాంక్షన్ నుండి అంతకంటె ఎక్కువ కూడా ఇస్తున్నారు అంతేతప్ప పాత అప్పులు వసూలు కావటంలేదు. ఈ మిస్ఛీఫ్‌ను అరికట్టకపోతే సహకార సంఘాలలో అనండి, మార్కెటింగ్ సొసైటీలలో అనండి, లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుస్‌లో అనండి, క్రెడిట్ సొసైటిలలో అనండి, సెంట్రల్ బ్యాంకుస్‌లో అనండి, వీటిల్లో ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలను ప్రతి సంవత్సరం నష్టపడవలసివస్తున్నది, చాలచోట్ల బాడ్ డెట్ అని పేరు పెట్టి రైటాఫ్ చేస్తున్నారు ఆ బాడ్ డెట్ పుచ్చుకొన్న మానవుడు ప్రపంచంలో పుట్టివుండడు కాగితం మీద మాత్రం పేరు వుంటుంది అటువంటి వాటినన్నిటిని ప్రత్యేకంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను

ఇక, చివరి విషయం ఫిషర్‌మెన్‌కు సంబంధించి మనవిచేసి సెలవుతీసు కొంటాను. ఈనాడు వీవర్స్ విషయంలో ఎంత శ్రద్ధవహించి వారికి ఆర్థికసోమత కలుగచేయటానికి ప్రత్యేకంగా ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారో అట్లాగే లక్షలాది ప్రజానీకం గల ఫిషర్‌మెన్‌కు కూడా ఆర్థికస్థోమతు కలుగచేయ

టాసికి వారికి ప్రత్యేకంగా ఫిషర్ మెన్ డెవలప్ మెంట్ ఫైనాన్షియల్ కోపరేటివ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి వారు రైతుల మాదిరే ఎంతో ఆహారపదార్థాలను సప్లయి చేయగల్గుతున్నారు వారి సాంఘికపరిస్థితి చాలా శోచనీయంగావుంది. స్వతంత్ర భారతదేశంలో 15 సంవత్సరాల తరువాత కూడా వారు వుండే గ్రామాలుచూసి సంతోషించే పరిస్థితిలో, గర్వించే పరిస్థితిలో లేమన్న విషయం ప్రభుత్వమునకు తెలుసునని నా విశ్వాసం కనుక వారి విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధతీసుకొని ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయటానికి ప్రయత్నించి వారి సాంఘిక సంస్కృతిని అభివృద్ధి పరచి వారికి ప్రత్యేక సౌకర్యాలు కలుగ చేయటానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

* శ్రీ కె బ్రహ్మానందరెడ్డి.— అధ్యక్షా, ఈ ఇంటిగ్రేటెడ్ బిల్లును బిజినెస్ ఎడ్వైజరి కమిటిలోని పెద్దలయొక్క సహకారంతో తొందరగా తీసుకువచ్చినందుకు సభ్యులందరూ సంతోషపడ్డారు నాకు కూడా సంతోషంగా వుంది. అయితే ఈ డిస్కషన్ కొంత Act పైన, క్లాజులపైనా జరిగింది తరువాత కోఆపరేటివ్ డిమాండుపై జరిగిన చర్చలో చెప్పిన విషయాలే మరల చెప్పారు ఇప్పుడు నేను ప్రతిఒక్క క్లాజుపై విపులంగా చెప్పవలసిన అవసరంలేదని అనుకొంటున్నాను సెలక్టు కమిటీలో ఆలోచించినతరువాత ఇక్కడ సెకండ్ రీడింగ్ లో క్లాజ్ బై క్లాజ్ చర్చించుకొన్నప్పుడు అవన్నీ చూసుకోవచ్చును. అసలు గౌరవసభ్యులు చెప్పిన అన్నివిషయాలు యాక్టులో వుండటానికి అవకాశంలేదు యాక్టు, డెఫినిషన్స్, అప్పీళ్లు, రిజిస్ట్రేషన్స్, మెంబర్ షిప్, ఆడిట్, లాండ్ మార్టిగేజ్ విషయం, వీటికే పరిమితమై వుంటుంది మిగిలిన అన్నివిషయాలు సొసైటియొక్క బైలాస్ సందర్భంలో కాని, రూల్స్ చేసుకొనే సందర్భంలో కాని వస్తాయి అది గమనంలో పెట్టుకోవాలి ఏ పార్టీకి చెందినవారైనా చాలామంది సభ్యులు కోఆపరేటివ్ సొసైటీస్ లో వీకర్ సెక్షన్ ఆఫ్ ది సొసైటికి అందటంలేదని చెబుతున్నారు. అలా జరుగుతూవుంటే వుండవచ్చు, కాదని నేను చెప్పటంలేదు దానిని అరికట్టేది ఎలా, వీకర్ సెక్షన్ కు, స్మాలర్ పీపుల్, లాండెడ్ ప్రాపర్టి లేనివారికి అందే పద్ధతులేమిటని ఆలోచించుకొని చేసుకోవాలి అందుకు ప్రత్యేకంగా ఇప్పుడు ఒక స్కీము పెట్టాము, బాడ్ డెట్ రిజర్వ్ అని లాండెడ్ ప్రాపర్టిలేనివారికి అప్పు ఇస్తే దానిలో రిస్కు ఏమైనా వుంటే ఆ రిస్కును కవర్ చేయటానికి కొంత ప్రభుత్వం సహాయంచేస్తున్నది గున్నయ్యగారు చెప్పారు, రిక్షా పుల్లర్స్, ఫిషర్ మెన్ గురించి వారికి లాండెడ్ ప్రాపర్టిలేదు ఏదో సైకిలురిక్షా తీసుకొని రోజుకు 3 రూపాయలు సంపాదిస్తే 2 రూపాయలు రిక్షా అద్దెక్రింద ఇవ్వటం జరుగుతున్నది. వాటికి ప్రత్యేకంగా సంస్థలు ఏర్పాటుచేసుకోవటానికి దానిలో అవకాశం వుండదు కాని మనంచేసుకొనే అవకాశం వుందని మనవి చేస్తున్నాను కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలలో ఒకరి చేతుల్లోకే పదే పదే పోకుండా నిబంధనలు చేసుకోవచ్చు. కాని ఎన్ని నిబంధనలు చేసుకొన్నా ఇప్పుడు సంఘం పరిస్థితి ఎలావుందంటే నోరువున్నవాడికి మాత్రమే అప్పు దొరుకుతున్నది దానిని అరికట్టే పద్ధతి చూడాలి. అరికట్టాలంటే గ్రామాలలో

ఎక్కువగా పేదలను ప్రోత్సహించి సభ్యులుగాచేసే అవకాశాలు కల్పించాలి. అలాచేస్తే కొంతవరకు అరికట్టగలుగుతాముకాని కేవలం యాక్టులో రూల్స్ చేసినంత మాత్రాన సరిపోతుందని నేను అనుకోను. ట్రిబ్యునల్స్ పెట్టారు కాని వారికి సంపూర్ణమైన అధికారం ఇవ్వలేదనే క్రిటిసిజమ్ ఒకటి వచ్చింది ట్రిబ్యునల్స్ అధికారాలు వున్నాయి అప్పీలు రివిజనులో ఆ ఛాప్టర్ వుంది. అర్థ్యక్షా, అసలు దీనిలో ఒక చిక్కువచ్చింది. దీనిని అచ్చువేయటం, గౌరవ సభ్యులకు అందచేయటం నిన్న మొన్న జరిగినదనుకుంటాను

శ్రీ తెన్నేటివిశ్వనాథం —ఇవాళే వచ్చింది

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —ఇవాళే వచ్చిందని విశ్వనాథంగారు చెబుతున్నారు కొంతమందికి హాస్టల్ లో నిన్ననే డిస్ట్రిబ్యూట్ చేశారని విన్నాను. అందువల్ల గౌరవసభ్యులు అన్ని క్లాజులలోకి క్షుణ్ణంగా పోవటం అసాధ్యమైన మాట. పోయే అవకాశం కల్పించనందుకు చింతిస్తున్నాను అయినా రస్త్రుాచేయలేదు. మనకు సెలక్టకమిటి వుందికదా అనే అభిప్రాయంతో ఎంత తొందరగా చర్యతీసుకొన్నా ఈ రోజుకు తీసుకురావటానికే కష్టమయింది. ఇంతవరకు ఎవరూ ఆక్షేపణ చెప్పలేదు కాని తెలుగు ఇంగ్లీషులోనే ఇచ్చాము కాని ఉరుదులో ట్రాన్స్లేట్ చేసి అచ్చువేసే అవకాశం లేకుండాపోయింది. ట్రిబ్యునల్స్కు చాలా పవర్స్ ఇచ్చాము గవర్నమెంటుకు వున్న పవర్స్, ఇదివరకు సెక్షన్ లో రిజిస్ట్రారుకువున్న పవర్స్ను లిమిట్ చేసి ట్రిబ్యునల్ కు ఇచ్చాము అయితే లచ్చన్నగారు చెప్పినట్లు స్టేట్ వైడ్ గా ఒకటే ట్రిబ్యునల్ వుండటమా లేక అవసరం వచ్చినప్పుడల్లా ట్రిబ్యునల్ ను వేయటమా అన్నది ఆలోచించవచ్చును ఒకటే Tribunal ఉంటె, ఎక్కడో శ్రీకాకుళంలో తగాదా ఉంటె, అక్కడనుంచి హైదరాబాదుకు Tribunal కు రావాలంటె చాలా కష్టమే. నేనుకూడా ఆ విషయం ఆలోచించాను. అసలు principle ఏమిటంటె, independent of the executive ఒక judicial Tribunal ఉండాలనేది ఆయన rank Subordinate Judge కావచ్చు, District Judge కావచ్చు. ఎవరైనగాని, he must go into them, and he must be final authority on it. దానిపైన మళ్లీ గవర్నమెంటుకు check ఏమీలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—నేను చెప్పినది, Adhoc Tribunals కాక అది ఒక permanent institution క్రింద చేసినట్లయితె, అవసరమున్నవారంతా దానికి regular గా పోతూ ఉంటారు. అది Administrative Tribunal కదా.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —నిజమే మన Select Committee లో గౌరవ సభ్యులయొక్క ఇష్టం అదే అయి ఒక Tribunal అట్లా చేసుకొంటెనే మంచిదని అనుకొంటె మనం ఆలోచన చేసుకోవచ్చు. నేను మనవిచేసేది ఒకే Tribunal హైదరాబాదులో ఉంటె శ్రీకాకుళం district లో ఎవరైనా arbitration proceedings లోనో లేక ఒక attachment పైనో, ఒక rule పైనో ఆక్షేపణ పెట్టి ఇక్కడికి వచ్చేదానికంటె, అక్కడే ఒక judicial officer ను Tribunal గా

appoint చేస్తే, he will decide the matter just like any other suit కేవలం executive కే Registrar కు గాని, గవర్నమెంటుకుగాని power అంతా లేకుండా, ఉద్యోగస్తులు చేసినటువంటి orders పైన appeal కు గాని, revision కు గాని ఒక independent Judicial Tribunal చూడాలి అనేటటువంటి ఉద్దేశమే ఇది కాని ఈ Tribunal కు limit చేశారు Powers అని అన్నారు Tribunal power కూడా, it cannot cover the entire field Administrative responsibility of the working of the Act and of the Societies, is not the function of the Tribunal అది గవర్నమెంటుకు, Departmental Head కు ఉండవలసిందే తప్ప Tribunal కు ఉండదు ఇప్పుడు మనం Sales Tax Tribunal వేసుకొన్నాము అది నడుస్తున్నది, గత 8 ఏళ్లుగానో, 9 ఏళ్లుగానో Administrative responsibility వాళ్లకు ఇవ్వలేదు. Any person aggrieved by any order of the immediately lower man can certainly go to the Tribunal అట్లాగే దాంట్లోకూడ administrative responsibility must naturally vest in the head of the Department, i e The Registrar, and over him the Government కాని, election disputes, audit objections, arbitration proceedings, attachments or sales వగైరా వీటన్నింటి విషయంలో, the power is given to the Tribunal "The Tribunal as proposed to be constituted in this integrated Bill is a mere body which has no effective powers" అని చెప్పడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను It is really a very effective instrument. దానికి చాలా అధికారాలు మనం ఇచ్చి ఉన్నాము. మనముకూడ ఒక model bill తో compare చేసినాము Madras Bill తో compare చేసినాము ఆ విధంగా చేసిన తరువాతనే మనం ఈ నిర్ణయానికి వచ్చి ఒకే Tribunal పెట్టేదానికంటె, ఈ విధంగా పెట్టితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది, వారికి అది approachable గా ఉంటుంది అనే దృష్టితో ఇట్లా పెట్టాము తప్పితే ఇంకొకటి కాదు. తరువాత లచ్చన్నగారు కోపముతో అన్నట్లు, ఈ చట్టము ఆ చట్టము రెండూ కలిపి అచ్చువేసినారు అని అనుకోవడం పొరపాటు అని మనవిచేస్తున్నాను. అట్లాకాదు, ఏవైతే మనకు ఆటంకాలు కలుగచేస్తున్నాయో, వాటిని లేకుండా చేసుకోవలసియున్నది. వెంగళరావుగారు ఒకసారి Co-operative Society ప్రెసిడెంటు అయితే ఇక అతనిని తీసివేయడం బ్రహ్మాతరం కాదని వారు అన్నారు. లేక పుస్తకం ఎవరి చేతిలో ఉంటే వారికే అధికారము అంతా ఉంటుంది అనేటటువంటివి ఇకమీదట రాకుండా చేయడానికి దీనిని సవరించుకోవలసి యుంటుంది. ఒక సొసైటీకి registration కావలసియుంటుందనుకోండి ఆరునెలలైనా, సంవత్సరమైనా, 1½ సంవత్సరమైనా, ఇదివరకు registration కాలేదంటున్నారు. అటువంటిది జరగకుండా, ఈ కాలపరిమితిలో register అయితీరాలి అని మనము పెట్టుకొన్నాము కొంతమంది సభ్యులను చేర్చుకోమని అన్నారు. ఇదిగో సభ్యులను చేర్చుకోకపోతే వీలు లేదు, he is a member అని చెప్పడానికి, election జరపడానికి orders వేయడానికి అధికారాలు పెట్టుకొన్నాము. Elections జరపడంలో అసలు non-official bodies గా election జరిగేటటువంటి

ఈ co-operative institutions కే elections జరిపేటటువంటి అధికారం ఇవ్వాలనేటటువంటి ఆక్షేపణ విశ్వనాథంగారు చెప్పారని అనుకొంటున్నాను దాని పైన ఎక్కువగా complaints వస్తాయి. ఇప్పుడు M L A. elections ఎట్లా జరుగుతున్నాయో, local body elections ఎట్లా జరుగుతున్నాయో అదే మాదిరిగా మన official agency ద్వారా మనము elections జరిపించి, దానిపైన appeal కు అవకాశం కొరకు Tribunal ను పెట్టి మనము చేసుకొంటున్నాము అది న్యాయమని అనుకొంటున్నాము అట్లాగే, నేను ఇదివరకే మనవి చేసినాను, ఇప్పుడు share capital party participation అనన్నీ కూడా ఉన్నాయి. దాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు స్నేహితులు లక్ష్మణదాసుగారు చెప్పారు, credit మొత్తము it must be a channel to the co-operative institution అని, It is a very good thing కాని నేను మొన్ననే Co-operative Demand లో మనవి చేశాను. Farmers కే కాక ఇతర weaker sections కు ఈ entire credit ను మనము channel చేయాలంటే 200 crores కావాలి. ఈ 200 crores మనము Reserve Bank ద్వారానో ఇంకో విధంగానైనాగాని raise చేయాలి Then the needs of the people will be met అని అనుకొన్నాము అది ఇప్పుడు reach అయ్యేటటువంటి పరిస్థితిలో లేము. ఈ రోజున co operative సంఘాల ద్వారా 23 కోట్లు రూపాయలు ప్రతి సంవత్సరం కూడా పంచుతున్నాము. మూడవ ప్రణాళిక అయిపోయే లోపల ఈ సంవత్సరంలోనో, వచ్చే సంవత్సరంలోనో 30 కోట్లకు reach కావాలని అనుకొంటున్నాము నాల్గవ ప్రణాళిక అయ్యేటప్పటికల్లా 70 కోట్లు వరకు నైనా ప్రతి సంవత్సరం అప్పులుపంచె పరిస్థితి reach కావాలనుకొంటున్నాము. అటువంటప్పుడు మరి private lending కు కూడా స్థలం ఉంటుంది. ఎందుకంటె మొత్తం needs 200 crores అయితే, మనం ఇచ్చేది 60, 70 crores మాత్రమే కదా---Then where from should the other money come---మనము ఇచ్చేది ఇవ్వకపోగా, ఇంకొకరి దగ్గరనుంచి తెచ్చుకొనేదానికి అవకాశం కూడా లేకుండా పోతుందేమో ఆలోచించవలసి యుంటుంది అయితే, private lending ను గనుక freeze చేసేటట్లయితే, దానిని prohibit చేస్తే, ఆ డబ్బుఅంతా Banks లోకి పోతుంది, Bank లో అదంతా పెట్టినట్లయితే, అప్పుడు Banks నుంచి తెచ్చుకొనే అవకాశాలు ఉంటాయి అంటే, అది ఎంతవరకు సాధ్యమో ప్రస్తుత పరిస్థితులలో అది సాధ్యమవుతుందో లేదో ఇప్పుడు నేను చెప్పలేను. వెంకటేశ్వర్లుగారు కొన్ని clauses గురించి, definitions గురించి చెప్పారు. Registrar గారిని ఒక పెద్ద అధికారిగా తయారుచేసినారని అన్నారు అదికూడా మనం clause by clause చూచినప్పుడు మీకు అట్లా అగుపడవచ్చు. ప్రతి Section లో Registrar అనే మాట రావచ్చు. మన అధికారులను విధిగా పెట్టవలసిన అవసరం ఉన్నది, లేదని చెప్పటానికి వీలులేదు. కాని extra ordinary గా వీరు చేయడానికి, లేకపోతే అక్రమంగా, అన్యాయంగా చేయడానికి వీరికి అవకాశాలు ఉన్నాయా అంటే లేవు. మన పంచాయితీ Act చూడండి, లేకపోతే ఇంకొకటి చూడండి.

Head of the Departmnent కు మనము కొన్నిచోట్ల అధికారాలు ఇవ్వవలసినటు వంటి అవసరం ఉన్నది మనము అనేక ప్రశ్నల సందర్భంలో చూస్తున్నాము. ఎక్కడెక్కడ ఏమేమి misappropriations జరుగుతున్నాయో irregularities జరుగుతున్నాయో మరి అవన్నీ ఉన్నప్పుడు, మరి Head of the Department కు అధికారం ఇవ్వడం దానిని దుర్వినియోగం చేయడం కొరకుకాదు ప్రజల క్షేమం కోసం, Large moneys are involved in the co-operative intitutions అని అవి safeguard చేసుకోడానికి కొంత power వారికి ఇవ్వడం చాలా అవసరం అనేటటువంటి సంగతి గౌరవసభ్యులు గమనించాలని నేను ప్రార్థిస్తున్నాను నేను మొట్టమొదట introductory speech లో చెప్పాను. ఏదైనాసరే credit అనేది సాధ్యమైనంత త్వరలో రైతుకు చేరాలనేది fundamental గా ఉన్నది. దానికి కొన్ని సౌకర్యాలు కలుగజేశామని మనవి చేశాను, Land Mortgage Banks విషయంలోకూడ, రిజిస్ట్రేషన్ వద్దైరాకు encumbrance certificates లేకుండ సౌకర్యం కలుగజేయాలని, ఇంకాలోన్సు శీఘ్రంగా పంపిణి చేయుటకు బైలాస్‌లోగాని, రూల్సులోగాని ఏర్పాటు చేసుకొనే అవకాశం ఉన్నది ఏమైనప్పటికి model Bill దృష్టిలో పెట్టుకొనిగాని, పరిసర రాష్ట్రాలలో ఇదివరకే చేసిన చట్టాలు దృష్టిలో పెట్టుకొనిగాని చూస్తే మనం చాల ముందంజ వేశాం It is a big step forward, Sir There is absolutely no doubt about it ఇంకా ఈచట్టములో మార్పులు చేసుకోవాలంటే సంపూర్ణ అవకాశం ఉన్నది. ఎక్కడైనా 'గవర్నమెంటు' అని వచ్చినప్పుడుగాని, 'రిజిస్ట్రారు' అనేపదం వచ్చినప్పుడుగాని అనుమానంతో చూడకూడదు. ఏ పార్టీ అయినా, గవర్నమెంటు అయినా, రిజిస్ట్రారుకు విధిగా responsibilities, duties powers, ఉండ తీరవలసినదేతప్ప ఇంకొక విధంగా ఉండటానికి అవకాశంలేదు. ఇంకొక మాట విశ్వనాధంగారు చెప్పారు. No suit shall be filed against the Registrar in the discharge of his duties and that too, done in good faith Otherwise, every offiicer is liable to be harassed ప్రతి చట్టంలో ఉండేదే గవర్నమెంటు ఉద్యోగస్థునకు రక్షణ ఉండాలి

శ్రీ తెన్నేటి విశ్వనాధం —దావాపడితే defence క్రిందచెప్పారు

Sri K Brahmananda Reddy —The point is, there are two conditions It must be in the discharge of his duties, and the act must be done in good faith Only when these two coditions are fulfilled, then alone a suit or action does not lie Otherwise, any body is responsible. If a man does it malafide or if it is outside the scope of his duties, certainly he is liable ఇది చట్టములోనేకాదు, ప్రతి చట్టములోను ఉన్నదే. wording మార్చాలంటే మార్చుకోవచ్చును. ఇబ్బందిలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం —Defence లో పెట్టుకోవలసినది చట్టములో వ్రాస్తున్నారు, అది తప్పిస్తే democratic principle కు బాగా ఉంటుంది.

Sri K Brahmananda Reddy:—No suit or action shall lie against the Registrar for any thing which is in good faith done or intended to

be done I am not entering into details because I feel it would be unnecessary. నాకు ఈ చర్చలో యిచ్చిన సలహాలకు వారందరికీ ధన్యవాదాలు చెబుతున్నాను

Mr Speaker —The question is

"That the Andhra Pradesh Co-operative Societies Bill, 1962, be read a first time"

The motion was adopted

Sri K Brahmananda Reddy —Sir, I beg to move

"That the Andhra Pradesh Co-operative Societies Bill, 1962 be referred to a Joint Select Committee consisting of 32 members, 24 from this Assembly, namely,

1 Sri K Brahmananda Reddy, Minister for Finance and Co-operation

2 Sri P Sangam Naidu

3 Sri K. Appadu Dora

4 Sri M V S Subba Raju

5 Sri R. Tirupathi Rao

6. Sri Kakani Venkataratnam

7 Sri R Dasaratharama Reddy

8 Sri P Mahendranatah

9 Sri B. V Baippa Reddy

10 Sri T Hayagrivachary

11 Sri Gopidi Ganga Reddy

12 Sri K Rajamallu

13. Sri V. Venkatrama Reddy.

14 Smt Roda Mistry

15. Sri V. Visweswar Rao

16 Sri N. Prasada Rao

17. Sri A Venkateswar Rao.

18. Sri S Vemayya.

19. Sri A. P. Vajravelu Chetty.

20. Sri Simma Jagannatham.

21. Sri T.K.R. Sarma.

22. Sri K. Appala Naidu.

23. Sri Hariappadu Reddy.

24. Sri Hari Narayana

and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee".

Mr. Speaker —Motion moved.

(*Pause*).

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Co-operative Societies Bill, 1962 be referred to a Joint Select Committee consisting of 32 members; 24 from this Assembly, namely.

1. Sri K, Brahmananda Reddy, Minister for Finance and Co-operation.

2. Sri P. Sangam Naidu.

3. Sri K. Appadu Dora.

4. Sri M. V. S Subba Raju.

5. Sri R. Tirupathi Rao.

6. Sri Kakani Venkataratnam.

7. Sri R. Dasaratharama Reddy

8. Sri P. Mahendranath.

9. Sri B. V. Biappa Reddy.

10. Sri T. Hayagrivachary.

11. Sri Gopidi Ganga Reddy.

12. Sri K. Rajamallu.

13. Sri V. Venkatrama Reddy.

14. Smt. Roda Mistry.

15. Sri V. Visweswararao.

16. Sri N. Prasada Rao.

17. Sri A. Venkateswara Rao.

18. Sri S Vemayya.

19 Sri A. P Vajravelu Chetty.

20 Sri Simma Jagannatham.

21. Sri T. K. R. Sarma.

22. Sri K. Appala Naidu

23. Sri Hariappadu Reddy

24 Sri Hari Narayana.

and 8 members from the Legislative Council; that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee".

The motion was adopted.

6.55 P.M. The House then adjourned till Half Past Eigh of the Clock on Tuesday, the 24th July 1962.